RNI No.TELTEL/2005/16755
# ప్రజాబలం
PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక
Website: prajabalam.in



25 జనవరి 2025 శనివారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:201

# పీఎంఏవై కింద 20 లక్షల ఇళ్లు మంజూరు చేయండి

**మెట్రో ఫేజ్ -XXను జేవీగా చేపట్టాలి...**
**మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు రూ.10 వేల కోట్లు కేటాయించండి..**
**హైదరాబాద్, వరంగల్ డ్రైనేజీ స్కీంలకు నిధులు ఇవ్వండి..**
**కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి**









హైదరాబాద్: ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్) 2.0 కింద తెలంగాణకు 20 లక్షల ఇళు మంజూరు చేయాలని కేంద్ర గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. దేశ పట్టణ జనాభాలో 8 శాతం ప్రజలు తెలంగాణలో ఉన్నారని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. పీఏఎంవై (యూ)... పట్టణాభివృద్ధి, విద్యుత్ శాఖలపై కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. పీఎంఏవై 2.0లో చేరిన తొలి రాష్ట్రమైన తెలంగాణ ఇళ్ల నిర్మాణానికి సమగ్రమైన డాటా, పూర్తి ప్రణాళికతో సన్నద్ధంగా ఉన్నందున రాష్ట్రానికి 20 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. దేశంలోని మహా నగరాలైన ఢిల్లీ, చెన్నై, బెంగళూరుతో పోల్చితే హైదరాబాద్‌లో మెట్రో కనెక్టవిటీ తక్కువగా ఉందని... ఈ నేపథ్యంలో మెట్రో ఫేజ్-2 కింద ఆరు కారిడార్లను గుర్తించామని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్‌కు సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఇందులో కారిడార్ -4: నాగోల్-శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం (36.8 కి.మీ.), కారిడార్ -5: రాయదుర్గం-కోకాపేట నియోపొలిస్ (11.6 కి.మీ.), కారిడార్-6: ఎంజీబీఎస్-చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ.), కారిడార్-7: మియాపూర్-పటాన్‌చెరు (13.4 కి.మీ.), కారిడార్-8: ఎల్ బీ నగర్-హయత్ నగర్ (7.1 కి.మీ), కారిడార్- 9 రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం-ఫోర్త్ సిటీ (స్కిల్ యూనివర్సిటీ) (40 కి.మీ.) ఉన్నాయని.. ఇందులో మొదటి అయిదు కారిడార్లకు సంబంధించి (76.4 కి.మీ.) డీపీఆర్లు పూర్తయ్యాయని కేంద్ర మంత్రి ఖట్టర్ దృష్టికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఈ కారిడార్ల నిర్మాణానికి రూ.24,269 కోట్లు వ్యయమవుతుందన్నారు. డీపీఆర్లు ఆమోదించడంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్త భాగస్వామ్యం (జేవీ) కింద చేపట్టి నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు.

మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు చేయూతనివ్వాలని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మూసీలో మురుగు చేరకుండా నదికి ఇరువైపులా 55 కి.మీ. (మొత్తంగా 110 కి.మీ.) కాలువలు, బాక్స్ డ్రెయిన్లు, ఎస్టీపీల నిర్మాణానికి నిధులు ఇవ్వాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. ఇందుకోసం రూ.10 వేల కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు.

మిగతా 2లో

# అమీన్‌పూర్ మున్సిపాలిటీలో ఆక్రమణలపై సమగ్ర సర్వేకు సిద్ధం: హైడ్రా కమిషనర్ రంగనాథ్




**అమీన్‌పూర్, జనవరి 24 ప్రజాబలం ప్రతినిధి**
అమీన్‌పూర్ మున్సిపాలిటీలో ఆక్రమణలపై సమగ్ర సర్వేకు హైడ్రా సిద్ధమైంది. పురపాలకసంఘం పరిధిలోని ఆయా కాలనీల నుంచి హైడ్రాకు ఫిర్యాదులు వెల్లువెత్తున్న క్రమంలో సమగ్ర సర్వే చేపట్టాలని కమిషనర్ రంగనాథ్ నిర్ణయించారు. తమ కాలనీలోని పార్కులు, రహదారులతో పాటు కొన్ని ప్లాట్లను గోల్డెన్ కీ వెంచర్స్ సంస్థ ఆక్రమించుకుంటుందని వెంకటరమణ కాలనీ వాసులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు.

సర్వేపారదర్శకంగా జరిగేందుకు సహకరించాలి : ప్రజల ఫిర్యాదులపై స్పందించిన హైడ్రా అధికారులు వెంకటరమణ కాలనీలోని సర్వే నెం. 152, 153లోని పార్కులు, రహదారులను గోల్డెన్?కీ వెంచర్స్ కబ్జా చేసినట్లు నిర్ధారించారు. ఈ విషయంపై మరింత లోతుగా సర్వే చేయాలని ఆదేశించారు. వెంకటరమణకాలనీతోపాటు సమీప కాలనీల నుంచి కూడా హైడ్రాకు ఫిర్యాదులు వస్తుండటంతో సర్వే ఆఫ్ ఇండియా, ఏడీ సర్వే సంయుక్తంగా జాయింట్ సర్వే చేసేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు.

గోల్డెన్ కీ వెంచర్స్?తో పాటు పలువురు ఆక్రమణదారులు కాలనీ వాసులను తప్పుదోవ పట్టిస్తున్నారని, సర్వే పారదర్శకంగా జరిగేలా కాలనీ వాసులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీలోని ఆర్టీసీ కాలనీ, రంగారావు వెంచర్, చక్రపురి కాలనీ వాసులు కూడా ఏమైనా కబ్జాలుంటే ఫిర్యాదు చేయాలని, ఎవరూ ఆందోళన చెందాల్సిన పని లేదని సూచించారు. మరోవైపు హైడ్రా దూకుడుతో ఆక్రమణదారులు ఆందోళన చెందుతున్నారు.

దూకుడు పెంచిన హైడ్రా : హైడ్రా ఇటీవల కాలంలో దూకుడు పెంచింది. హైదరాబాద్? నగరంలోని ప్రభుత్వ స్థలాలు, నీటివనరుల పరిరక్షణకు ఏర్పాటైన హైడ్రా ఇప్పటికే పలు ఆక్రమణలను గుర్తించి నేలమట్టం చేసింది. ఆక్రమణదారుల వెన్నులో వణుకు పుట్టించేలా చేసింది. మరోవైపు ఆక్రమణలపై ప్రజల నుంచి ఫిర్యాదులను కూడా స్వీకరిస్తోంది. ఆక్రమణలపై హైడ్రాకు కూడా పెద్దఎత్తున ఫిర్యాదులు అందుతున్నాయి. వాటిపై హైడ్రా చర్యలను తీసుకుంటూ మరోవైపు కాలానుగుణంగా సరికొత్త కార్యాచరణను కూడా సిద్ధం చేస్తుంది. మరోవైపు ప్రకృతి విపత్తుల సమయంలో కూడా తనవంతు పాత్ర పోషిస్తుంది. కూడా కొన్నిసార్లు ఆకస్మిక తనిఖీలు చేపట్టి అధికారులకు కీలక ఆదేశాలు జారీచేస్తున్నారు.



**జూబ్లీహిల్స్ ప్రజాబలం ప్రతినిధి:**వరల్డ్ ఎకనమిక్ ఫోరం, దావోస్ పర్యటన విజయవంతంగా ముగించుకుని రాష్ట్రానికి భారీ పెట్టుబడులతో హైదరాబాద్‌కు తిరిగివచ్చిన నేపథ్యంలో జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ప్రభుత్వ సలహాదారులు కే.కేశవరావు సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి , శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి , భూపతి రెడ్డి , ప్రేమ్ సాగర్ రావు , జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి కలిసి అభినందనలు తెలియజేశారు.



ప్రజాబలం

25 జనవరి 2025 శనివారం

# ప్రజాస్వామ్యానికి ఊపిరి ఓటు హక్కు

స్వతంత్ర భారతంలో తొలి సాధారణ ఎన్నికలు 1951-52లో నిర్వహించడంతో భారత ప్రజాస్వామ్య ప్రయాణం ప్రారంభం అయ్యింది. భారత రాజ్యాంగంలో అధికరణ 326 ప్రకారం 18 ఏండ్లు నిండిన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించబడింది. గతంలో 21 ఏండ్ల వయస్సును 61వ రాజ్యాంగ సవరణ ద్వారా 1988లోనచేసిన చట్టం ప్రకారం 18 ఏండ్లకు కుదించబడింది. నియోజక వర్గ పౌరుడిగా రిజిస్టర్డ్ ఓటరు నమోదును పూర్తి చేసుకొని మానసిక ఆరోగ్యంతో ఉన్న 18 ఏండ్లు దాటిన పౌరులందరికీ ఓటు హక్కు అనివార్యంగా కల్పించబడుతుంది. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యం వర్ధిల్లుతున్న భారత దేశంలో ఎన్నికలు సజావుగా జరగడం, స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునే సదవకాశాన్ని కల్పించడంతో మన దేశం ఇతర దేశాలకు ఆదర్శంగా నిలుస్తూ, మార్గనిర్దేశనం చేస్తుండడం హర్షదాయకం. ప్రజాస్వామ్యానికి పునాది ఓటింగ్ ప్రక్రియ. పౌరులు తమ ఓటు హక్కును నిర్భయంగా, నిష్పక్షపాతంగా వినియోగించుకోవడం ద్వారా తము మెచ్చిన నాయకులను ఎన్నుకోవడం, దేశ సమ్మిళిత అభివృద్ధిలో ప్రతి ఒక్కరు తమ పాత్రను నిర్వహించడం జరగాలి. ఓటు హక్కు సద్వినియోగం, యువ ఓటర్ల నమోదు, నిష్పాక్షికంగా విధిగా ఓటు వేయడం, ప్రభుత్వ ఏర్పాటులో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావడం లాంటి లక్ష్యాలను అవగాహన పరచడానికి ప్రతి ఏట 25 జనవరి రోజున దేశవ్యాప్తంగా “జాతీయ ఓటర్ల దినోత్సవం” నిర్వహించడం ఆనవాయితీగా మారింది. జాతీయ ఓటర్ల దినోత్సవం-2025 ఇతివృత్తంగా “ఓటింగ్ కన్న ముఖ్యమైనది లేదు, నేను తప్పక ఓటు వేస్తాను” అనే అంశాన్ని తీసుకొని విస్తృత ప్రచారం చేయడం జరుగుతున్నది. 25 జనవరి 1950న భారత ప్రభుత్వం “భారత ఎన్నికల కమీషన్(ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా, ఈసిఐ)”ని ఏర్పాటు చేసిన అంశానికి గుర్తుగా ప్రతి ఏట 25 జనవరిన జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించడం కొనసాగుతున్నది. భారత దేశంలో నేడు “ఎన్నికలు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్స్(ఈవిఎం)” లేదా బ్యాలెట్ పేపర్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహిస్తున్నారు. పట్టణ ఓటర్ల నిరాసక్తతను తట్టి లేపడం, ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించడం, ఎన్నికల్లో ప్రలోభాలకు అడ్డుకట్ట వేయడం, ధన ప్రవాహాన్ని అదుపు చేయడం, ఎన్నికల నేరాలను తీవ్రంగా తీసుకోవడం లాంటివి ఈసిఐ కనీస బాధ్యతగా తీసుకోబడుతున్నాయి. ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకోవడం, ఓటింగ్ శాతాన్ని పెంచడం లాంటి కార్యక్రమాల కోసం ఎపిక్ కార్డుల జారీ, ఓటరు ఐడీల వితరణ, ఈ-ఎపిక్, స్వీప్, ఓటరు అవగాహన, ఓటరు అవగాహన క్లబ్బుల ఏర్పాటు లాంటి చొరవను ఈసిఐ నిర్వహిస్తున్నది. ఓటు హక్కు ఒక పౌరసత్వం లాంటిది. ఓటు వేయని వారు దేశ పౌరుగానే భావించరాదు. ఓటు వేయని పౌరులకు ప్రశ్నించే హక్కు ఉండదని ప్రచారం చేయాలి. ఓటు హక్కు వినియోగించుకోవడం తప్పనిసరి ప్రతి ఒక్కరు భావించిన నాడు మాత్రమే ప్రజాప్రభుత్వాలు ఏర్పడి, ప్రజలకు ప్రయోజనకర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగడం, ప్రభుత్వ నిధుల సద్వినియోగం, అక్రమాలకు అడ్డకట్ట లాంటివి సుసాధ్యం అవుతాయని గమనించాలి. 18 ఏండ్లు నిండిన వెంటనే యువత మన ఓటరు నమోదు పూర్తి చేసుకొని, బాధ్యతగల ఓటరుగా ప్రవర్తించాలి. దేశ ప్రజాస్వామ్య పరిరక్షణకు గొడుగు పట్టిన మహానుభావులను స్మరించుకోవడం, మన ఓటు మన స్వరం అని నినదించడం నిరంతరం జరగాలి. బాధ్యతగల ఓటరుగా గర్వపడుతూ, ఓటు హక్కు వినియోగంతో మనదైన ప్రభుత్వాన్ని ఏర్పరచుకొని దేశ సమగ్రాభివృద్ధికి గట్టి పునాదులు వేయాలని ఆశిద్దాం. భవ్య భారత సౌధానికి ఇటుకలు ఓటర్లని భావించి ఓటును సద్వినియోగం చేసుకుందాం.

# కల్లు గీత కులాలకు 11 మద్యం షాపులు



రాయచోటిఅన్నమయ్య జిల్లాలో కల్లుగీత కులాలకు 11 మద్యం షాపులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్ నందు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో కల్లుగీత కులాలకు సంబంధించి అత్యంత పారదర్శకంగా జిల్లాకు ప్రకటించిన 11 మద్యం షాపులను కలెక్టర్ లాటరీ పద్ధతి ద్వారా మద్యం దుకాణాలను కేటాయించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ

అన్నమయ్య జిల్లాలో కల్లుగీత వారికి సంబంధించి కేటాయించిన 11 మద్యం షాపులను ప్రభుత్వ నిబంధనల మేరకు కల్లుగీత సామాజిక వర్గంలో ఉపకులాలైన గౌడ్, ఈడిగ, గౌడ్, గౌండ్ల నాలుగు ఉప కులాలకు బహిరంగంగా లాటరీ పద్ధతిలో షాపులు కేటాయించడం జరిగింది. రాయచోటి, మదనపల్లి, రాజంపేట మున్సిపాలిటీలు, అలాగే మండలాలకు ఈ 11 షాపులు కేటాయించబడ్డాయి. ఈ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా బహిరంగంగా ఆ వర్గాలకు సంబంధించిన పెద్దలు మీడియా ప్రతినిధుల సమక్షంలో లాటరీ పద్ధతిలో వీడియోగ్రఫీ చేస్తూ నిర్వహించాం. షాపుల కేటాయింపుపై ఎక్సైజ్ శాఖ ధ్రువీకరణ పత్రాలను జారీ చేస్తుందని, ప్రభుత్వ మార్గదర్శక రమేరకు తదుపరిచారులు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది, కల్లుగీత కులాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.ఎస్సీ మరియు మైనారిటీ కార్పొరేషన్లు ఇచ్చే రుణాల మంజూరులో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్ లోని విసి హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఎస్సీ కార్పొరేషన్ మైనారిటీ కార్పొరేషన్ మరియు బ్యాంకర్లతో ప్రత్యేక జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.జిల్లా ఎల్డిఎం ఆంజనేయులు సమావేశాన్ని ప్రారంభిస్తూ ఎస్సీ మరియు మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా 2024 - 25 సంవత్సరానికి గాను నిర్దేశించిన లక్ష్యాలను జిల్లా కలెక్టర్కు వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి 690 యూనిట్లకు గాను 11 కోట్ల 97 లక్షల రుణాలను బ్యాంకుల ద్వారా అందిస్తున్నట్లుగా తెలిపారు. రవాణా శాఖకు సంబంధించి 50 శాతం సబ్సిడీ, పశుసంవర్ధక శాఖకు సంబంధించి 40% సబ్సిడీ ఐ ఎస్ బి శాఖకు సంబంధించి 60% సబ్సిడీ, వ్యవసాయ శాఖకు సంబంధించి 50% సబ్సిడీ ఇస్తూ బ్యాంకులు రుణాలు అందజేస్తాయని తెలిపారు. ఎస్సీ మరియు మైనారిటీ కార్పొరేషన్ లో ఈ డి బ్రహ్మయ్య మాట్లాడుతూ.... బ్యాంకుల ద్వారా ఈ రుణాలను పొందేందుకు లబ్ధిదారులు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకర్లకు ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని, ఎస్సీ మరియు మైనారిటీ కార్పొరేషన్లు నిబద్ధతతో పనిచేసి లబ్ధిదారులకు రుణాలు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఎల్డీఎం ఆంజనేయులు, ఎస్సీ కార్పొరేషన్ ఈడి (ఎఫ్ఏసి) మరియు మైనారిటీ కార్పొరేషన్ల ఈడీ డాక్టర్ వల్లూరు బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా గణతంత్ర వేడుకలు



సిద్దిపేట గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధికారులను ఆదేశించారు.

శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ కలిసి జిల్లా కలెక్టర్ సందర్శించారు.

మైదానంలో స్టేజీ, ప్రక్కన విఐపి, మీడియా, ఇతర ప్రజా ప్రతినిధులు సిట్టింగ్ అరేంజ్మెంట్ గూర్చి తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో జాతీయ జెండా ఆవిష్కరణ, గౌరవవందనం, పరేడ్ పరిశీలన, ప్రోటోకాల్, కల్చరల్ ప్రోగ్రామ్స్, తదితర అంశాల గురించి అధికారులకు తగు సలహాలు సూచనలు చేశారు. మైదానంలో అందరికి డ్రింకింగ్ వాటర్ సౌకర్యంతో పాటు పారిశుధ్య ఏర్పాట్ల సైతం పకడ్బందీగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కూమార్ కి తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధులకు సన్మాన ఏర్పాట్లు, వివిద డిపార్ట్మెంట్ వారిగా ప్రభుత్వ పథకాలను తెలియజేసే శకట ప్రదర్శన సంభదిత ఏర్పాట్లను చూసుకోవాలని అర్బన్ తహసిల్దార్ సలీం కి తెలిపారు. మైక్ సిస్టమ్ తో పాటు కల్చలర్ ప్రోగ్రామ్స్ సౌండ్ సిస్టం ఏర్పాటు చేయాలని ఐడ పిఆర్ డిప్యూటీ ఇఇ కి తెలిపారు. పోలీస్ పరేడ్ మరియు చుట్టు గట్టి పోలీస్ బందోబస్తు ఉంచాలని ఏఆర్ అడిషనల్ డీసీపి సుభాష్ చంద్రబోస్ తెలిపారు. గణతంత్ర దినోత్సవ రోజు విద్యుత్ కోతలు లేకుండా చూసుకోవాలని విద్యుత్ అధికారులకు తెలిపారు. అందరి అధికారుల సమన్వయం తో అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా అధికారులకు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సదానందం, ఎసిపి మదు, కలెక్టరేట్ ఏఓ అబ్దుల్ రహమాన్, డీపీఆర్ఓ రవికుమార్, ఐ అండ్ పిఆర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భూపాల్, విద్యాశాఖ సెక్టోరల్ అధికారి రామస్వామి, విద్యుత్ శాఖ ఎస్ఈ చంద్రమోహన్, పోలీస్ అదికారులు తదితరులు పాల్గొన్నారు.

# దాతలు ముందుకు రావాలి: మంత్రి పొన్నం



కరీంనగర్ శ్రీ లక్ష్మీ,పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాలని బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మార్కెట్ రోడ్డు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంత్రి, కలెక్టర్ పమేలా సత్పతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ ప్రత్యేక పూజలు చేశారు. వారికి వేద పండితులు ఆశీర్వచనం, తీర్థప్రసాదాలు అందించారు.

అనంతరం వచ్చేనెల 3 నుంచి పదో తేదీ వరకు నిర్వహించే వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు.

బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులు, ప్రజలు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు.

గ తేడాది మాదిరి దాతలు కూడా ముందుకొచ్చి స్వామివారి సేవకు విరాళాలు అందించాలని కోరారు. గతేడాది దాతలు విరాళాలతోనే వేడుకలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.

ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా రూట్లను మళ్లించి బందోబస్తు నిర్వహించాలన్నారు. ఎన్నికల కోడ్ వచ్చే అవకాశం ఉన్నందున

భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిం

స్తూ వేడుకలు నిర్వహించాల్సిన బాధ్యత జిల్లా అధికారులపై ఉందని అన్నారు.

కలెక్టర్ మాట్లాడుతూ. ఇప్పటికే బ్రహ్మోత్సవాల ఏర్పాట్లకు సంబంధించి ఆయా శాఖల అధికారులతో సమావేశం నిర్వహించామన్నారు.

ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా బందోబస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

బ్రహ్మోత్సవాలను లోకల్ కేబుల్ టీవీ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

నిరంతర విద్యుత్ సరఫరా, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో పాటు ఆలయ పరిసరాల్లో శానిటేషన్, క్లీనింగ్ సమస్యలు రాకుండా చూస్తామన్నారు.

ఈ సందర్భంగా పలువురు దాతలు విరాళాలను ప్రకటించారు.

సమావేశంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుచిత్ర, ఈవో సుధాకర్, పలువురు దాతలు, నాయకులు పాల్గొన్నారు.

# నెహ్రూ యువ కేంద్రం జిల్లా స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ ప్రసాద్



జగిత్యాల పట్టణంలోని స్వామి వివేకానంద మినీ స్టేడియంలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రీడ పోటీలు నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ ప్రసాద్ పాల్గొని స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి, క్రీడా పోటీలు ప్రారంభించారు. ఈ జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్ కి సుమారు 200 మంది జగిత్యాల జిల్లా వివిధ మండలాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ క్రీడలు శుక్రవారం, శనివారం జరగనున్నాయిని. నిర్వాహకులు తెలిపారు.25 తేదీన ఫైనల్స్ జరగనున్నాయి. గెలుపొందిన విజేత జట్టులకు 25 వ తేదిన బహుమతి ప్రధానోత్సవం చేస్తారని నిర్వహకులు తెలిపారు .

ఈ కార్యక్రమంలో చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ సైకాలజిస్ట్ పోలవేణి భూమేష్, నెహ్రు యువకేంద్రం వాలంటీర్ మారం గణేష్, క్రీడ కారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాలగర్భంలోకి శాతవాహనుల ఘనత

అవిభక్త కరీంనగర్ జిల్లాకు 50 వేల సంవత్సరాలకు పూర్వపు చరిత్ర ఉంది. చరిత్రలో ఆంధ్రులకు లభించినంత వరకు, శాతవాహనుల మొట్ట మొదటి రాజవంశం, ఆదీ మహారాష్ట్రలోని పైఠానో లేక నాసిక ప్రాంతమో అనుకుంటే కాదని, అంతకు ముందే వీరు ఆంధ్రులని, కరీంనగర్ జిల్లానే వారి మూలపురుషులకు ఆవాస స్థానమని, చారిత్రక పరిశోధనలు స్పష్టం చేశాయి. శాతవాహన వంశానికి మూలపురుషుడు అని భావింపబడే శ్రీముఖుడు కోటి లింగాలను రాజధానిగా చేసుకుని పాలించాడని స్పష్టం అయినాక, ఆయన నాణేలు కోటిలింగాలలో లభ్యమైనాక చరిత్రలో నూతన అధ్యాయానికి నాంది పలికింది. నాటి జిల్లా కేంద్రమైన కరీంనగర్ కు 65 కి.మీ.ల, నేటి జిల్లా కేంద్రమైన జగిత్యాలకు 27కి.మీల, ధర్మపురి క్షేత్రానికి 19 కి.మీ.ల దూరాన వెల్గటూరు మండలంలోని గోదావరి, పెద్దవాగు సంగమ స్థాన మందుగల కోటిలింగాలలోని పుట్ట కోటగోడలు (పూర్వపు కోటలు) ఆంధ్రదేశ పాలకులైన శాతవాహనుల తొలి రాజులకు ఆటపట్టయినవి. ఆంధ్రుల తొలిరాజుగా పురాణాలలో వర్ణించబడిన శ్రీముఖ చక్రవర్తి నాణాలను, కప్పారావు పేట సమీపాన, ధర్మపురి వాస్తవ్యులు ప్రముఖ చారిత్రక పరిశోధకులు, పురావస్తు శాఖలో ఎవి ట్రాఫిక్ అని సెంటు (శాసన వ్యాఖ్యాత)గా పనిచేస్తూ మరణించిన సంగనభట్ల నరహరిశర్మ సేకరించి, పురావస్తు శాఖకు అప్పగించడంతో, ఈ ప్రాంత ప్రాశస్త్యం వెలుగు చూడగలిగింది. శాతవాహన కాలానంతర మైనట్టి వారికి ఉద్యోగ చెందిన 'మహా తలవర, మహాసేనాధిపతి పతిస' ఆను నాణెములు ఇచ్చట లభించినవి. విదిశా నగరమును కేంద్రముగా ఏలిన చివరి శుంగ రాజుల నాణెములు లభింపగా, వాటిపై బ్రాహ్మీ లిపిలో "రజోగో బదస, రజో సమగోపస" అని వ్రాసి ఉన్నవి. శుంగుల అనంతరం మగధను ఏలారని పురాణాలలో పేర్కొనిన కాణ్వరాజుల నాణెములు కూడా లభించాయి. వీటి ఆధారంగా పురాణములందు పేర్కొన్నట్లు, మగధ రాజ్యమును మౌర్యుల అనంతరం శృంగులు, కాణ్వులు పిదప ఆంధ్రులు వరుసగా పాలించినట్లు తార్కాణం ఇచ్చుచున్నదని పురావస్తు శాఖ మాజీ డైరెక్టర్ పుచ్చా వాసుదేవ పరబ్రహ్మ శా స్త్రీ సోదాహరణంగా నిరూపిం చారు. వీటిలో కొన్ని కోటిలింగాల పొలములలో బ్రాహ్మీ లిపి లోని శిలా ఫలకాలు వెలుగు చూశాయి. ఇచట లభించినట్లు అపు రూప నాణెములు వేరెచ్చటా లభించని కారణంగా , కోటిలింగాల శాతవాహ నుల తొలి రాజధాని అని, పరిసర ప్రాంత కేంద్ర స్థానమని స్పష్టమైంది. కోటిలింగాలలోనే నరహరిశర్మ పంచమార్క్ నాణేలు, ఇతర అపు రూప నాణేలు సేకరించి పురావస్తు శాఖకు హస్తగతం చేశారు. వానిలో "రజో శాతవాహ , రజో సాతకం నిస" అని బ్రాహ్మీ లిపిలో వ్రాయ బడింది. లిపి ప్రకారం శ్రీముఖుని కన్నా ఇవి ప్రాచీనమైనవి. సహజంగా ఉండవలసిన ఉజ్జయిని చిహ్నం వీటిలో లేదని నరహరి పరిశోధనలో పేర్కొన్నాడు. శాతవాహన కాలపు పొరల్లో అనేక శాతవాహన నాణేలు లభించాయి. లభ్యమైన నాణెము లను బట్టి శాతవాహన వంశ మూల పురుషుడైన శాతవాహనుడు ఆంధ్రగోపులను, శబరులను, మహా తలవరులను, తదితర ఆంధ్ర రాజులను ఓడించి శాతవాహన సామ్రాజ్యాన్ని స్థాపించాడు. శాత వాహనులు తొలుత ఆంధ్రుల పాలనలో భాగమై, ఆంధ్ర భృత్యులుగా ఉండి, బలవంతులై సామ్రాజ్య స్థాపనకు పూనుకున్నారని, శ్రీముఖుడు చివరి కాణ్వరాజును అంతమొందించి, స్వతంత్ర రాజ్యాన్ని ఏర్పరచి, విస్తరించారని జగిత్యాలకు చెందిన ప్రముఖ చారిత్రక పరిశోధకులు, రిటైర్ రీడర్ డాక్టర్ జైశెట్టి రమణ య్య కరీంనగర్ చారిత్రక సంస్కృతి గ్రంథంలోని వర్ణించారు. హాల చక్రవర్తి గాథా సప్తశతి లోని గోదా వరి వర్ణన ఆధారంగా, లభ్యమైనట్లు ముఖ నాణాలను బట్టి కోటిలింగాల, శాతవాహనుల బలిష్ట దుర్గమని తెలియుచున్నది. కోటిలింగాల సమీపమున గల గుట్ట జైన మునులకావాస స్థానముగ నుండే దని తెలుస్తున్నది. సమీపాన క్రీ.పూ. రెండవ శతాబ్దపు బౌద్ధ స్తూపం పాపాయిగాం గుట్టపైన ఉండేది. ప్రస్తుతం మధ్య యుగానికి చెందిన దేవాలయం గ్రామంలో ఉంది. రెండు గర్భగృహాలకు ఉమ్మడి మంటపముంది. ప్రతి గర్భగృహంలో అంతరాళం ఉంది. ప్రధానాలయంలో కోటీశ్వరుడు లింగ రూపుడుగా ప్రతిష్ఠితుడు కాగా, దక్షిణ దిశలో ఉత్తర ముఖ గర్భగృహంలో అంతరాళం ఉంది. ప్రధాన ఆలయంలో కోటీశ్వరుడు లింగరూపుడై ఉన్నాడు. ఆలయం చాళుక్య రీతులలో నుండి, గోదా వరి ఒడ్డున అనేక శిల్ప ప్రతిమ లున్నాయి. పురావస్తు శాఖచే త్రవ్వకాలు జరపబడి, పర్యాటకశాఖ గుర్తింపు పొందింది ఈ ప్రదేశం. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రాక్చరిత్ర కు నిలువెత్తు నిలువుటద్దంగా నిలిచి, శాతవాహనుల తొలి రాజధానిగా చరిత్ర పుటలకెక్కి, జిల్లా సంతరించుకున్న జిల్లా చరిత్ర గతినే మార్చి, విశేష ప్రాధాన్యత కోటి లింగాల ఒడ్డు, గోదావరి నీటి వల్ల నానాటికీ కోతకు గురవు తున్నది. తవ్వకాలు జరిపితే చారిత్రక సత్యాలెన్నో వెలికి తీయగల చరిత్రకు పూర్వపు గ్రామం, ప్రమాదపుటంచున పయనిస్తున్నది. స్థానికుల, దాతలచేయూత, ధర్మకర్తల మండళ్ళ కృషితో, ప్రత్యేక నిధులను ప్రోగు చేసుకుని దేవస్థానాన్ని అభివృద్ధి పరుచుకుంది. పర్యాటక శాఖ ఈ గ్రామంపై చాలా కాలం చిన్నచూపే చూసింది. గతంలో చాలా సందర్భాలలో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రముఖ పర్యాటక స్థలంగా తీర్చిదిద్ద గలమని ఇచ్చిన హామీలు, చేసిన ప్రకటన– నీటిమూటలుగానే మిగిలి పోయాయి. జిల్లాకు చెందిన కేంద్ర, రాష్ట్ర సాయి నాయకులు, ఉన్నతాధికారులు, చారిత్రక విషయాసక్తులైన వ్యక్తులు, రాష్ట్ర చరిత్రలో ప్రధాన ప్రదేశమైన కోటిలింగాలలో ప్రత్యేక అభివృద్ధి పనులు, ప్రాచీన చారిత్రక అవశేషాల సంరక్షణా చర్యలను చేపట్టడంపై, నిర్మాణాత్మక కార్యక్ర మాలను చేపట్టడంలో ఆలసత్వా న్నే ప్రదర్శించారు. ఈ కారణంగానే ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రాచీన చరిత్రకు సాక్షీభూతంగా నిలిచిన కోటిలింగాల నేడు కాలగర్భంలో కలిసిపోయే ప్రమాదంలో ఉంది. శ్రీపాద పాజెక్టు నిర్మాణ చర్యలలో భాగంగా చారిత్రక గ్రామానికి వరద ముప్పు భయభ్రాంతులకు గురి చేస్తున్నది. దీనితో ఈ గ్రామ చరిత్ర పుటల నుంచి కనుమరుగు అయ్యే ప్రమాదమూ లేకపోలేదు. ఈ విషయాన్ని ఆలస్యంగా నైనా గ్రహించిన జిల్లా మేధావివర్గం, కోటిలింగాలను పరిరక్షించే చర్యలు గైకొనాలవి గత ప్రభుత్వానికి విన్నవించింది. రాష్ట్ర రాజధాని నుండి సైతం ఈ అంశంపై అవగాహన కలిగిన దివంగత ప్రభుత్వ సలహాదారు విద్యాసాగర్ రావు, మల్లేపల్లి లక్ష్మయ్య, ఆచార్య జయధీర్ తిరుమల రావు, నిమ్స్ మాజీ డైరెక్టర్ డాక్టర్ రాజిరెడ్డి, ఐకాస కన్వీనర్ కోదండరాం, తెలంగాణ జాగృతి వ్యవస్థాపకులు కవిత, కుర్రా జితేంద్ర బాబు, జైకిషన్, కవి గాయకులు దేశపతి శ్రీనివాస్ లాంటి మేధావులను రప్పించి, కోటిలింగాల పరిస్థితిని ప్రత్యక్షంగా చూపించి, తద్వారా గత ప్రభుత్వం దృష్టి ఆకర్షించి, పరిరక్షిం చే ప్రయత్నం చేసింది. అపురూప నాణేలు లభ్యమైన కోటిలింగాల గ్రామం ఖాళీ అయితే, త్రవ్వకాలకు మరింత సానుకూలత ఉండగలదనే ప్రతిపాదన అందుకున్న రాష్ట్ర పురావస్తు శాఖ డైరెక్టర్ చెన్నారెడ్డి అందుకు సానుకూలంగా స్పందించి, కోర్ కమిటీ నిర్ణయాన్ని అనుసరించి తవ్వకాలు జరిపేలా కృషి సల్పగల మని ప్రకటించి నామ మాత్రపు తవ్వకాలు చేపట్టి చేతులెత్తేయడం జరిగింది. శ్రీశైలం ప్రాజెక్టు ముంపుకు గురికాకుండా ఆలంపూర్ లో నిర్మించినట్లు, కోటిలింగాల పరిర క్షణ గోడలు నిర్మించాలనే ప్రతిపా దన చాలా కాలంగా కాగితాలకే పరిమిత మైంది. గతంలో నాటి సంబంధిత మంత్రి పొన్నాల లక్ష్మయ్య వద్ద ప్రతిపాదనలు ఉన్నా, పట్టించు కోలేదు. తెరాస ప్రభుత్వ సంబంధిత కార్యదర్శి వెంకటేశం దర్శించి, తగు చర్యలు తీసుకునేందుకు సానుకూలత వ్యక్తం చేశారు. ఇలా ఉంటే తెరాస ప్రభుత్వంలో నాటి మంత్రి, ధర్మపురి ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్ చొరవ కృషి, కృత నిశ్చయం ఫలితంగా, పర్యాటక శోభను సంతరింప చేయాలనే తపన కారణంగా, 2018 జనవరి 6వ తేదీన నాటి ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్, చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ ల చేతుల మీదుగా రెండు బోట్లను ప్రారంభించారు. 50 సీట్ల కెపాసిటీతో "శాతకర్ణి", 25 సీట్లు కెపాసిటీ గల "పులోమావి" తో పాటు 4 సీటర్ల స్పీడ్ బోట్ ను ప్రారంభించారు. పర్యాటక సంబంధంగా ఎంతో చేయాల్సి ఉంది. రాష్ట్ర చరిత్రతో విడదీయ రాని సహస్రా బ్దుల సంబంధాన్ని కలిగిన అపు రూప చారిత్రక బంధాన్ని తత్సం బంధ ఆధారాలను పరిరక్షించి, గోదావరి వద్ద రక్షణ గోడ నిర్మిం చి, కోటిలింగాల ఉనికిని కరు మరుగు కాకుండా ఉండగలం దులకు ప్రత్యేక చర్యలు చేపట్టా ల్సిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉన్నాయి.

# భాగ్యనగరంపై పింగళి చెరగని ముద్ర

పింగళి వెంకట రామారెడ్డి. నేటి తరానికి చెందిన చాలా మందికి ఎక్కువగా అపరిచితమైన పేరు. భాగ్యనగరం చిత్రపటంపై చెరగని సంతకం ఆయనది. నిజాం ప్రభువుకు విశ్వాస పాత్రులై, హైదరాబాద్ నగరంపై తనదయిన ముద్ర వేసుకుని, ప్రజలకు అనేక రంగాలలో సహాయ సహకారాలు అందించి ప్రజా శ్రేయస్సే ఏకైక లక్ష్యంగా, అంకిత భావంతో సేవచేసి అపారమైన ప్రేమాభి మానలను చూరగొన్న ప్రజాబంధువు ఆయన. నిజాం రాజుల ఏడు తరాల రాజ్య పాలనలో హైదరాబాదు నగర పోలీసు కమీషనర్ (కొత్వాల్) పదవికి నియమితులైన ప్రప్రథమ హిందువుగా చరిత్రలో మిగిలి పోయారాయన. వెంకట రామారెడ్డి (ఆగష్టు 22, 1869–జనవరి 25, 1953) నిజాం పరిపాలనలో పోలీసు ఉన్నతాధికారి. నిజాం ప్రభువు వద్ద తమకు గల పలుకుబడి వల్ల ఎన్నో సంస్థలను స్థాపించారు. ఎన్నింటికో సాయం అందించారు. విద్యా వ్యాప్తికి ఎనలేని కృషి చేశారు. హైదరాబాద్ లో రెడ్డి హాస్టల్ నెలకొల్పారు. ఆయన1869, ఆగష్టు 22 న వనపర్తి జిల్లా కొత్త కొండ మండలం ఒక చిన్నగ్రామంలో జన్మించాడు. తల్లిదండ్రులు కేశవరావు, జారమ్మ. ఆయన పుట్టగానే కొద్ది సమయంలోనే తల్లి మరణించగా, తొమ్మిది సంవత్సరాలపాటు రాయణి పేటలో అమ్మమ్మ కిష్టమ్మ చెంత పోషణలో పెరిగారు. చిన్నప్పుడు ఖాన్గీ (ప్రైవేటు) బడిలో భారత, భాగవతాలు చదివారు. తరువాత నాలుగు సంవత్సరాలు వనపర్తి పాఠశాలలో ఉర్దూ, ఫార్సీభాషను చదువు కున్నారు. తరువాత విలియం వాహబ్ దగ్గర కన్నడ, మరాఠీ భాషలు నేర్చుకున్నారు. నజర్ మహమ్మద్ సహాయంతో 1886లో ముదిగ్గు ఠాణాకు అమీను (సబ్ ఇన్స్పెక్టర్) గా నియమితులైనారు. తరువాత నిజాం సొంత ఎస్టేటు వ్యవహారాలలో ప్రత్యేక అధికారిగా కొంత కాలం వ్యవహరించారు. నిజాయితీ, సమర్థత, విధుల నిర్వహణలో చాకచక్యం కారణంగా అనతికాలంలో పదోన్నతి లభించింది. మహబూబ్నగర్, నిజామాబాద్, కరీంనగర్, గుల్బర్గా, అత్రాఫ్ బల్దా (రంగారెడ్డి) జిల్లాలో పోలీసు అధికారిగా విధులు నిర్వహించారు. ఆ తరువాత ఆయన రాజధాని నగరం హైదరాబాద్లో నాయెబ్ కొత్వాల్గా నియమితులైనారు. అనంతరం కొత్వాల్ (సిటీ పోలీస్ కమిషనర్) అయ్యారు. వేల్సు యువరాజు హైదరాబాదు వచ్చినప్పుడు గట్టి భద్రతా ఏర్పాట్లుచేసి గుర్తింపు పొందారు. 1933 ఏప్రిల్లో పదవీ విరమణ చేశారు. వెంకట రామారెడ్డి ఎన్నో సంస్థలను పోషించారు. శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయం వేమనాంధ్ర భాషా నిలయం, బాలసరస్వతి గ్రంథాలయం పురోభివృద్ధికి సహాయం అందించారు. 1946లో జరిగిన 26వ ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ మహాసభకు అధ్యక్షత వహించారు. హైదరాబాదులో రెడ్డి విద్యార్థి వసతిగృహం నెలకొల్పారు. తెలంగాణలో విద్యావ్యాప్తిలోనూ, రాజకీయ చైతన్యం నింపడం లోనూ రెడ్డి హాస్టల్ కీలక పాత్ర పోషించింది. హాస్టల్ను ప్రారంభించేందుకు గద్వాల మహారాణి, వనపర్తి రాజా, పింగళి కోదండరాం రెడ్డి, గోపాలు పేట, దోమకొండ రాజా, జటప్రోలు రాజా తదతరుల నుంచి దాదాపు లక్ష రూపాయల వరకు చందాలు పోగు చేశారు. తొలుత నగరంలో అద్దె ఇంట్లో రెడ్డి హాస్టల్ను ప్రారంభించారు. తర్వాత 1918లో ప్రస్తుతం అబిడ్స్లో ఉన్న రెడ్డి హాస్టల్ సొంత భవనంలోకి మారింది. మాతృభాషపట్ల జరుగుతున్న నిరాదరణను చూడలేక, 26 మే 1943 బుధవారం రెడ్డి హాస్టల్ గ్రంథాలయంలో నాటి ప్రముఖ పండితులు, భాషాభిమానులు, కవులు, రచయితలు సమావేశం నిర్వహించిన ఫలితంగా తెలుగు భాషా సంస్కృతుల ప్రచారం ప్రధాన లక్ష్యంగా ఒక సంస్థను స్థాపించాలని చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. సంస్థకు 'నిజాం రాష్ట్ర ఆంధ్ర సారస్వత పరిషత్తు' అని పేరు పెట్టారు. పరిషత్తు ద్వితీయ మహాసభ ఓరుగల్లులో 1944 డిసెంబర్ 28, 29, 30 తేదీల్లో వైభవంగా జరగగా, ఉదయ రాజు రాజేశ్వరరావు ఆహ్వాన సంఘానికి అధ్యక్షులు కాగా, కాళోజీ నారాయణరావు కార్యదర్శిగా, మహాసభను రాజాబహద్దూర్ వెంకట రామారెడ్డి ప్రారంభించారు. సురవరం ప్రతాపరెడ్డి అధ్యక్షత వహించారు. 1946 మార్చి 15, 16, 17 తేదీల్లో తృతీయ మహాసభలు జరిగాయి. లోకనంది శంకరనారాయణ రావు సభలకు అధ్యక్షత వహించారు. రాజా బహదూర్ వెంకట రామారెడ్డి సభలను ప్రారంభించారు. నారాయణ గూడ ఆంధ్ర బాలికోన్నత పాఠశాలకు చాలా కాలం అధ్యక్షులుగా పనిచేశారు. ఆంధ్ర విద్యాలయ కార్యవర్గానికి మరణించే వరకు అధ్యక్షులుగా ఉన్నారు. 1926లో "గోలకొండ పత్రిక" స్థాపనకు ముఖ్య కారకులయ్యారు. ఆ కాలంలో ఆయన వలన సహాయం పొందని తెలుగు సంస్థ లేదంటే అతిశయోక్తి కాదు. హరిజనోద్ధరణకు ఏర్పడిన సంఘాలకు, అనాథ బాలల ఆశ్రమాలు, కుష్టు నివారణ సంఘం జంతు హింసా నివారణ సమితి వంటి సంస్థలతో పనిచేసి, వాటికి ఉదారంగా ధన సహాయం చేశారు. ఈ క్రమంలోనే 1933లో రెడ్డి బాలికల హాస్టల్ (నారాయణ గూడ), 1954లో రెడ్డి మహిళా కళాశాల (నారాయణగూడ)లను ప్రారంభించారు. పింగళి సేవలకు గుర్తింపుగా నిజాం రాజు జన్మదినోత్సవం సందర్భంగా 1921లో "రాజా బహద్దూర్" అనే గౌరవం ఇచ్చారు. బ్రిటిష్ ప్రభుత్వం 1931లో ఆయనకు "ఆర్డర్ ఆఫ్ ది బ్రిటిష్ ఎంపైర్" గౌరవం ప్రదానం చేశారు.వెంకట రామారెడ్డి కాంస్య విగ్రహం హైదరాబాదులో నారాయణగూడ చౌరస్తాలో ప్రతిష్ఠించారు.వెంకట రామారెడ్డి పేరుతో హైదరాబాద్లో ఒక మహిళా కళాశాల స్థాపితమైంది. ఆయన పేరు మీద ట్రస్టును ఏర్పాటుచేసి, ఆ ట్రస్ట్ ద్వారా హైదరాబాద్, సైబరాబాద్ మూడు కమిషనరేట్ల పరిధిలో పనిచేస్తున్న పోలీస్ అధికారులు విధుల్లో ప్రతిభ కనబర్చిన వారికి రాజాబహద్దూర్ వెంకట రామారెడ్డి అవార్డును అందజేస్తున్నారు. పధ్నాలుగు సంవత్సరాలు హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్గా పనిచేసి, గ్రామీణ విద్యార్థుల చదువు కోసం రెడ్డి హాస్టల్ స్థాపించి, ఎందరో తెలుగువారు వెలుగులోకి రావడానికి కారకుడైన మహానుభావుడు కొత్వాల్ వెంకటరామారెడ్డి జనవరి 25 తేదీన 1953 సంవత్సరంలో పరమ పదించారు. లోయర్ ట్యాంక్ బండ్లోని దోమలగుడ ప్రాంతంలో ఆయన సమాధి ఉంది.

# చిరస్మరణీయాలు కాకర్ల సేవలు

కాకర్ల సుబ్బారావు పేరొందిన రేడియాలజిస్ట్. నిమ్స్ ఆసుపత్రిని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కుతుంది. వైద్యశాస్త్రంలో ఆయన చేసిన సేవలకు గాను 2000 సంవత్సరంలో భారత ప్రభుత్వం ఆయనకు పద్మశ్రీ పురస్కారాన్ని ఇచ్చింది. సుబ్బారావు 1925 జనవరి 25 న, కృష్ణా జిల్లా పెదముత్తేవి గ్రామంలో ఒక మధ్యతరగతి వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. తమ గ్రామంలో పాఠశాల లేనీ కారణాన సుబ్బారావు ఏడవ వరకు ఇంటి వద్దే చదువుకున్నారు. అనంతరం గ్రామానికి ఐదు కిలోమీటర్ల దూరంలోనున్న చల్లపల్లిలో పాఠశా ల చదువు పూర్తి చేశారు. 1937 – 1944 మధ్యలో బందరులోని హిందు కళాశాలలో పట్టభద్రు దయ్యారు. ఆయన మొదట ఇంజనీరు కావాలనుకున్నా, విశాఖపట్నంలో ఎంబిబిఎస్ కి సీటు రాగా, తమ వారికి ఎవరికీ తెలియ కుండా విశాఖపట్నం వెళ్ళి ఆంధ్ర వైద్య కళాశాలలో వైద్య విద్యలో చేరారు. 1950 లో ఉత్తీర్ణు దయ్యారు. తర్వాత భారత సైన్యంలో పనిచేయాలనుకున్నా, కొన్ని అనారోగ్య సమస్యల వలన అధికారులు అంగీకరించలేదు. 1951 సంవత్సరంలో హౌస్ సర్జన్సీ చేసిన తరువాత వైద్యంలో ఉన్నత విద్య కోసం ప్రత్యేక పారితోషికంతో అమెరికా వెళ్ళి, న్యూయార్క్ విశ్వ విద్యాలయంలో ఎం.ఎస్ పూర్తి చేశారు. అమెరికన్ కాలేజ్ ఆఫ్ రేడియాలజీలో ఫెలోషిప్ కూడా పూర్తి చేసి, స్వ దేశానికి తిరిగి వచ్చారు. అమెరికాలో వైద్య పరీక్షలైన అమెరికా రేడియాలజి బోర్డు పరీక్షలలో 1955 సంవత్సరంలో ఉత్తీర్ణులై న్యూయార్క్, బాల్టిమోర్ నగరాలలోని ఆసుపత్రులలో 1954–1956 సంవత్సరం వరకు పనిచేశారు. సుబ్బారావు 1956 సంవత్సరంలో ఇండియా తిరిగి వచ్చి హైదరాబాదు నగరంలో ఉన్న ఉస్మానియా వైద్య కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా చేరి, అక్కడే ప్రధాన రేడియాలజిస్టుగా పదోన్నతి పొందారు. 1970లో సుబ్బారావు మళ్ళీ అమెరికా వెళ్ళి, యునైటెడ్ కింగ్డమ్ వారి ఫెల్లో ఆఫ్ రాయల్ కాలేజి ఆఫ్ రేడియాలజిస్టు అనే పట్టా సంపాదించు కొన్నారు. అమెరికా లోని అనేక ఆసుపత్రు లలో పనిచేశారు.1986 సంవత్స రంలో నందమూరి తారక రామా రావు ప్రవాస ఆంధ్రులకు చేసిన విజ్ఞప్తి మేరపు సుబ్బారావు దేశానికి తిరిగి వచ్చి హైదరాబాదులోని నిజామ్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడి కల్ సైన్సెస్ (నిమ్స్) లో చేరారు. నిమ్స్ ఆసుపత్రి సుబ్బారావు చేరక మునుపు వరకు ఎముకల ఆసు పత్రిగా ప్రసిద్ధి చెందింది. సుబ్బా రావు అక్కడ చేరాక అన్ని విభాగా లనూ అభివృద్ధి చేసి రాష్ట్రంలో ఉన్న ప్రైవేటు కార్పోరేటు ఆసు పత్రులకు దీటైన స్థాయికి తీసుకొని వచ్చారు. నిమ్స్ సంస్థ రాష్ట్ర, దేశ వ్యాప్తంగా రోగుల చికిత్సా పరంగా, వైద్య వృత్తి శిక్షణా పరంగా, వైద్య పరిశోధన పరంగా, పేరెన్నిక కలిగిన వైద్య సంస్థగా కృషి చేశారు. సుబ్బారావు తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా మెట్టమెదటి అధ్యక్షులు, వ్యవస్థాపకులు. సుబ్బారావు రేడియాలజిలో అనేక పుస్తకాలు, జర్నల్స్ లో పరిశోధనా వ్యాసాలు వ్రాశారు. దేశ విదేశాలలో వైద్య ఉపన్యాసాలు ఇచ్చారు. యాభై ఏళ్ల అనుభవంలో అనేక బహుమతులు, సన్మానాలు పొందారు. సుబ్బారావు వైద్యశాఖకు, మాన వాళికి చేసిన సేవకు గుర్తింపుగా భారత ప్రభుత్వం 2000 సంవత్సరంలో పద్మశ్రీ అవార్డు ప్రదానం చేసి సత్కరించింది. ఇండియా రేడియాలాజికల్ అండ్ ఇమేజింగ్ అసోసియేషన్ వారి అనుబంధ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర చార్టరు సుబ్బారావుకు 2001 మార్చి 17న జీవితకాలపు కృషి అవార్డు ప్రదానం చేశారు. కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 2021 ఏప్రిల్ 16 న

# పీఏఎంవై కింద 20 లక్షల ఇళ్లు మంజూరు చేయండి

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ నగరంతో పాటు సమీపంలోని 27 పట్టణ పాలక సంస్థల పరిధిలో మురుగు నీటి నెట్వర్క్ నిర్మాణానికి రూ.17,212 కోట్లతో సమగ్ర మురుగునీటి మేజర్ ప్లాన్ (సీఎస్ఎంపీ) తయారు చేశామని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. అమృత్ 2.0 లేదా ప్రత్యేక ప్రాజెక్టుగా సీఎస్ఎంపీని గుర్తించి నిధులు సమకూర్చాలని కేంద్ర మంత్రి ఖట్టర్కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రెండో పెద్ద నగరమైన వరంగల్ సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ను నోటిఫై చేసిందని కేంద్ర మంత్రి మనోహర్లాల్ ఖట్టర్కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. వరంగల్ నగరంలో రూ.41,70 కోట్లతో సమగ్ర భూగర్భ నీటి పారుదల (యూజీడీ) పథకాన్ని చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు...

పీఎం కుసుమ్ కింద లక్ష సౌర పంపులు కేటాయించండి..

తెలంగాణ రాష్ట్రంలోని గిరిజన రైతులకు నిరంతరం సాగు నీరు అందించేందుకు వీలుగా పీఎం కుసుమ్ కింద లక్ష సౌర పంపులు కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ కు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి కుసుమ్ –సీ ఎఫ్ఎల్ఎస్ కాంపొనెంట్ కింద 2,500 మెగావాట్లను కేటాయించాలని కేంద్ర మంత్రిని కోరారు. విద్యుత్ సరఫరా, నెట్వర్క్ బలోపేతానికి రూ.488 కోట్ల అంచనా వ్యయంతో 9 ప్రాజెక్టు నివేదికలను కేంద్రానికి సమర్పించామని, వాటిని వెంటనే మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం, డిప్యూటీ సీఎం కోరారు. రివాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టర్ స్కీం (ఆర్డీఎస్ఎస్)లో తెలంగాణ డిస్కమ్లను చేర్చాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విద్యుత్ సంస్థలకు విద్యుత్ ఫైనాన్స్ కార్పొరేషన్ (పీఎఫ్సీ), గ్రామీణ విద్యుదీకరణ కార్పొరేషన్ (ఆర్ఈసీ) ఇచ్చిన రుణాలకు సంబంధించిన వడ్డీ రేట్లను తగ్గించాలని కేంద్ర మంత్రి ఖట్టర్కు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. కొత్త పునరుత్పత్తి విద్యుత్ ప్లాంట్ల నిర్మాణానికి రెండు సంవత్సరాలకు పైగా సమయం పడుతుందని.. అందువల్ల ఆర్పీపీవో లక్ష్యాలను చేరుకోలేకపోయినందుకు విధించే జరిమానాలు మాఫీ చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. పునరుత్పత్తి విద్యుత్ నిర్వహణ కేంద్రాల అప్గ్రేడేషన్కు అవసరమయ్యే నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. సమీక్షలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రొటోకాల్, ప్రజాసంబంధాలు) హర్కార వేణుగోపాల్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాస రాజు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి కేంద్ర మంత్రి అభినందనలు...

తెలంగాణ రాష్ట్రానికి రూ.1.78 లక్షల కోట్లు పెట్టుబడులు సాధించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి మనోహర్లాల్ ఖట్టర్ అభినందనలు తెలిపారు. ప్రధానమంత్రి దేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిలపాలంటున్నారని, అందులో తెలంగాణ 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిలపాలని తాము లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి తెలిపారు.

# వివాదాల కొలికపూడి....

విజయవాడ, జనవరి 24,ఉమ్మడి కృష్ణాజిల్లా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయారు. ఒక ఎమ్మెల్యేకి పార్టీ క్రమశిక్షణ సంఘం నోటీసులిచ్చి పిలిపించి. విచారించడం అంటే మామూలు విషయం కాదు.. అలాంటిది గెలిచిన ఏడు నెలల్లో కొలికపూడి శ్రీనివాసరావు రెండు సార్లు డిసిప్లీనరీ కమిటీ ముందు రెండు సార్లు అటెండ్ అవ్వాల్సి వచ్చింది. ఆయన వ్యవహార తీరుతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా తీవ్ర అసంతృప్తితో ఉన్నారని.. గీత దాటుతున్నారు జాగ్రత్త అని క్రమశిక్షణ సంఘంతో వార్నింగులు ఇప్పించుకోవాల్సి వచ్చింది.టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ క్రమ శిక్షణ సంఘం ముందు ఎమ్మెల్యే కొలికపూడి హాజరయ్యారు. క్రమ శిక్షణ సంఘం సభ్యులు వర్ల రామయ్య, ఎంఎ షరీఫ్, కొనకళ్ల నారాయణ, బీసీ జనార్దనరెడ్డి, పంచుమర్తి అనురాధ ఈ విచారణలో పాల్గొన్నారు. తిరువూరు నియోజకవర్గంలోని గోపాలపురం గ్రామంలో ఈ నెల పదకొండో తేదీన ఒక రోడ్డు వివాదంలో ఒక వ్యక్తిపై ఎమ్మెల్యే చేయి చేసుకొన్నారని, ఆ రోడ్డుపై ఉన్న కంచెను పీకివేశారని ఆరోపణలు వచ్చాయి. ఎమ్మెల్యే తీరును నిరసిస్తూ ఆ వ్యక్తి భార్య పురుగులమందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేశారని కూడా వార్తలు వచ్చాయి. ఎమ్మెల్యే తీరుపై అదే రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన ఆదేశంతో పార్టీ క్రమ శిక్షణ సంఘం కొలికపూడిని తమ ముందుకు పిలిచింది. అయితే తాను ఏ తప్పూ చేయలేదని కొలికపూడి శ్రీనివాసరావు వాదిస్తున్నారు.ఏదేమైనా ఓ ఎమ్మెల్యేగా ఉండి టీడీపీ క్రమశిక్షణా కమిటీ ముందు రెండుసార్లు విచారణకు హాజరైన ఏకైక వ్యక్తిగా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు నిలిచారు. గతంలో కూడా ఆయన వైఖరిని నిరసిస్తూ ఆ నియోజకవర్గ నేతలు కొందరు విజయవాడలో ధర్నాలు చేశారు. అప్పుడు కూడా కొలికపూడిని పార్టీ కేంద్ర కార్యాలయానికి పిలిపించి మాట్లాడారు. ఈ ఏడు నెలల్లోనే ఇప్పుడు రెండోసారి ఆయన తన వివాదాలపై పార్టీ కార్యాలయం మెట్లు ఎక్కారు. కొందరు కొత్త ఎమ్మెల్యేలు తప్పులు చేసి వివాదాల్లో చిక్కుకొంటున్నారని, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఈ వివాదాలు మసకబారుస్తున్నాయని తన నివాసంలో జరిగిన మంత్రులు, ఎంపీల సమావేశంలో చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఆయన ఆ వ్యాఖ్యలు చేసిన మర్నాడే కొలికపూడికి తాఖీదు జారీ అయిందిఉమ్మడి కృష్ణాజిల్లాలో ఇంతకు ముందెప్పుడూ ఏ ఎమ్మెల్యే కూడా ఇలా క్రమశిక్షణా కమిటీ ముందు హాజరైన దాఖలాలు లేవు. గతంలో దేవినేని ఉమామహేశ్వరరావు, వల్లభనేని వంశీ మధ్య వివాదం తలెత్తినపుడు మాత్రమే ఒకసారి టీడీపీ క్రమశిక్షణా సంఘం జోక్యం చేసుకుంది. అయితే, అప్పట్లో విచారణకు మాత్రం పిలవలేదు. ప్రజాప్రతినిధిగా వ్యవహరించాల్సిన కొలికపూడి అధికారిగా మారి వివాదాస్పద నిర్ణయాలు తీసుకోవడంతో క్రమశిక్షణా కమిటీ ముందు హాజరు కావాల్సిన పరిస్థితి వచ్చింది.వైసీపీ నాయకుడు అక్రమ భవనం కట్టుకున్నాడని దానిని కూల్చేందుకు వెళ్లిన కొలికపూడి అక్కడ నానా హంగామా సృష్టించారు. అధికారులకు ఫిర్యాదు చేయకుండా ఆయన సొంత నిర్ణయాలు తీసుకోవడంపై అప్పట్లో విమర్శలు వెల్లువెత్తాయి. స్థానికంగా ఉన్న బెల్ట్‌షాపు తొలగింపులోనూ ఆయనే ఇదే దుందుడుకు స్వభావాన్ని ప్రదర్శించారు. ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేయకుండానే సదరు బెల్ట్‌షాప్ వద్దకు వెళ్లి ఓ అధికారి మాదిరిగా హడావిడి చేసి విమర్శల పాలయ్యారు.నియోజకవర్గంలో పేకాట నిర్వహణకు సంబంధించి తనకు ఎమ్మెల్యే అనుమతులు ఇచ్చారని చిట్యాల సర్పంచ్ ఎక్కడో వ్యాఖ్యలు చేశారన్న విషయాన్ని కూడా కొలికపూడి వివాదాస్పదం చేసుకున్నారు. భవన నిర్మాణ కార్మికులతో సమావేశం పెట్టి సదరు సర్పంచ్‌ను బండబూతులు తిట్టడం, ఈ విషయానికి మనస్థాపం చెంది సర్పంచ్ సతీమణి ఆత్మహత్యకు ప్రయత్నించటం వివాదాస్పదంగా మారింది.ఒక సిమెంట్ రోడ్డుకు వేసిన ఫెన్సింగ్‌కు సంబంధించిన వివాదంలో కూడా ఆయన ప్రత్యక్షంగా పాల్గొన్నారని, ఒక కుటుంబంపై దాడికి పాల్పడ్డారన్నది తాజా అభియోగం. ఈ వివాదంపైనే ఆయన టీడీపీ విచారణ కమిటీకి వివరణ ఇచ్చుకున్నారు. వైసీపీ వార్డు సభ్యుల కుటుంబాన్ని ఆయన ప్రస్తావిస్తూ గతంలో ఈ కుటుంబం జవహర్, స్వామిదాసులపైనే దాడులకు పాల్పడిందని ఆరోపించారు. ఇది వాస్తవమే అయినా.. తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవటానికి యంత్రాంగం ఉందని, కొలికపూడి దుందుడుకుతనం అవసరం లేదనే వాదన వినిపిస్తోంది.ఓ వైసీపీ నేత గ్రావెల్ తవ్వుతున్నాడని నానా యాగీ చేసిన ఎమ్మెల్యే ఆ తర్వాత అదే గ్రావెల్ క్వారీని ఆయన సతీమణి పేరిట తవ్వుతున్నారన్న విమర్శలు కూడా వస్తున్నాయి. వీటిపై కొలికపూడి సమాధానం, వివరణ ఇవ్వకపోవడం విమర్శలకు తావిస్తోంది. కానీ, ఈ వివాదాల్లో తన తప్పేమీ లేదని కొలికపూడి వాదిస్తున్నారు. కమిటీ ముందు కూడా అదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఆయన వాదన నిజమే అయినా.. ఆ పేరుతో నియోజకవర్గ ప్రజలను భయభ్రాంతులను గురిచేసేలా వ్యవహరించటం విమర్శల పాలవుతుంది.


# ధర్మాన, తమ్మినేనిలకు వారసుల బెంగ

శ్రీకాకుళం, జనవరి 24, రాజకీయాల్లోవారసత్వం అనేది సర్వసాధారణం అయింది. తన తరువాత తన వారసులు పొలిటికల్ గా రాణించాలని ప్రతి నాయకుడు కోరుకుంటారు. తాను యాక్టివ్ గా ఉన్నప్పుడే వారసులకు ఒక మార్గం చూపాలని ఎక్కువ మంది భావిస్తారు. ఈ ఎన్నికల్లో చాలామంది టీడీపీ సీనియర్లు పక్కకు తప్పుకున్నారు. తమ వారసులకు ఛాన్స్ ఇచ్చారు. టిడిపి ఆవిర్భావం నుంచి పనిచేసిన అశోక్ గజపతిరాజు ప్రత్యక్ష రాజకీయాలకు దూరమయ్యారు. తన బదులు కుమార్తె అదితి గజపతి రాజుకు అసెంబ్లీ టికెట్ ఇప్పించుకున్నారు. ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారు. యనమల రామకృష్ణుడు ది అదే పరిస్థితి. ఈసారి ఆయన పక్కకు తప్పుకున్నారు. కుమార్తె దివ్య కు టికెట్ ఇప్పించుకున్నారు. ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారు. అయితే దాదాపు సీనియర్లంతా ఇదే పని చేశారు. కానీ ఇప్పుడు టిడిపి నేతలు వైపు చూసి వైసిపి నేతలు బాధపడుతున్నారు. తాము అధికారంలో ఉండగానే తమ వారసులకు సరైన మార్గం చూపలేకపోయాం అన్న బాధ వారిని వెంటాడుతోంది. ముఖ్యంగా ఉత్తరాంధ్ర వైసీపీ నేతల్లో ఈ పరిస్థితి ఉంది. శ్రీకాకుళం జిల్లాకు చెందిన సీనియర్లు ధర్మాన ప్రసాదరావు, తమ్మినేని సీతారాం ఇటువంటి మనస్థాపంతోనే గడుపుతున్నారు. తాము రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉండగానే పిల్లలిద్దరిని సెట్ చేయాలని భావించారు. కానీ ఇద్దరు నేతల ప్రయత్నాలు ఫలించలేదు.అయితే ఈ ఇద్దరు నేతల సమకాలీకుడు కింజరాపు ఎర్రం నాయుడు. ఆయన అకాల మరణంతో రాజకీయాల్లోకి వచ్చారు కుమారుడు రామ్మోహన్ నాయుడు. ఇలా వచ్చాడో లేదో బుల్లెట్ లా దూసుకుపోయాడు. హ్యాట్రిక్ విజయంతో.. చిన్న వయసులోనే కేంద్రమంత్రి అయ్యాడు. అత్యున్నత పౌర విమానయాన శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించాడు. జాతీయస్థాయిలో సైతం గుర్తింపు సాధించాడు. రాజకీయంగా రాటు తేలాడు. జిల్లా పై పూర్తిస్థాయి పట్టు సాధించాడు. తమ సహచర నేత ఎర్రం నాయుడు వారసుడు అలా రాణిస్తే.. తమ వారసులు ఇంకా రాజకీయ అరంగేట్రం చేయలేకపోయారని బాధ అటు ధర్మాన ప్రసాదరావు తో పాటు తమ్మినేని సీతారాం లో ఉంది.రాజకీయ వారసుడిగా కుమారుడు రామ్ మనోహర్ నాయుడు ని ప్రమోట్ చేయాలని ధర్మాన ప్రసాదరావుఎప్పటినుంచో ఆలోచన చేస్తున్నారు. సరైన సమయంలో రంగంలోకి దించాలని చూస్తున్నారు. ఈ ఎన్నికల్లో తనకు బదులు కుమారుడు రామ్ మనోహర్ నాయుడు కు అవకాశం ఇవ్వాలని జగన్ ను కోరారు ధర్మాన ప్రసాదరావు. కానీ జగన్ అంగీకరించలేదు. ఈ ఎన్నికల్లో ఉద్యోగులు ఉపాధ్యాయులు అధికంగా ఉండే శ్రీకాకుళం అసెంబ్లీ నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థిగా మూడోసారి పోటీ చేశారు ధర్మాన. దారుణ పరాజయం చవిచూశారు. అయితే తన కుమారుడిని బరిలో దించి ఉంటే.. తొలిసారి భారీ అపజయం ఎదురయ్యేదని ఆయన బాధపడ్డారు. కుమారుడి రాజకీయ జీవితం కోసం ఆయన ప్రణాళిక వేస్తున్నారు. కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో వైసీపీలో ఉండడం ఆయనకు ఇష్టం లేదు. అలాగని ప్రత్యామ్నాయం కనిపించడం లేదు. కుమారుడి రాజకీయ భవిష్యత్తు సైతం తీర్చిదిద్దలేకపోయాను అన్న బెంగ ఆయనను వెంటాడుతోంది.మరోవైపు స్పీకర్గా ఉన్న తమ్మినేని సీతారాం మొన్నటి ఎన్నికల్లో దారుణ పరాజయం చవి చూశారు. 1983లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతో ఆ పార్టీలో చేరారు. అప్పటినుంచి 1999 వరకు ఆమదాల వలస నియోజకవర్గం నుంచి వరుసగా గెలుపొందుతూ వచ్చారు. అటు తరువాత తమ్మినేని సీతారాంకు గడ్డు పరిస్థితులు ఎదురయ్యాయి. మధ్యలో ప్రజారాజ్యం పార్టీకి వెళ్లి చేతులు కాల్చుకున్నారు. అయితే 2014లో వైసీపీ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 2019లో గెలిచి స్పీకర్ అయ్యారు. పదవిలో ఉండగానే తన కుమారుడు తమ్మినేని చిరంజీవి నాగ్ను ప్రమోట్ చేశారు. ఈ ఎన్నికల్లో ఆయనకు వైసిపి టిక్కెట్ ఇవ్వాలని అధినేత జగన్ ను కోరారు. కానీ జగన్ సమతించలేదు. మరోసారి పోటీ చేసిన తమ్మినేని కి ఘోర పరాజయం ఎదురయింది. అయితే నియోజకవర్గ వైసిపి బాధ్యతలు తన కుమారుడికి ఇవ్వాలని తమ్మినేని కోరారు. అందుకు జగన్ అంగీకరించలేదు. ద్వితీయ శ్రేణి నాయకుడిగా ఉన్న చింతాడ రవికుమార్ కు వైసీపీ ఇన్చార్జి బాధ్యతలు ఇచ్చారు జగన్. దీంతో కుమారుడు రాజకీయ భవిష్యత్తుకు దోహదపడలేకపోయాను అన్న బెంగ తమ్మినేని సీతారాంకు వెంటాడుతోంది. మొత్తానికైతే సిక్కోలులో ఇద్దరు వైసీపీ నేతల వారసుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది.

# కాళేశ్వరం ఆలయంలో అపచారం

**కరీంనగర్, జనవరి 24,ప్రజాబలం ప్రతినిధి:** తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం ముక్తేశ్వర ఆలయంలో అపచారం జరిగింది. సాధారణంగా భక్తులు గర్భగుడి వరకు వెళ్లి లోపల ఉన్న స్వామివారిని దర్శించుకుంటుంటారు. గర్భగుడిలోకి వెళ్లాలంటే ప్రత్యేక ఆచారాలు, వ్యవహారాలు ఉంటాయి. పైగా.. ఆలయంలో ఫొటోలు, వీడియోలు కూడా తీయనివ్వరు. అలాంటిది కాళేశ్వరంలోని ముక్తేశ్వర ఆలయంలో పెద్ద పెద్ద కెమెరాలతో ఏకంగా ఓ ప్రైవేటు ఆల్బమ్‌ను షూట్ చేశారు. అదికూడా గర్భగుడిలో. ఇందుకోసం.. దర్శనానికి వచ్చిన భక్తులను బయటే నిలిపేసి.. గుడి తలుపులు మూసేయటం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.ఈ ఘటనపై భక్తుల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భక్తులను ఆపేసి మరీ.. ఆలయ గర్భగుడిలో ఓ ప్రైవేటు ఆల్బమ్ చిత్రీకరిస్తుండటంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంత అపచారం జరుగుతున్నా దేవాదాయ శాఖ అధికారులు పట్టించుకోకపోవడంపై మండిపడుతున్నారు. ఆలయ పవిత్రతను అధికారులు దెబ్బతీశారంటూ తిట్టిపోస్తున్నారు. ఈ ఘటనకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.ఒకవేళ వాళ్లు తీస్తున్న ఆల్బమ్ ఆధ్యాత్మికమైనదే అయినా.. కాళేశ్వర ఆలయ ప్రాముఖ్యతను చాటిపెట్టే పాటో, డాక్యుమెంటరీనో అయినా.. భక్తులు దర్శించుకునే సమయంలో తీయటమేంటని ప్రశ్నిస్తున్నారు. భక్తుల రద్దీ లేని రోజుల్లోనో, గుడి మూసేసిన తర్వాత సాయంత్రం సమయంలోనో షూటింగ్ తీసుకోవచ్చు కదా అని రకరకాల కామెంట్లు చేస్తున్నారు. మరి.. ఈ షూటింగ్ ఆలయ అధికారుల పర్మిషన్ తీసుకుని చేస్తున్నారా.. లేదా సిబ్బంది పెత్తనంతో జరిగిందా అన్న అనుమానాలు కూడా తలెత్తుతున్నాయి. మరి ఈ ఘటనపై అధికారులు ఎలా స్పందిస్తారన్నది వేచి చూడాలి.అయితే.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వర పుణ్యక్షేత్రం.. త్రిలింగాల్లో ద్రాక్షారామం, శ్రీశైలం తర్వాత ముక్తేశ్వర ఆలయం ఒక్కటి. ఈ ఆలయంలో ఒకే వేదికపై రెండు శివలింగాలు ప్రతిష్ఠించబడి ఉండటం ప్రత్యేకత. ఒక శివలింగానికి కాళేశ్వరుడు అని, రెండో లింగానికి ముక్తేశ్వరుడు అని పేర్లు ఉన్నాయి. ఈ ఆలయానికి పిరమిడ్ ఆకారంలో శిఖరం నిర్మించబడి ఉండేది. ఈ ఆలయానికి ఉత్తరంగా మరొక చిన్న గుడి ఉండేది. అందులో అన్నపూర్ణ దేవి ప్రతిమ ఉండేది. ఇప్పటికీ ఈ ఆలయంలో గణపతి, మత్స్యావతారం, చతుర్ముఖలింగం, సూర్య, విష్ణు, నంది మొదలైన విగ్రహాలు ఉన్నాయి. విద్యానాథుడు ఈ పుణ్యక్షేత్రాన్ని త్రిలింగ దేశానికి ఒక సరిహద్దుగా కీర్తించాడు.

# కుంభమేళలో ఎందుకు స్నానం చేయాలి



ప్రతి పన్నెండేళ్లకు ఒకసారి మన భారత దేశంలో కుంభమేళా జరుగుతుంది. ఉత్తరాఖండ్ హరిద్వార్‌లో గంగా మధ్యప్రదేశ్ ఉజ్జయినీలో సిప్రా మహారాష్ట్ర నాసిక్‌లో గోదావరి ఉత్తరప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో గంగా, యమునల సంగమంలో కుంభమేళా జరుగుతుంది. ఈ నాలుగు ప్రదేశాల్లో లక్షల జనం అక్కడి నదుల్లో స్నానాలు చేస్తుంటారు. తమ పాపాలు కడిగివేయబడతాయనీ, తమకు స్వర్గద్వారాలు తెరుచుకుంటాయనీ, భవిష్యత్తులో తమకు, తమ కుటుంబానికీ అంతా మంచే జరుగుతుందనీ ఆశపడుతుంటారు. ఆశ పడడంలో తప్పు లేదు గాని మంచి జరుగుతుందన్న దానికి ఆధారాలు లేవు. కుంభమేళా శతాబ్దాలుగా కొనసాగుతున్నా ఆధారాలు మాత్రం ఇప్పటికీ కనిపించడం లేదు ఈ కుంభమేళాకు మూలాలు ఎక్కడ? అది ఎలా ప్రారంభమైంది? కాలక్రమంలో మార్పులు చేర్పులతో, వక్రీకరణలతో అంధ విశ్వాసాలకు ఎలా ఆలవాలమైందీ? తెలుసుకోవాలంటే సాధారణ శకం ఏడవ శతాబ్దంలోకి వెళ్లాలి. ఆ కాలంలో ఉత్తర భారత దేశాన్ని ఏక రాజ్యాధికారంలోకి తెచ్చిన చక్రవర్తి హర్షుడి గూర్చి తెలుసుకోవాలి. ఆయన "దాన వీరుడు"గా ఎలా గుర్తింపు తెచ్చుకున్నాడో.. తెలుసుకోవాలి! చక్రవర్తి హర్షుడి పేరు మనకు కొత్తేమీ కాదు. చరిత్ర పాఠాల్లో చదువుకున్నదే !సాధారణ శకం 590 647 మధ్య జీవించినవాడు. 606 నుండి 647 వరకు పరిపాలించినవాడు. ఒకవైపు యుద్ధాలు చేస్తూ సామ్రాజ్యాన్ని విస్తరించడంలోను, ప్రజలను శాంతియుతంగా పరిపాలించడంలోనూ ఆయన తనకు తానే సాటి అని అనిపించుకున్నవాడు. కుంభమేళా ఈ బౌద్ధ చక్రవర్తి హర్షుడు రూపొందించుకున్న సంప్రదాయం.హర్షుడికి 'శిలాదిత్య' అనే బిరుదు ఉండేది. ఏడవ శతాబ్దంలో భారతదేశంలో పర్యటించిన చీనీ యాత్రికుడు హ్యూన్‌త్సాంగ్ రచనల్లో విషయాలు స్పష్టంగా ఉన్నాయి. ఆయన రచనకు తర్వాత కాలంలో హిందీ అనువాదం కూడా అందుబాటులో కొచ్చింది. అందువల్ల ఏమాత్రం అనుమానం లేకుండా, మనం ఈ విషయాన్ని అర్థం చేసుకోవచ్చు. హర్షుడికి యుద్ధ వీరుడిగా ఎంత పేరుందో దాన వీరుడిగా అంతకన్నా ఎక్కువ పేరుంది. దయార్ద్ర హృదయుడు కాబట్టే, ప్రజలు ఆయనను కోరుకుని రాజును చేశారు. తమ ప్రియ బాంధవుడిగా భావించారు. ఆ రోజుల్లో ఆయన చేపట్టిన దానధర్మాలను ఇప్పుడు మనం చేస్తున్న కుంభమేళాకు కొంత సంబంధముంది. ఇప్పుడు మనం చూస్తున్నది వైదిక ధర్మప్రబోధకులు తయారు చేసిన మేళా! హర్షుడు ప్రారంభించినప్పుడు దాని ఉద్దేశం వేరు. హర్షుడి రాజధాని కనౌజ్ (ఉత్తరప్రదేశ్). ఆయన త్రివేణి సంగమానికి వెళ్లి, అక్కడి నుండి అందరికీ దానాలు చేసేవాడు. ఆయన ఇచ్చే దానాలు స్వీకరించాలని జనం దూరదూర ప్రాంతాల నుండి తరలివచ్చేవారు. ఆ ప్రదేశాన్ని 'మహాదానభూమి' అని అనేవారు. మొదటి రోజు ఆయన బుద్ధుడి విగ్రహాన్ని కడిగి వైభవోపేతంగా పూలతో అలంకరించేవాడు. మొదటి రోజు ఆయన బుద్ధుడి విగ్రహాన్ని కడిగి వైభవోపేతంగా పూలతో అలంకరించేవాడు. తరువాత స్థానికంగా ఉన్న భిక్షులను, మేధావులను, పండితులను గౌరవించి వారికి కానుకలు ఇచ్చి సాగనంపేవాడు. నలంద, తక్షశిల విశ్వవిద్యాలయ అధ్యాపకుల్ని సత్కరించి కానుకలిచ్చేవాడు. ఆ తర్వాత ఇతర మతాలు పాటించేవారిని కూడా పిలిచి, మర్యాద పూర్వకంగా కానుకలు సమర్పించేవాడు. తరువాత వరుసలో విధవరాండ్రు, దుఃఖితులు, దరిద్రులు, రోగులు, అంగవైకల్యం ఉన్నవారు. ప్రార్థనా స్థలాల్లో పని చేసే మహంతులు, పాండాలు, పూజారుల వంటి వారికందరికీ వరుసగా దానాలు చేసేవాడు. తన చేతి వేళ్లకు ఉన్న ఉంగరాలు, మెడలోని రత్నాల హారాలు మొదలైన వాటిని కూడా దానం చేసేవాడు.ప్రజాధనం ప్రజలకు చేరిందంటే అంతకన్నా సార్థకత ఏముంది?" అని ప్రశాంతంగా ఊపిరి పీల్చుకునేవాడు. ఇలాంటి విషయాలన్నీ హ్యూన్‌త్సాంగ్ నోట్స్ వల్ల తెలుస్తున్నాయి. హర్షచక్రవర్తి దానగుణం ఏ స్థాయిలో ఉండేదో తెలుసుకోవడానికి ప్రచారంలో ఉన్న ఒక కథను పరిశీలిద్దాం ఒకసారి ఆయన త్రివేణి సంగమం చేరుకుని మహాదాన భూమి నుండి దానాలు చేశాడు. వంటి మీద ఆభరణాలు, చేతి ఉంగరాలు పైన ఉన్న వస్త్రాలు అన్నీ దానం చేశాడు. మొలకు ధోవతి తప్ప ఏమీ మిగలలేదు. అప్పుడు ఒకడు వచ్చి 'రాజా' అని చేయి చాపాడు. అప్పుడు ఇక ఏం చేయాలో తోచక, హర్షుడు పక్కన ఉన్న మహిళను అభ్యర్థించి ఓ కండువా తీసుకున్నాడు. ఆ కండువా తను చుట్టుకుని తన విలువైన ధోవతిని ఆ చేయి చాపి నిలుచున్నవాడికి అందించాడు.ఒంటి మీద ఉన్న గుడ్డలతో సహా ఆయన ప్రజలకు దానం చేసే వాడని ఆ కథ చెపుతుంది. దాని ఆధారంగా వైదిక ప్రబోధకులు నగ్న సన్యాసుల్ని, నాగ బాబాల్ని, అఘోరాల్ని కుంభమేళాలో చేర్చారు. ఉన్నదంతా ప్రజలకు, సమాజానికి దానమివ్వాలని శిలాదిత్య హర్షచక్రవర్తి చెపితే, దాన్ని కుంభమేళాగా మార్చి నీటిలో మునిగితే చాలు సర్వపాపహరణ జరుగుతుందని ఊదరగొట్టారు. హర్షుడు ప్రారంభించిన ఆ సంప్రదాయం ఆయన తర్వాత కూడా కొంత కాలం కొనసాగింది. జమీందారులు, ధనవంతులు, కొందరు ఆ మహాదాన భూమికి వచ్చి, నదీ స్నానాలు చేసి తమ దగ్గరున్న ధనం, బంగారం దానం చేసి వెళ్లేవారు. కాలక్రమంలో దానాలు ఆగిపోయి ఉట్టి స్నానాలు మిగిలాయిప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలకు మహా కుంభమేళా అనేది జీవితంలో ఒక్కసారి చూసే కార్యక్రమం. 2025 మహా కుంభమేళా 144 ఏళ్లకు వచ్చేది. పూర్ణ, అర్ధ కుంభానికి భిన్నంగా మహా కుంభమేళా ఉంటుంది. ఇది ప్రత్యేకమైనది. శక్తితో నింపుతుంది. లక్షలాదిమంది భక్తులు, సాధువులు, సన్యాసులు ప్రయాగ్ రాజ్ లో మహాకుంభమేళలో స్నానాల చేస్తారు.ఈ కుంభమేళాలో ప్రత్యేకంగా నిలిచే అఖారాల గురించి తప్పక ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలి. భారతదేశంలో ఆక్రమదారులు, దోపిడిదారులకు వ్యతిరేకంగా పోరాడినప్పుడు అఖారాలు, సాధువులు హిందూ విశ్వాసాన్ని రక్షించడానికి వారి దంతాలు, గోర్లతో పోరాడారని చెప్తారు. మహా కుంభమేళలో కనపడే ఆరు అత్యంత, ప్రసిద్ధ అఖారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.వీళ్ళు చాలా ప్రసిద్ధి చెందిన పురాతమైన అఖారాలు. వీళ్ళు శైవ సంప్రదాయానికి చెందిన వారు. శివుడుని రక్షకుడిగా, పరిరక్షకుడిగా ఆరాధిస్తారు. నాగ సాధువులకు ప్రసిద్ధి చెందారు. ఒంటిపై బూడిదను పూసుకుంటారు. కొన్నిసార్లు శరీరంపై ఒక్క వస్త్రం తప్ప ఇంకేమీ ఉండదు.అఖారా సాధువులు ఆధ్యాత్మిక మేధోజ్ఞానోదయం పై దృష్టి పెడతారు. ఆధ్యాత్మికత, అభ్యాసం, సామాజిక కారణాలు ఇంకా ఎన్నో వాటిల్లో నిష్ణాతులైన సాధువులని వీళ్ళు తీసుకు వస్తారు. సన్యాసం గురించే కాదు జ్ఞానం, గ్రంధాల అధ్యయనం, బోధన గురించి కూడా వీరు చెప్తారు.ధ్యానం, యోగా, స్వీయ క్రమశిక్షణకు సంబంధించినది ఆధ్యాత్మిక అభ్యాసాల ద్వారా ఆత్మ అంతర్గత ప్రయాణం పై దృష్టి పెడతారు. వీరి సమూహం ఆదిశంకరాచార్యులచే నిర్వహించబడిందని.. కపిల మహామునిచే స్థాపించబడిందని చెప్తారు.కూడా శైవ సంప్రదాయాన్ని పాటిస్తారు. మహా కుంభ సమయంలో అఖారా సాధువులు ఆచారాలు, ఊరేగింపుల్లో పాల్గొంటారు. వినయం, భక్తితో వీరు జీవిస్తారు.విష్ణువుని ఆరాధిస్తారు. నిర్మోహి అఖారా సన్యాసులు శ్రీరాముని పట్ల భక్తికి ప్రసిద్ధి చెందారు. రామాయణ బోధనలతో జీవిస్తారు. భారతదేశంలో రామ మందిర ఉద్యమంలో కూడా భాగం అయ్యారు.నాథ్ సంప్రదాయంలో ఒక భాగం. శైవమతం, యోగా, తంత్ర సంప్రదాయాలను నమ్ముతారు. యోగి అయిన గురు గోరఖ్నాథ్ వంశానికి చెందిన వారు. యోగా, సన్యాసి అభ్యసల పట్ల అంకితభావానికి వీరు ప్రసిద్ధి చెందారు.

# వివాహ బంధానికి సెహ్వాగ్..

ముంబై, జనవరి24, (న్యూస్ పల్స్)భారత క్రికెట్ దిగ్గజం వీరేంద్ర సెహ్వాగ్, ఆయన భార్య ఆర్తి అహ్లావత్ 20 ఏళ్ల వివాహ బంధం తర్వాత విడిపోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. 2004లో వివాహం చేసుకున్న ఈ జంట ఇన్‌స్టాగ్రామ్‌లో ఒకరినొకరు అన్‌ఫాలో చేసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో వారు త్వరలో విడాకులు తీసుకోబోతున్నట్లు ఊహాగానాలు చెలరేగాయి.సెహ్వాగ్, ఆర్తి చాలా నెలలుగా విడిగా నివసిస్తున్నారని, విడాకులు తీసుకోబోతున్నారని సమాచారం. దూకుడు బ్యాటింగ్ శైలికి పేరుగాంచిన వీరేంద్ర, ఆర్తి దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ దంపతులకు 2007లో ఆర్యవీర్, 2010లో వేదాంత్ జన్మించారు. 20 ఏళ్లుగా అన్యూనంగా కలిసి ఉన్న సెహ్వాగ్ ఆర్తి ఇటీవల పలు పరిణామాలతో వారి మధ్య దూరం పెరుగినట్లు టాక్.దీపావళి వేడుకల సందర్భంగా వీరేంద్ర తన కుమారులు, తన తల్లితో కలిసి దిగిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేశాడు. అయితే, ఆ పోస్ట్‌లో భార్య ఆర్తి గురించి ఎక్కడా ప్రస్తావించలేదు. అలాగే, ఆమె పోస్ట్‌లో భార్య ఆర్తి ఫోటోలను షేర్ చేయలేదు వీరు. ఇలాంటి పలు చర్యలు వారి విడిపోయే ఊహాగానాలకు మరింత బలం చేకూర్చింది.కాగా, రెండు వారాల క్రితం, వీరేంద్ర పాలక్కాడ్‌లోని విశ్వ నాగయక్షి ఆలయాన్ని సందర్శించి, ఆ ట్రిప్ ఫోటోలను తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేశాడు వీరేంద్ర సెహ్వాగ్. అయితే, ఆ పోస్ట్‌లో ఆర్తి గురించి ఎక్కడా ప్రస్తావించలేదు. అది వారి సంబంధంలో మనస్పర్థలు ఉన్నట్లు మరింతగా సూచిస్తోంది.అయితే, భార్య ఆర్తితో విడిపోవడంపై క్రికెట్ దిగ్గజం సెహ్వాగ్ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు. కానీ, ఈ జంట బహిరంగంగానే దూరంగా మెలగడం అటు క్రికెట్ వర్గాలు, ఇటు వారి అభిమానుల మధ్య చర్చనీయాంశంగా మారింది.ఇదిలా ఉంటే, న్యూ ఢిల్లీకి చెందిన ఆర్తి అహ్లావత్ ఎక్కువగా సోషల్ మీడియాకు దూరంగా ఉంటారు. పెద్దగా ప్రజల అటెన్షన్ కోరుకోరు. డిసెంబర్ 16, 1980న జన్మించిన ఆర్తి అహ్లావత్ లేడీ ఇర్విన్ సెకండరీ స్కూల్, భారతీయ విద్యా భవన్‌లో చదువుకున్నారు. ఆ తర్వాత ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని మైత్రేయి కళాశాలలో కంప్యూటర్ సైన్స్‌లో డిప్లొమా పూర్తి చేశారు.ఈ జంట ప్రేమకథ 2000 సంవత్సరం ప్రారంభంలో మొదలైంది. 2004లో అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ నివాసంలో సెహ్వాగ్, ఆర్తి వివాహం ఘనంగా జరిగింది. 20 సంవత్సరాలుగా, వీరు అన్యూన్యమైన జంటగా కనిపించారు. వీరేంద్ర క్రికెట్ కమిట్‌మెంట్‌లు, వారి కుటుంబ జీవితాన్ని సమతుల్యం చేసుకున్నారు. అయితే, వారి సంబంధం కొంతకాలంగా ఇబ్బందుల్లో ఉందని, దీనివల్ల విడిపోవాలని నిర్ణయించుకున్నారని సమాచారం. వీరేంద్ర 2015లో అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి నేషనల్ యాంటీ–డోపింగ్ ఏజెన్సీకి చెందిన యాంటీ–డోపింగ్ అప్పీల్ ప్యానెల్ సభ్యుడిగా వంటి వివిధ పాత్రలలో పనిచేస్తున్నారు. ఎక్కువగా ప్రైవేట్‌గా ఉన్న సెహ్వాగ్ వ్యక్తిగత జీవితం ఇప్పుడు ఈ పరిణామాల నేపథ్యంలో హాట్ టాపిక్‌గా మారింది. కాగా, వీరేంద్ర, ఆర్తి ఇద్దరూ అధికారిక ప్రకటన చేయనప్పటికీ వారు విడిపోవడానికి సంకేతాలు మరింత స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# అమెరికా ఆస్పత్రుల ముందే మహిళలు క్యూ

న్యూయార్క్, జనవరి 24, అమెరికా పౌరసత్వం లేని వారికి కూడా అమెరికా భూభాగంలో జన్మిస్తే లభించే పౌరసత్వాన్ని రద్దు చేయాలని ట్రంప్ నిర్ణయించడంతో ప్రవాస భారతీయుల్లో టెన్షన్ మొదలైంది. జనవరి 20న ట్రంప్ జారీ చేసిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ఫిబ్రవరి 20 నుంచి అమల్లోకి రానుండటంతో ప్రవాసులు ఆందోళన చెందుతున్నారు. నెల రోజుల్లోగా ఆదేశాల అమలుకు చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కనడటంతో ఫిబ్రవరి 20 నుంచి ఎగ్జిక్యూటివ్ ఆదేశాలు అమల్లోకి వస్తాయనే ఆదుర్దా శాశ్వత నివాస హక్కులు ప్రవాస భారతీయుల్లో నెలకొంది. ఈ క్రమంలో ప్రవాసాంధ్రులు, భారతీయ సంతతికి చెందిన వారు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్ అమల్లోకి వచ్చేలోగా ప్రసవాల కోసం వైద్యుల్ని సంప్రదిస్తున్నట్టు ప్రముఖ ఆంగ్ల దినపత్రి టైమ్స్ ఆఫ్ ఇండియా కథనంపేర్కొంది. అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే డొనాల్డ్ ట్రంప్ ఆ దేశ పౌరసత్వం విషయంలో కీలక ఉత్తర్వులు జారీ చేశారు. అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన వెంటనే పలు కీలక నిర్ణయాలపై ట్రంప్ సంతకాలు చేశారు. మాజీ అధ్యక్షుడు జో బైడాన్ నిర్ణయాలను రద్దు చేశారు. ట్రంప్ నిర్ణయాల్లో యూఎస్ పౌరసత్వంపై కఠిన ఆంక్షలు విధించారు. అమెరికా పౌరసత్వ జారీ చేయడానికి ఉన్న విధివిధానాల్లో కూడా మార్పులు చేస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై ట్రంప్ సంతకాలు చేశారు. తాజా నిర్ణయంతో ఇకపై అమెరికా పౌరసత్వం లభించడం సంక్లిష్టం కానుంది. అమెరికాలో శాశ్వతంగా స్థిరపడటం కఠినం కానుంది. తాజా నిర్ణయం ప్రకారం అమెరికాలో జన్మించే వారి తల్లిదండ్రులకు చట్టబద్ధమైన పౌరసత్వం లేకపోతే ఆ సంతానానికి కూడా పౌరసత్వం లభించదు. ఈ నిర్ణయంతో లక్షలాది మంది ప్రవాస భారతీయులపై ఎఫెక్ట్ చూపనుంది. నల్లజాతి పౌరులకు అమెరికా పౌరసత్వం కల్పించే విషయంలో చేసిన చట్ట సవరణను తప్పుగా అన్వయించుకున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో ఎక్కడ జన్మించినా వారంతా అమెరికా పౌరులుగా గుర్తిస్తూ అమెరికా రాజ్యాంగంలో 14వ సవరణలో పేర్కొన్నారు. 1857లొ ఆఫ్రికా దేశాల నుంచి వచ్చిన వారికి పౌరసత్వాన్ని కల్పించే విషయంలో అమెరికా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ఈ సవరణ చేపట్టారు. పద్నాలుగవ రాజ్యాంగ సవరణలో అమెరికాలో జన్మించిన ప్రతి ఒక్కరికీ పుట్టుకతోనే పౌరసత్వం విస్తరించేలా అర్థాన్నిచ్చేలా లేదని తాజా నిర్ణయంలో పేర్కొన్నారు. పద్నాలుగవ సవరణలో "అమెరికా పరిధికి లోబడి లేకుండా" అమెరికాలో జన్మించిన వ్యక్తులను పుట్టుకతోనే అమెరికా పౌరసత్వం నుండి మినహాయించినట్టు పేర్కొన్నారు. ఈ నిర్ణయం ప్రకారం "అమెరికాలో జన్మించిన వారు, దాని పరిధికి లోబడి ఉండే వ్యక్తులకు జన్మించినప్పుడు మాత్రమే అక్కడే పుట్టే వారికి అమెరికా జాతీయత లభిస్తుంది. పద్నాలుగవ రాజ్యాంగ సవరణను తప్పుగా అన్వయించుకున్నట్టు తాజా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇకపై అమెరికాలో జన్మించినా, అమెరికా పరిధికి లోబడి లేని వ్యక్తులు, వర్గాలు, జాతీయులకు అమెరికాలో జన్మించిన సంతానానికి ఇకపై స్వయంచాలకంగా పౌరసత్వం లభించదు. గతంలో అమెరికాలో పుట్టిన వారికి వారి తల్లిదండ్రులతో సంబంధం లేకుండా పౌరసత్వం లభించేది. పౌరసత్వం కోసమే అమెరికా వెళ్లి పిల్లల్ని కన్న వారి ఉదంతాలు కూడా ఉన్నాయి. అమెరికా జాతీయులకే అవకాశాలు పేరుతో ఎన్నికల్లో ట్రంప్ విస్తృత ప్రచారం చేశారు. దానికి అనుగుణంగా తాజా నిర్ణయం తీసుకున్నారు. అమెరికాలో జన్మించిన వారి తల్లి చట్టబద్ధంగా నివాసం ఉంటున్నా, శాశ్వత నివాసం లేకపోయినా పిల్లలకు పౌరసత్వం లభించదు. అమెరికాలో జన్మించిన పిల్లల తల్లి అక్రమంగా నివసిస్తున్నా, తండ్రి అమెరికా పౌరుడు కాకపోయినా ఆ సంతానానికి పౌరసత్వం దక్కదు. శిశువు తల్లి అమెరికాలో చట్టబద్ధంగా ఉంటున్నా, టూరిస్ట్, స్టూడెంట్, వర్క్ పర్మిట్ ఉంటూ అమెరికా పౌరుడు కాని తండ్రికి జన్మించినా వారికి పౌరసత్వం దక్కదు. తా?జా నిర్ణయం ప్రకారం ఇకపై ఇలాంటి వారికి అమెరికా పౌరసత్వ ధృవీకరణలు మంజూరు చేయకూడదని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇకపై అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో ఇకపై పౌరసత్వ ధృవీకరణ పత్రాలను జారీ చేయకూడదని తాజా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తాజా ఉత్తర్వులపై 30రోజుల్లోగా సంబంధిత శాఖలు ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఉత్తర్వుల్లో తల్లిదండ్రులకు సంబంధించిన నిర్వచనాలను కూడా స్పష్టం చేశారు.

/అమెరికా అధ్యక్షుడి తాజా నిర్ణయంతో చిక్కులు తప్పవని భావిస్తున్న వారు ఈ లోపే తమ పిల్లలకు పౌరసత్వం కోసం ముందస్తు ప్రసవాలకు రెడీ అవుతున్నారు. ఫిబ్రవరి 20 నుంచి అమల్లోకి వస్తాయనే ఉద్దేశంతో ఈ లోపు నెలలు నిండకుండానే ప్రసవించేందుకు వైద్యుల్ని సంప్రదిస్తున్నారు. మార్చిలో డెలివరీ జరగాల్సి ఉన్న వారిలో కొందరు ఈలోపు బిడ్డల్ని ప్రసవించేందుకు సిజేరియన్లకు సిద్ధపడుతున్నట్టు కథనాలు వెలువడ్డాయి. అమెరికాలో స్థిరపడిన భారతీయ గైనకాలజిస్ట్‌ను ఉటంకిస్తూ వెలువడిన కథనంలో ట్రంప్ ఉత్తర్వుల నేపథ్యలో సిజేరియన్ సర్జరీ కోసం ప్రవాసాంధ్రులు సంప్రదిస్తున్నట్టు పేర్కొన్నారు. ఫిబ్రవరి 19 లోపె అమెరికాలో పుట్టే వారికి అమెరికా బర్త్ రైట్ హక్కులు లభిస్తాయనే యోచనతో ముందస్తు డెలివరీలకు రెడీ అవుతున్నారు. ఫిబ్రవరి 20 తర్వాత డెలివరీ అవకాశాలు ఉన్నభారతీయ దంపతులు చాలా మంది అక్కడున్న ఇండియన్-అమెరికన్ వైద్యులను ముందస్తు సర్జరీల కోసం సంప్రదిస్తున్నట్లు ఆంగ్ల పత్రిక కథనంలో పేర్కొందిఇలా ముందస్తు సర్జరీల కోసం ఆస్పత్రులకు వెళుతున్న వారిలో చాలా మంది హెచ్-1బీ, ఎల్1 వీసాలపై అమెరికాకు వచ్చి నవారు, గ్రీన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న వారు ఉంటున్నారు. అమెరికాలో పుట్టిన వారికి పుట్టుకతోనే పౌరసత్వం లభిస్తే, వారి తల్లిదండ్రులకు ఆ పిల్లలకు 21 ఏళ్లు నిండిన తర్వాత శాశ్వత నివాస హక్కులు దక్కుతాయి. ఈ క్రమంలో ఏళ్ల తరబడి అమెరికాలో ఉంటూ అక్కడే శాశ్వతంగా స్థిరపడాలని భావిస్తున్న లక్షలాది భారతీయులు ఆందోళనకు గురవుతున్నారు. ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ వెలువడిన తర్వాత పెద్దసంఖ్యలో భారతీయ దంపతులు సిజేరియన్ సర్జరీల కోసం ఆస్పత్రులకు వస్తున్నట్టు న్యూజెర్సీకి చెందిన గైనకాలజిస్టు డాక్టర్ రమ వివరించినట్టు పేర్కొన్నారుఏడో నెల గర్భంతో మహిళ తన భర్తతో సహా వచ్చి నెలలు నిండకముందే ఆపరేషన్ ద్వారా బిడ్డను కనడానికి సిద్ధపడినట్టు వైద్యురాలు వివరించారు. పౌర సత్వం కోసం నెలలు నిండకముందే సిజేరియన్ చేస్తే అలా పుట్టే పిల్లలకు ఆరోగ్య సమస్యలు వస్తాయని, తక్కువ బరువు, ఊపిరితిత్తులు అభివృద్ధి చెందకపోవడం వంటి సమస్యలు వస్తాయని వివరిస్తున్నట్టు మరో వైద్యురాలిని ఉటంకించారు. పెద్ద సంఖ్యలో ప్రవాస భారతీయులు ముందస్తు డెలివరీల కోసం ఆదుర్దా పడుతున్నారని వైద్యులు పేర్కొన్నారు

# తెలంగాణలో పెట్టుబడులు...మరి ఏపీ సంగతేంటో...

**హైదరాబాద్, జనవరి 24ప్రజాబలం ప్రతినిధి:** 16 ప్రముఖ సంస్థలు.. 1,64, 050 కోట్ల పెట్టుబడులు..(1.79 లక్షల కోట్లు అని కాంగ్రెస్ చెబుతోంది) 47,550 ఉద్యోగాలు.. పరోక్షంగా అంతకుమించి.. తెలంగాణ రైజింగ్ అనే నినాదాన్ని నిజం చేసి చూపించాం.. పెట్టుబడులకు గమ్యస్థానంగా హైదరాబాదును నెలకొల్పాం.. కాంగ్రెస్ సోషల్ మీడియా గురువారం ఉదయం నుంచి ఇవే లెక్కలు చెబుతోంది. సన్ పెట్రో కెమికల్స్ అనే సంస్థ 45,500 కోట్ల పెట్టుబడులు పెట్టడానికి సిద్ధమైంది. ఈ కంపెనీ భారీపంప్డ్ స్టోరేజీ విభాగంలో కార్యకలాపాలు సాగిస్తుంది. జల విద్యుత్తు, సోలార్ విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయనుంది. నాగర్ కర్నూల్, మంచిర్యాల, ములుగు జిల్లాల్లో ప్లాంట్లు ఏర్పాటు చేయనుంది.. 3400 మెగా వాట్ల పంప్డ్ స్టోరేజ్ హైడ్రో విద్యుత్ ను ఉత్పత్తి చేస్తుంది. 5,440 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ను ఉత్పత్తి చేస్తుంది. అమెజాన్ కంపెనీ వెబ్ సర్వీసెస్ విభాగంలో పెట్టుబడులు పెట్టనుంది. ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ సర్వీసెస్ డేటా సెంటర్ విభాగంలో 60 వేల కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. కంట్రోల్ ఎస్ అనే సంస్థ అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటు చేయనుంది. 400 మెగాబట్ల సామర్థ్యంతో డాటా సెంటర్ నిర్మించనుంది. ఇందులో భాగంగా 10 వేల కోట్లు పెట్టుబడి పెడుతుంది. దీని ద్వారా 3,600 మందికి ఉపాధి లభిస్తుంది.

ఏిచి సంస్థ మానవ రహిత ఏరియల్ సిస్టం తయారీ యూనిట్ నెలకొల్పనుంది. రక్షణ రంగంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఉత్పత్తులను తయారుచేస్తుంది.. ఈ ప్రాజెక్టు తెలంగాణ అభివృద్ధిలో కీ రోల్ ప్లే చేస్తుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఈ కంపెనీ 800 కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. 200 మందికి ఉద్యోగాలు అందిస్తుంది. స్కై రూట్ ఏరో స్పేస్ అనే సంస్థ తెలంగాణలో ఇంటిగ్రేటెడ్ ప్రైవేట్ రాకెట్ లను తయారు చేయనుంది. ఇంటిగ్రేషన్, టెస్టింగ్ యూనిట్ కోసం 500 కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. మేఘా(కంపెనీ మూడు కీలక ఒప్పందాలు కుదుర్చుకుంది. 2,160 మెగా వాట్ల పంప్డ్ స్టోరేజ్ ఇంధన ఉత్పత్తి ప్రాజెక్టును నిర్మించనుంది. అనంతగిరిలో వరల్డ్ క్లాసు లగ్జరీ వెల్నెస్ రిసార్టును నిర్మించనుంది 15వేల కోట్ల పెట్టుబడులను పెట్టడం ద్వారా 5,250 మందికి ఉపాధి కల్పిస్తుంది. ఊఅఒ కంపెనీ హైటెక్ సిటీలో 3.20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో కొత్త క్యాంపస్ ఏర్పాటు చేయనుంది. దీనిద్వారా 5000 మందికి ఉపాధి లభిస్తుంది. విప్రో కంపెనీ గోపనపల్లి క్యాంపస్ లో కొత్త ఐటీ సెంటర్ ఏర్పాటు చేస్తుంది. దీని ద్వారా 5,000 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. ఇన్ఫోసిస్ పోచారంలో క్యాంపస్ ను విస్తరించనుంది. 750 కోట్లు పెట్టుబడులు పెడుతుంది. దీని ద్వారా 17,000 మందికి ఉద్యోగాలు కల్పిస్తుందికామారెడ్డి జిల్లాలో యూనిలీవర్ కంపెనీ పామాయిల్ ఫ్యాక్టరీ రిఫైనింగ్ యూనిట్ ను ఏర్పాటు చేస్తుంది. బాటిల్ క్యాప్ లను ఉత్పత్తి చేస్తుంది. ఈ కొత్త తయారీ యూనిట్ ద్వారా 1000 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్.. ఈ కంపెనీ హైదరాబాదులో అత్యధిక డేటా సెంటర్లను ఏర్పాటు చేస్తుంది. మూడువేల మెగా వాట్ల సామర్థ్యంతో ఈ డేటా సెంటర్ ను నిర్మిస్తుంది. 15వేల కోట్లను దశలవారీగా పెట్టుబడులుగా పెడుతుంది.. వేలాది మందికి ఈ కంపెనీ ఉద్యోగాలు ఇస్తుంది. ఉర్సా క్లస్టర్స్: ఈ కంపెనీ అమెరికన్ చెందింది. ఇది అత్యాధునిక ఆర్టిఫిషియల్ డేటా సెంటర్ హబ్ ను ఏర్పాటు చేయనుంది. 5000 కోట్లను పెట్టుబడులుగా పెడుతుంది..బ్లాక్ స్టోన్: ఈ కంపెనీ ప్రపంచ అగ్రగామి సంస్థగా ఉంది.. ఇది 150 మెగా వాట్ల డేటా సెంటర్ ను ఏర్పాటు చేయనుంది..4,500 కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. ఈ కంపెనీ వేలాది మందికి ఉపాధి కల్పిస్తుందిఅక్షత్ గ్రీన్ టెక్: ఈ కంపెనీ అత్యధిక సోలార్ సెల్స్, మాడ్యూల్స్ తయారు చేస్తుంది. దీనికోసం 7000 కోట్లను పెట్టుబడులుగా పెడుతోంది.

ఎక్లాట్ హెల్త్ సొల్యూషన్స్: ఈ కంపెనీ ఆరోగ్య సంరక్షణలో పేరుపొందింది.. ఇది 800 మందికి ఉద్యోగాలు అందించేలాగా హైదరాబాదులో కొత్త కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తోంది. సుహానా మసాలా: సంగారెడ్డిలో ప్రస్తుతం సుహాన ప్లాంట్ ఉంది. దీని పక్కనే ఎక్స్ లెన్స్ సెంటర్ ను ఏర్పాటు చేయనుంది.

మరీ ఏపీలో..

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, ఐటీ కార్యదర్శి జయేష్ రంజన్ వెళ్లినట్టుగానే.. చంద్రబాబు, నారా లోకేష్, ఇతర అధికారులు దావోస్ వెళ్లారు. ఆంధ్రప్రదేశ్ గ్రీన్ కో కంపెనీతో ఒప్పందం మినహా.. మిగతా కంపెనీలతో ఎం ఓ యు లు, పెట్టుబడులు కుదుర్చుకున్నట్టు కనిపిస్తోంది. ఒకవేళ ఈ ప్రశ్నను గనుక టిడిపి లేదా దాని అనుకూల మీడియాను వేస్తే.. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులు కేవలం కనెక్టింగ్ ప్లాట్ ఫారం లాగానే ఉపయోగపడతాయి. అంతే తప్ప అక్కడే అన్ని కుదిరిపోవాలని లేదు. గతంలో మాత్రం దావోస్ విజయాలంటూ టిడిపి అనుకూల మీడియా ఊదరగొట్టింది. మరి ఇప్పుడు పెట్టుబడులు రాకపోవడానికి జగన్ నీచ విధానాలు.. నికృష్ట పరిపాలనే కారణమని ఆ్రెడీ మొదలుపెట్టారు. లోకేష్ ఆ్రెడీ అదే తిరుగా మాట్లాడుతున్నాడు. అధికారంలోకి జగన్ మరోసారి రాదని చెబితే తప్ప కార్పొరేటర్లు పెట్టుబడులు పెట్టరని అంటున్నాడు.. కనీసం ప్రచారం కోసమేనా చంద్రబాబు నాలుగు కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని చెబితే మీడియా ఎలాగూ డబ్బాలు కొడుతుంది కదా..తెలంగాణ ను కెసిఆర్ మస్తు అభివృద్ధి చేశాడు.. అందువల్లే ఈ స్థాయిలో పెట్టుబడులు వస్తున్నాయి. కోట్లకు కోట్లను కార్పొరేటర్లు కుమ్మరిస్తున్నారని గులాబీ నాయకులు.. గులాబీ అనుకూల మీడియా ఇంకా ప్రచారం మొదలుపెట్టలేదనుకుంటా..

# వరిలో నల్గొండ టాప్...

**నల్గొండ, జనవరి 24ప్రజాబలం ప్రతినిధి:** ఉమ్మడి నల్గొండ జిల్లాలో యాసంగి సాగు జోరందుకున్నది. రాష్ట్రంలోనే అత్యధికంగా వరి సాగు జిల్లాలోనే చేస్తున్నారు. ఆరు తడి పంటల వైపు రైతులు ఆసక్తి చూపించడం లేదు. ప్రస్తుతం నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి జిల్లాలో వరి నారు దశలో ఉండగా మరో వారం రోజుల్లో నాట్లు పూర్తి కానున్నాయి. యాసంగిలో గతంలో అన్ని రకాలు పంటలు సాగు చేసిన రైతులు ఇప్పుడు వరి పంటనే ఎక్కువగా సాగు చేస్తున్నారు. కొనుగోలు సమయాల్లో కొంత ఇబ్బందులు ఎదురైనా వరి సాగువైపే మొగ్గు చూపుతున్నారు. గడిచిన సీజన్ల మాదిరిగా ఈసారి కూడా వరి వైపే రైతులు మొగ్గు చూపుతారని అగ్రికల్చర్ ఆఫీసర్లు అంచనా వేశారు. సూర్యాపేట జిల్లాలో 4,15,759 ఎకరా ల్లో పంట లు వేయగా.. వీటిలో 4.15లక్షల ఎకరాల్లో వరి సాగు అవుతుంది. మరో 759 ఎకరాల్లో ఆరు తడి పంటలను సాగు చేస్తున్నారు. ఆరు తడి పంటల్లో అత్యధికంగా పల్లి 350 ఎకరాలలో సాగవుతోంది. మొక్కజొన్న 260ఎక రాలు, జొన్నలు 65ఎకరాలు పెసర కేవలం 25ఎకరాల్లో మాత్రమే సాగు చేశారు..నల్గొండ జిల్లాలో 5.83,620 ఎకరాల్లో పంట సాగు చేయగా వీటిలో 5,56,920 ఎకరాల్లో వరి ఉంది. మరో 26,700 ఎకరాల్లో ఆరు తడి పంటలను సాగు చేస్తున్నారు. ఆరు తడి పంటలలో అత్యధికంగా వేరు శనగ 21 వేల ఎకరాలలో సాగు చేయగా పెసర్లు 2 వేల ఎకరాలలో, 2,200 ఎకరాలలో జొన్నలు సాగు చేశారు..యాదాద్రి జిల్లాలో సాగు చేయడానికి 6 లక్షలు ఎకరాల అనువైన భూమి ఉంది. అన్ని పంటలు, తోటలు కలుపుకొని 4.50 లక్షల ఎకరాల్లో సాగు చేస్తున్నారు. ఈ సీజన్లో అన్ని పంటలు కలిపి 3.29 లక్షల ఎకరాలను సాగు చేస్తారని, ఇందులో 2.98 లక్షల ఎకరాల్లో వరిని సాగు చేస్తారని ఆఫీసర్లు అంచనా వేశారు. ఇప్పటివరకూ జిల్లాలో 2.88 లక్షల ఎకరాల్లో నాట్లు వేయగా, మరో వెయ్యికి పైగా ఎకరాల్లో వెదజల్లుడు పద్ధతిలో విత్తనాలు వేశారు. మిగిలిన ఎకరాల్లో నాట్లు వేయడానికి అవసరమైన నారు రెడీగా ఉంది. ఈ సీజన్లో అన్ని పంటలు కలిపి 21,150 ఎకరాలో సాగు చేస్తారని, ఆఫీసర్లు అంచనా వేసినా ఇప్పటివరకూ కేవలం 551 ఎకరాల్లో సాగు చేశారు. ఈ సీజన్లో మొక్కజొన్న, జొన్న, సెసర్లు, ఉలవలు సాగు చేసుకునే అవకాశముంది. అయితే యాదాద్రి జిల్లాలో కోతుల బెడద ఎక్కువగా ఉంది. అటవీ ప్రాంతం తక్కువగా ఉండడం వల్ల ఇవి పంట పొలాలపై పడుతున్నాయి. పప్పు దినుసులు పండిస్తే చాలు వాటి పంట పండినట్టే. పల్లి సహా పప్పుల పంటలను పీకి పారేస్తున్నాయి. దీంతో ఆ పంటల జోలికి వెళ్లడాన్ని రైతులు తగ్గిం చారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఉమ్మడి నల్గొండ జిల్లాలో రికార్డ్ స్థాయిలో వరి సాగవుతుంది. వానాకాలం కొంత ఆలస్యం అయిన చెరువులు, కుంటలు నిండుగా ఉండడంతో పాటు జిల్లా రైతాంగానికి సాగు నీరందించే నాగార్జున సాగర్, మూసీ, ఎస్సారెస్పీ ప్రాజెక్టులు సైతం నిండుగా ఉండడంతో గత సీజన్ కంటే ఈ సీజన్ లో 95,458ఎకరాల్లో పెరిగింది. ఇప్పటికే వరి సాగు చివరి దశకు చేరుకోగా మరో వారం రోజుల పాటు నాట్లు కొనసాగే అవకాశం ఉండగా మరో 80 వేల ఎకరాలలో వరి సాగు పెరిగే అవకాశాలు

# విచిత్రమైన వాతావరణం... వ్యాధులకు అవకాశం

**హైదరాబాద్, జనవరి 24ప్రజాబలం ప్రతినిధి:** కాలుష్యం కాలాలను మర్చేస్తోంది. పెరుగుతున్న పొల్యూషన్‌తో ఏ సీజన్‌లో ఉండాల్సిన వాతావరణం ఆ సీజన్‌లో ఉండడంతో వేసవిలో వానలు కురుస్తున్నాయి. వానాకాలం, చలికాలంలో ఎండదు కొడుతున్నాయి. దీంతో మన ఆరోగ్యంపై ప్రభావం చూపుతోంది. వ్యాధులు ముసురుకుంటున్నాయి. ప్రస్తుతం శీతాకాలం. చలి తీవ్రత కొనసాగుతోంది. అయితే ఇదే సమయంలో మధ్యాహ్నం ఎండ దంచి కొడుతోంది. పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా ఎక్కువగా నమోదవుతున్నాయి. సాయంత్రం 6 గంటల నుంచి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. తెల్లవారు జాము వరకు కనిష్ట ఉష్ణోగ్రతలు 15 డిగ్రీలకన్నా తక్కువగా నమోదవుతున్నాయి. ఉదయం 8 గంటల వరకు పొగ మంచు కురుస్తోంది. దీంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో తెల్లవారాక కూడా లైట్లు వేసుకుని వెళ్తున్నారు. ఇక ఉదయం 9 గంటలు దాటగానే మళ్లీ ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు సాధారణంగా శీతాకాలంలో 25 నుంచి 30 డిగ్రీలలోపే నమోదు కావాలి. కానీ, వారం పది రోజులుగా తెలంగాణలో భిన్నంగా ఉంటున్నాయి. 30 నుంచి 32 డిగ్రీల వరకు నమోదవుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో 34 డిగ్రీల వరకు పెరుగుతున్నాయి. దీంతో ఎండ తీవ్రత ఎక్కువగా అనిపిస్తోంది. చిరు వ్యాపారులు, మధ్యాహ్నం బయటకు వచ్చిన ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రాత్రి చలికి గజగజ వణుకుతున్న జనాలు.. పగలు ఎండలు చూసి ఇప్పుడే ఇంత ఎండలా అని ఆశ్చర్యపోతున్నారు. తెలంగాణలో ప్రస్తుతం భిన్న వాతావరణం నెలకొంది. దీంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రాత్రి ఉష్ణోత్రలు కొన్ని జిల్లాలో 10 డిగ్రీలకు దిగువన నమోదవుతున్నాయి. సంగారెడ్డిలో కనిష్ట ఉష్ణోగ్రత 7 డిగ్రీలుగా నమోదైంది. కుమురంభీం ఆసిఫాబాద్‌లో 7, రంగారెడ్డిలో 8, వికారాబాద్‌లో 9, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, మహబూబ్‌నగర్‌లో 10, నిర్మల్, ఆదిలాబాద్‌లో 12 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యా. జీహెచ్ఎంసీ పరదిలో 10 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. రాజేంద్రనగర్‌లో 9 డిగ్రీలు, పటాన్‌చెరులో 10 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఇక పగలు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. మంచిర్యాల, రామగుండం, పెద్దపల్లి, భూపాలపల్లి, వరంగల్, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రత 32 డిగ్రీలుగా నమోదైంది. ఆదిలాబాద్, జగిత్యాల, నిజామాబాద్, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, మెదక్, సంగారెడ్డి తదితర జిల్లాలో పగటి ఉష్ణోగ్రతలు 30 డిగ్రీలకుపైగా నమోదయ్యాయి. మారుతున్న వాతావరణం వ్యాధులకు కారణమవుతోంది. తోంది. రాత్రి వేళ.. చలి చంపేస్తోంది. అయితే తెలంగాణ వాసులకు చలి గాలుల నుంచి ఇప్పుడిప్పుడే ఉపశమనం ఉండేలా లేదు. అలాంటి వేళ.. భారత వాతావరణ విభాగం కీలక అప్ డేట్ ఇచ్చింది. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం.. హైదరాబాద్ నగర ప్రజలకు శీతాకాలపు చలి గాలుల నుండి ఉపశమనం లభించే అవకాశం లేదట. అంతేకాదు రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాలలో వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ సైతం ప్రకటించింది. ఇక ఉష్ణోగ్రతలు రాత్రి పూట 11 డిగ్రీల సెల్సియస్‌కు తగ్గే అవకాశం ఉందని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరం భీమ్, మంచిర్యాలు, నిర్మల్, పెద్దపల్లి, కరీంనగర్, జయశంకర్, ములుగు, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, ఉమ్మడి వరంగల్ జిల్లా, వికారాబాద్, మేడ్చల్ ? మల్కాజిగిరి, హైదరాబాద్‌తో సహా తెలంగాణలోని వివిధ జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది. అలాగే రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, జనగాం, మహబూబాబాద్, భద్రాద్రి, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాలకు సైతం ఇదే వాతావరణం వర్తిస్తోందని స్పష్టం చేసింది. అయితే తెలంగాణ స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ ప్రకారం.. సంగారెడ్డి జిల్లాలో బుధవారం అత్యల్ప కనిష్ట ఉష్ణోగ్రత 9.3 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. మరోవైపు తెలంగాణలో ఉదయం పూట భారీగా చలి వేస్తోంటే.. మధ్యాహ్నం మాత్రం ఎండలు మాత్రం మండిపోతున్నాయి. ఇంకా ఉదాహరణగా చెప్పాలంటే.. ఉదయం పూట ఉష్ణోగ్రతలు10 డిగ్రీల లోపే ఉంటున్నాయి. కానీ మధ్యాహ్నం కాగానే ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతున్న పరిస్థితి ఉంది. మధ్యాహ్నం సమయంలో ఉష్ణోగ్రతలు 30 డిగ్రీల వరకు నమోదవుతున్నాయి. హైదరాబాద్‌లో కనిష్టంగా16 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతోంటే.. గరిష్టంగా 32 డిగ్రీలు నమోదవుతున్నట్లు వాతావరణ శాఖ చెప్పింది. అయితే ఈ భిన్న వాతావరణం వల్ల ప్రజలు.. సీజనల్ వ్యాధులతోపాటు ఇతర ఇబ్బందులకు గురయ్యే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించింది..చలి, ఎండ కారణంగా శరీరం మార్పులకు లోనవుతోంది. దీంతో దగ్గు, జలుబు. జ్వరం కేసులు పెరుగుతున్నాయి. ఇక ఉష్ణోగ్రతలు పెరిగితే డెంగీ కేసులు పెరిగే అవకాశం ఉందని డాక్టర్లు పేర్కొంటున్నారు. ఇలాంటి వాతావరణం దోమలు వృద్ధి చెందడానికి అనుకూలంగా ఉంటుందని పేర్కొంటున్నారు. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఉదయం ఎండ కారణంగా శీతల పానీయాలు తీసుకోవడం, రాత్రి చలికి దుప్పట్లు కప్పుకోవడం వలన అనారోగ్య సమస్యలు వస్తాయని సూచిస్తున్నారు. చల్లని పదార్థాలు తీసుకోవద్దని పేర్కొంటున్నారు. ఇదిలా ఉంటే ఈ వాతావరణ పరిస్థితులు మరో పది రోజులు ఇలాగే ఉంటాయని వాతావరణ నిపుణులు పేర్కొంటున్నారు.

# అర్మూర్ పసుపుకు జీఐ ట్యాగ్...

**నిజామాబాద్, జనవరి 24ప్రజాబలం ప్రతినిధి:**నిజామాబాద్ జిల్లా.. పసుపు పంటకు మారు పేరు. ముఖ్యంగా ఆర్మూర్ ప్రాంతంలో పసుపు పంట చాలా ఫేమస్. ఇక్కడే సాగుచేసే పసుపునకు భౌగోళిక గుర్తింపు సాధించే దిశగా ప్రయత్నాలు సాగుతున్నాయి. తాజాగా శాస్త్రవేత్తల బృందం క్షేత్ర స్థాయిలో అధ్యయనం చేసింది. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ ఏరియాలో పండే పసుపునకు భౌగోళిక గుర్తింపు సాధించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆర్మూర్ పసుపునకు భౌగోళిక గుర్తింపు కోసం శాస్త్రవేత్తల బృందం క్షేత్ర స్థాయిలో అధ్యయనం నిర్వహించింది. ఆర్మూరు ప్రాంతంలో చాలా ఏళ్లుగా రైతులు పసుపు సాగు చేస్తున్నారు. ఈ ప్రాంతంలో పసుపు ప్రధాన పంటగా ఉంది. అంతేకాదు.. అనేక ప్రత్యేకతలు ఇక్కడ పండే పసుపు సొంతం. ఎంతో విశిష్టత కలిగిన ఆర్మూరు పసుపు రకానికి జీఐ ట్యాగ్ కోసం.. నాబార్డు సహకారంతో శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయిలో పర్యటించారు. సైంటిస్టుల బృందానికి కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యానవన విశ్వవిద్యాలయం నుంచి.. ఆర్మూర్ పసుపు ప్రాజెక్ట్ ప్రధాన పరిశోధకులుగా ఉన్న సైదయ్య నేతృత్వం వహించారు. శాస్త్రవేత్తలు బి మహేందర్, పి శ్రీనివాస్, నాబార్డ్ డీడీఎం ప్రవీణ్ కుమార్ క్షేత్రస్థాయిలో పరిశీలనకు వెళ్లారు. ఆర్మూరు పసుపునకు జీఐ ట్యాగ్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి అవసరమైన సమాచారాన్ని శాస్త్రవేత్తలు సేకరించారు. వాతావరణ పరిస్థితులు, నేల లక్షణాలు, ఆర్మూర్ పసుపు సాగు చరిత్ర, ప్రత్యేక లక్షణాలు, డాక్యుమెంటరీ ఆధారాలు, ఇతర అంశాలపై వివరాలు సేకరించారు. ఈ ప్రాంతంలో పసుపు పండించే చేలను సందర్శించారు. సాగుచేస్తున్న పసుపు రకాల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారుఇక్కడి పసుపునకు భౌగోళిక గుర్తింపు వస్తే.. ఎగుమతులు పెరుగుతాయని సైంటిస్టులు చెబుతున్నారు. ఈ రకానికి మార్కెటింగ్ అవకాశాలు పెరుగుతాయని, అధిక ధరలు లభిస్తాయని అంటున్నారు. త్వరలోనే పసుపు డీఎన్ఏ ప్రొఫైలింగ్, నమూనాలను పరిశీలించి అధ్యయనం చేయనున్నట్టు శాస్త్రవేత్తలు వెల్లడించారు. భౌగోళిక గుర్తింపు కోసం చెన్నైలో ప్రధాన కార్యాలయం ఉన్న మేధో సంపత్తి హక్కుల కేంద్రానికి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. నాలుగు నెలల్లో ఆర్మూరు పసుపునకు జీఐ ట్యాగ్ కోసం దరఖాస్తు చేస్తామని సైదయ్య స్పష్టం చేశారు.

## అభివృద్ధి శిక్షణా తరగతుల ద్వారా యువతకు మహిళలకు చైతన్యం

## ఆదిలీల ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఆదినారాయణ

**హైదరాబాదు జనవరి 24ప్రజాబలం ప్రతినిధి:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నైపుణ్యం అభివృద్ధి శిక్షణ తరగతులను స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా నిర్వహించి యువత మరియు మహిళలలో చైతన్యం తీసుకొని వచ్చి ఉపాధి కల్పనకై కృషి చేయాలని ఆది లీలా ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఆదినారాయణ తెలిపారు చిత్తూరు ఎంపి డి ప్రసాద్ రావు ని హైదరాబాదులోని గచ్చిబౌలిలో వారి స్వగృహంలో కలసి నైపుణ్యం అభివృద్ధి శిక్షణా తరగతులను ప్రోత్సహించే స్వచ్ఛంద సేవా సంస్థలకు ప్రభుత్వం ద్వారా సహాయ సహకారాలు అందించే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు

# అభ్యర్థులపై తర్జన భర్జన

**అదిలాబాద్, జనవరి 24(ప్రజాబలం ప్రతినిధి:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చింది. ప్రత్యేక రాష్ట్రంలో తొలిసారి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. సీఎంగా రేవంత్‌రెడ్డి, 11 మంది మంత్రులు ప్రమాణం చేశారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రుణ మాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్ తదితర పథకాలతో చాలా మంది లబ్ధి పొందుతున్నారు. ఉద్యోగ నియామకాల ప్రక్రియ కూడా కొనసాగుతోంది. జనవరి 26 నుంచి నాలుగు కొత్త పథకాలు కూడా అమలులోకి రానున్నాయి.ప్రభుత్వంపై పెద్దగా వ్యతిరేకత లేకపోయిన త్వరలో జరిగి ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థుల ఎంపికకు తర్జనభర్జనపడుతోంది. ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీతోపాటు రెండు టీచర్ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికలకు ముహూర్తం ముంచుకొస్తోంది. మార్చి 31 నాటికి మూడు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. దీంతో బీజేపీ ఇప్పటికే అభ్యర్థులను ఖరారు చేసింది. కాంగ్రెస్ మాత్రం ఏటూ తేల్చుకోలేకపోతోంది. ప్రస్తుతం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా జీవన్‌రెడ్డి ఉన్నారు. ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాడాద్, మెదక్ జిల్లాల గ్రాడ్యుయుట్ స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో జగిత్యాల నుంచి లోక్‌సభ ఎన్నికల్లో నిజామాబాద్ నంచి పోటీ చేసి ఓడిపోయారు. జగిత్యాలలో జీవన్‌రెడ్డిపై గెలిచిన సంజయ్‌కుమార్ కాంగ్రెస్‌లో చేరారు. దీంతో జగిత్యాలలో ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ఈసారి ఎమ్మెల్సీ టికెట్ యువ నేతకు ఇవ్వాలని కాంగ్రెస్ భావిస్తోంది. కొత్త అభ్యర్థి ఎంపిక కోసం కసరత్తు చేస్తోంది. ఇక ఆశావహులు ఎవరికివారు ప్రయత్నాలు చేస్తున్నారు. కొన్ని విద్యాసంస్థల యజమానులు కూడా గట్టి ప్రయత్నాల్లోనే ఉన్నారు.ఇక టీచర్స్ నియోజకవర్గాల ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపైనా కాంగ్రెస్ పార్టీ ఎటూ తేల్చుకోలేకపోతోంది. ఒక టీచర్ ఎమ్మెల్సీ స్థానం ఖమ్మం, నల్గొండ, వరంగల్ కాగా, ప్రస్తుతం ఇక్కడి నుంచి కమ్యూనిస్టు పార్టీకి చెందిన నర్సిరెడ్డి ఎమ్మెల్సీగా ఉన్నారు. ఇక కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కోసం పోటీపైనా ఆలోచన చేస్తున్నారు. కాంగ్రెస్‌కు సన్నిహితంగా ఉండే ఉపాధ్యాయ సంఘం తరఫున ఎవరినైనా నిలపాలని ఆలోచన చేస్తున్నారు. ఒక పట్టభద్రుల స్థానంపై దృష్టిపెడితే చాలన్న భావనలో కాంగ్రెస్ ఉంది.టీచర్స్ ఎమ్మెల్సీకి పోటీ చేయడానికి చాలా మంది ఉత్సాహం చూపుతున్నారు. ఉపాధ్యాయ సంఘం నేతలు ఇప్పటికే ప్రచారం చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో బలమైన అభ్యర్థికి మద్దతు ఇస్తే బాగుంటుందన్న ఆలోచనలో హస్తం పార్టీ ఉంది. ఇలా అయితే ఓడిపోయినా నష్టం ఉండదని భావిస్తోంది. అందుకే పట్టభద్రుల స్థానంపైనే ఎక్కువగా ఫోకస్ పెట్టింది.కాంగ్రెస్‌పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ అభ్యర్థుల ప్రకటనలో జాప్యం చేసింది. ఈ కారణంగా కొన్ని స్థానాల్లో ఓడిపోయింది. ఇతర పార్టీల నుంచి వచ్చేవారి కోసం ఎదురు చూడడంతో ఈ పరిస్థితి తలెత్తింది. ఇప్పుడు అధికారంలో ఉన్నా? ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించడంలో జాప్యం చేస్తోంది. ఈ జాప్యం కూడా గెలుపుపై ప్రభావం

# గ్రేటర్ ఎన్నికల్లో పట్టు కోసం కసరత్తు

## యువత, మహిళలే లక్ష్యంగా కమలం ప్లాన్

**హైదరాబాద్, జనవరి 24 ప్రజాబలం ప్రతినిధి:** కాషాయ పార్టీలో నయా జోష్ తీసుకొచ్చేందుకు యువ నాయకులే ప్రధాన ఎజెండాగా.. పార్టీపెద్దలు.. పావులు కదుపుతున్నారనే టాక్ నడుస్తోంది. పరివారులు వేస్తున్న పాచికలు ఎంతవరకూ సక్సెస్ అవుతాయనే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది. ఎన్నికల్లో ఘోర ఓటమి తర్వాత.. తెలంగాణ బీజేపీ నేతలు సరికొత్త వ్యూహాలు రచిస్తున్నారట. పార్టీ బలోపేతం సహా వచ్చే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ఫ్యూచర్ ప్లాన్‌లో అధిష్టానం నిమగ్నమైందనే టాక్ నడుస్తోంది. స్థానిక సంస్థలు, ఉఊఓఅ ఎన్నికలే టార్గెట్‌గా బీజేపీ అగ్రనేతలు.. ప్రణాళికలు రచిస్తున్నారట. లోక్ సభ ఎన్నికల్లో సత్తా చాటిన కమలం పార్టీ, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లోనూ కొంతవరకు ఓటు బ్యాంకును పెంచుకోగలిగిందని.. ఇప్పుడు సరైన నిర్ణయం తీసుకుంటే విజయావకాశాలు ఎక్కువగా ఉంటాయనే యోచనలో టీబీజేపీ ఉందట. అందుకే.. రెట్టింపు ఉత్సాహం, ప్రణాళికలతో స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి సారిస్తున్నట్లు సమాచారం.ఎన్నికల్లో సత్తా చాటితే పార్టీని గ్రౌండ్ లెవల్ కు తీసుకెళ్లవచ్చనే ఆలోచనతో పరివారులు స్కెచ్ వేస్తున్నారట. సంస్థాగత ఎన్నికల తరువాత లోకల్ బాడీ ఎన్నికల కమిటీలను ప్రకటించే అవకాశం కనిపిస్తోంది. గెలిచిన ప్రతినిధులతో పాటు, కొత్తగా ఎన్నిక కాబోతున్న రాష్ట్ర కమిటీ సమన్వయంతో.. స్థానిక ఎన్నికల్లో ఓటు బ్యాంకును గణనీయంగా పెంచాలని కాషాయదళం యోచిస్తోందట. తద్వారా కాంగ్రెస్ దూకుడును ముకుతాడు వేయాలని పరివారులు ప్లాన్ చేస్తున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి.రానున్న స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీ కాంగ్రెస్‌ను.. ఎదుర్కొనేందుకు బీజేపీ వ్యూహరచన చేస్తోందట. మేం గెలిచాం.. ఇక మిమ్మల్ని గెలిపించుకుంటామనే నినాదంతో.. స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని డిసైడ్ అయినట్లు టాక్ నడుస్తోంది. ఇటీవల రాష్ట్ర కార్యవర్గ సమావేశంలోనూ అధికార పార్టీపై భవిష్యత్ పోరాటాలకు.. 15 అంశాలతో కూడిన రాజకీయ తీర్మానాన్ని ప్రవేశపెట్టారట. గత లోక్ సభ ఎన్నికల ఫలితాల గణాంకాల్ని.. రిపీట్ చేసి అధికార కాంగ్రెస్‌ను ఇరకాటంలో పెట్టాలని తీవ్ర యత్నాలు చేస్తున్నారట. అందులో భాగంగానే .. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీల వైఫల్యాలను జనాల్లోకి తీసుకెళ్లాలని కాషాయదళం భావిస్తోందట. రుణమాఫీ, రైతు భరోసా, ఇతర అంశాలపై ప్రజలకు వివరించేలా యాక్షన్ ప్లాన్ రూపొందించుకునే పనిలో శ్రేణులు ఉన్నట్లు పొలిటికల్ వర్గాల్లో టాక్ నడుస్తోంది. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ధీటుగా ఎంపీ స్థానాలు సాధించిన కమలం పార్టీ.. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు బ్యాంకును మరింత పెంచుకునేందుకు తీవ్రయత్నాలు చేస్తోందట. ఇప్పటికే సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేసిన కమలదళం.. ప్రభుత్వంపై వ్యతిరేకంగా ఉన్న వారిని అక్కున చేర్చుకునే యోచనలో ఉందట. బీజేపీకి అదే ఆయుధంగా మారనుందని.. కాషాయ పరివారులు అంచనా వేస్తున్నారు. అంతేకాదు.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో అధికారం బీజేపీదేనని పదేపదే విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నారట. అందుకు యువతను టార్గెట్ చేస్తూ.. వారి ద్వారానే పార్టీని బలోపేతం చేసుకునేలా ప్లాన్ చేస్తున్నారట.బీజేపీకి.. కాస్తో, కూస్తో యువత ఆకర్షితులు కాగా.. స్థానిక సంస్థల ఎన్నికల నాటికి ఆ సంఖ్యను పెంచుకునేలా చూసి.. గెలుపు అవకాశాలపై నేతలు దృష్టి సారిస్తున్నారట. అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగుల నిరసనలు, వారి సమస్యలను తమకు అనుకూలంగా మార్చుకునేందుకు నానాపాట్లూ పడుతున్నారనే టాక్ నడుస్తోంది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్న ఏ అంశాన్ని అయినా.. తమ పార్టీ డెవలప్‌మెంట్ కోసం వాడుకునే యోచనలో కమలనాథులు ఉన్నారనే టాక్ బలంగా వినపిస్తోంది.కాషాయపార్టీలో నయా జోష్ తీసుకొచ్చేందుకు కమలనాథులు ప్లాన్ చేస్తున్నారట. అందుకు మహిళలు, యువతకు పెద్ద పీట వేసేందుకు సిద్ధపడుతున్నారనే వార్తలు గుప్పుమంటున్నాయి. సంస్థాగత ఎన్నికలు నిర్వహించుకుంటున్న నేపథ్యంలో.. మండల, జిల్లా అధ్యక్ష పదవుల్లో యువతకు అవకాశం కల్పిస్తూ?తమది అందరి పార్టీ అనే చెప్పుకునేందుకు ప్లాన్ చేస్తున్నారట. ప్రస్తుతం నియమితులవుతున్న వారే.. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల వరకూ కొనసాగే అవకాశం ఉందనే విధంగా ప్రచారం చేస్తున్నారు. అంతేకాదు.. త్వరలో స్థానిక సంస్థలు, జీహెచ్ఎంసీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని.. గ్రేటర్ పరిధిలో బీజేపీ.. యువతకు పెద్దపేట వేస్తోందట.బల్దియా పీఠంపై కన్నేసిన కాషాయ పార్టీ.. గ్రేటర్ పరిధిలోని ఆరు జిల్లాల్లో 150 డివిజన్లకు ఇప్పటికే అధ్యక్షుల ఎంపిక పూర్తి చేయగా.. మెజారిటీగా యువతకు అవకాశం కల్పించేలా ప్రణాళికలు చేసుకున్నారట. అంతేకాదు మహిళలకు 33 పర్సెంట్ రిజర్వేషన్ ప్రకారం రాష్ట్రంలో 8 నుంచి 10 జిల్లాలకు.. మహిళలను అధ్యక్ష పదవి ఇవ్వాలనే యోచనలో పార్టీ వర్గాలున్నట్టుగా తెలుస్తోంది. గత గ్రేటర్ ఎన్నికల్లో 48 డివిజన్లు కైవసం చేసుకున్న పరివారులు.. ఈసారి మెజారిటీ స్థానాలే లక్ష్యంగా పాచికలు కదిపేందుకు ప్లాన్ చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.గత అసెంబ్లీ ఎన్నికల్లో నగర పరిధిలో గోషామహల్ అసెంబ్లీ స్థానాన్ని కైవసం చేసుకోవడం, పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి, చేవెళ్ల స్థానాల్లో గెలుపొందడంతో పాటు ఊహించని విధంగా ఓట్ల శాతం పెరగడంతో గ్రేటర్ ఎన్నికలపై బీజేపీ ఫోకస్ చేస్తోంది. ఆరు జిల్లాలుగా ఉన్న గ్రేటర్ పరిధిలో జిల్లా అధ్యక్షులు కీలకం కావడంతో కమలం పార్టీ అధ్యక్షుల ఎంపిక అంశంలో ఎలాంటి ఈక్వేషన్స్‌తో? ఎవరికి అధ్యక్ష పదవులు కట్టబెడుతోందనేది ఆసక్తిగా మారింది.

# నిరసనల వెనుక...ప్రతిపక్షాల హస్తం

**హైదరాబాద్, జనవరి 24(ప్రజాబలం ప్రతినిధి:** తెలంగాణ వ్యాప్తంగా జనవరి 26న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా స్కీమ్ లతో పాటు, కొత్త రేషన్ కార్డుల మంజూరుకు ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. అందులో భాగంగా ఇప్పటికే గ్రామసభలను ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఈ గ్రామసభల్లో ఇందిరమ్మ గృహాల లబ్ధి పొందిన లబ్ధిదారుల జాబితాను కూడ అధికారులు ప్రజల ముందుంచుతున్నారు. గ్రామసభల నిర్వహణ వెనుక ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం ఏమిటంటే.. ఎవరైనా అనర్హులు ఉంటే ఫిర్యాదులు స్వీకరించడం, అలాగే అర్హత ఉండి జాబితాలో లేని వారి నుండి దరఖాస్తులు స్వీకరించడమే. సామాన్య ప్రజానీకం మాత్రం గ్రామసభలకు హాజరై పారదర్శకత జాబితా తయారీలో కనిపిస్తుందని హర్షం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు కూడ ఒక్క విమర్శను కూడ ఎదుర్కోకుండ పక్కాగా జాబితాలు తయారు చేసి సభల్లో ప్రవేశపెడుతున్నారు.అదే ఇప్పుడు బీఆర్ఎస్ లోని కొందరు కార్యకర్తలకు రుచించడం లేదట. పారదర్శకంగా అర్హులను అధికారులు గుర్తిస్తుంటే, లేదు లేదు అలా జరగడం లేదంటూ గ్రామసభల్లో తెగ హంగామా చేస్తున్నారు. ప్రజలు మాత్రం తమకు పథకంతో లబ్ధి చేకూరడంపై ఆనందం వ్యక్తం చేస్తుంటే, బీఆర్ఎస్ అనుకూల మీడియా మాత్రం అర్హతలు లేని ప్రజల వద్దకు వెళ్లడం మీ అభిప్రాయం ఏమిటని అడగడం, దానికి వారు సమాధానం చెప్పడం అదే ప్రచారం సాగిస్తున్నట్లు కాంగ్రెస్ అంటోంది. ప్రభుత్వం ఏమాత్రం దాపరికం పాటించకుండ, ప్రజల ముందే అన్ని జాబితాలను ఉంచి దరఖాస్తులు స్వీకరిస్తుంటే ఇదేం గోల నాయనా అంటూ లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారట.ఇలాంటి ఘటనలపై మంత్రి కోమటిరెడ్డి స్పందించారు. ఇలాంటి ఘటనలు తమ దృష్టికి వచ్చాయని, అర్హత ఉంటే దరఖాస్తు చేస్తే చాలు, లబ్ధి ఖాయం అన్నారు. గ్రామసభల్లో కొందరు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కావాలనే దురుద్దేశ పూర్వకంగా అలజడి సృష్టిస్తున్నారని అటువంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు. పథకాలు లేకుంటే పథకాలు ఎక్కడనేది కూడ బీఆర్ఎస్ పార్టీనేనని, ఇప్పుడు గ్రామసభలు నిర్వహిస్తుంటే అడ్డుకొనేది కూడ బీఆర్ఎస్ లీడర్స్ అంటూ మంత్రి అన్నారు.ఇది ఇలా ఉంటే సభల్లో పాల్గొనే ప్రజలు మాత్రం గ్రామసభల నిర్వహణపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామసభల్లో హంగామా చేసే బీఆర్ఎస్ కార్యకర్తలకు క్లాస్ తీసుకోవాలని ప్రజలు సూచిస్తున్నారు. ఈ పరిస్థితి ఇలాగే ఉంటే బీఆర్ఎస్ కు ప్రజలే బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే ఉందని కాంగ్రెస్ అంటోంది. మొత్తం మీద గ్రామసభల్లో కూతలు కోస్తున్న క్యాడర్ కి బీఆర్ఎస్ ఫుల్ స్టాప్ పెట్టేనా? లేక ప్రజల ఆగ్రహానికి

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం...

## సచివాలయ మహిళా పోలీస్.. చాగలమర్రి,



బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని సచివాలయ మహిళా పోలీస్ ప్రసన్న, పర్వీన్ లు అన్నారు. శుక్రవారం జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా సెయింట్ ఆన్స్ హైస్కూల్లో విద్య నభ్యసిస్తున్న బాలికలకు బాల్య వివాహ నిషేధిత అంశంపై అవగాహన కల్పించారు. పెళ్లి వద్దు ,చదువు ముద్దు అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం బాల్యవివాహాల నిషేధిత చట్టంపై బాలికలకు వ్యాసరచన పోటీలు నిర్వహించి అందులో ప్రతిభ చాటిన విద్యార్థినులకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పాఠశాల హెడ్మాస్టర్ సిస్టర్ స్మిత , కరస్పాండెంట్ త్రిష బహుమతులను అందజేశారు. అనంతరం సచివాలయ మహిళా సంరక్షక కార్యదర్శి ప్రసన్న మాట్లాడుతూ బాల్యవివాహాల వలన తల్లి బిడ్డ మృతి చెందడం వంటి దుష్ఫలితాలు ఉంటాయన్నారు. తక్కువ బరువు ఉన్న శిశువులు జన్మించడం, గర్భస్రావాలు వంటి అనారోగ్య పరిస్థితులు ఎదురవుతాయని అన్నారు . బాల్యవివాహాలు చేసిన వారికి, వివాహానికి హాజరైన వారికి , వివాహం జరిపించిన వారికి, సెక్షన్ 10 ప్రకారం శిక్ష అర్హులు అన్నారు. బాల్యవివాహాలు చేస్తున్నారని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఆమె తెలిపారు. 10 98, 181, 100 కాల్స్ కు సమాచారం అందజేయాలన్నారు. బలవంతంగా అక్రమంగా బాలికలను రవాణా చేయడం, వారితో బిక్షాటన చేయించడం, మత్తు మందులు విక్రయించడం తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పనులు చేస్తే వారిపై సమాచారం అందించాలని వారు కోరారు. ఇట్టి చాకిరి చేయించడం, బాలికలపై లైంగిక నేరాలు, తదితర వాటిపై సంబంధిత అధికారులకు సమాచారం అందించాలన్నారు. బాలికలపై లైంగిక నేరాలకు పాల్పడిన వారికి ఫోక్సో చట్టం ప్రకారం నాన్ బెయిలబుల్, ఏడేండ్ల కార గార శిక్ష జీవిత ఖైదు జరిమానా కూడా విధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు చంద్రకళ, హసీనా వహీదా , ఇందుమతి, సుజాత మాబుచాన్ రహమత్ మైమూన్ ,సువర్ణ, వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటేష్ నరసింహ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ లో కయ్యాలు

**హైదరాబాద్, జనవరి 24(ప్రజాబలం ప్రతినిధి:** ర కాంగ్రెస్ పార్టీలో నాయకుల మధ్య అంతర్గత పోరు రోజుకోతీరున రచ్చకెక్కుతోంది. ప్రధానంగా పాత, కొత్త నేతల మధ్య సయోధ్య కుదరడం లేదు. సొంతపార్టీకి చెందినవారికి వ్యతిరేకంగా క్యాడర్ రోడ్డెక్కడంతో కాంగ్రె స్ నాయకత్వానికి తలనొప్పిగా మారింది.

ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికను కాట శ్రీనివాస్, ఆయన వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మహిపాల్‌రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తల ను వేధించాడని, ఇప్పుడు పార్టీ మారినా బీఆర్ఎస్ వాళ్లకే పెద్దపీట వేస్తున్నారంటూ ఆరోపిస్తున్నారు.ఏకంగా గూడెం దిష్టి బొమ్మను దగ్ధం చేయడంతో పాటు ఎమ్మె ల్యే క్యాంప్ ఆఫీస్‌కు వెళ్లి దాడి చేయడం వరకు వెళ్లింది. క్యాంప్ కార్యాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి ఫొటో బదులు కేసీఆర్ ఫొటో పెట్టడంపై కాంగ్రెస్ కేడర్ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సైతం కేసీఆర్ ఫొటో ఉంటే తప్పేంటని, ఎదురు ప్రశ్నించడంతో పాటు.. ఆఫీస్‌పై దాడికి యత్నించినవారిని జైలుకు పంపుతానని హెచ్చరించారుపంచాయితీ ఎంతకు దారితీస్తుందోనని రాజకీయ వర్గాల్లో జరుగుతోంది. ఖైరతాబాద్ ఎమ్మె ల్యే దానం నాగేందర్ రాకను ఖైరతాబాద్ కార్పొరేటర్, పీజేఆర్ కూతురు విజయారెడ్డి వ్యతిరేకించారు. అధిష్ఠానం విజయారెడ్డిని బుజ్జగించి దానంను పార్టీలో చేర్చుకుంది. అయితే ఇటీవల హైడ్రా, ఫార్ములా రేసు తదితర విషయాల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడటం పార్టీలో చర్చనీయాంశంగా మారింది.రాష్ట్రంలోని పలు నియోజకవర్గాల్లో పాత, కొత్త నేతల మధ్య తరుచూ గొడవలు జరుగుతున్నాయి. జగిత్యాల నియోజకవర్గంలో వర్గ విభేదాలు కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మధ్య పచ్చిగడ్డి వేస్తే భగ్గమనే పరిస్థితి నెలకొంది.సంజయ్ రాకను జీవన్‌రెడ్డి వ్యతిరేకించారు.

గద్వాలలో ఎమ్మె ల్యే బండ కృష్ణమోహన్‌రెడ్డి, జడ్పీ మాజీ చైర్మన్ సరితా తిరుపతయ్య యాదవ్ వర్గాల మధ్య పొసగడం లేదు. బాన్సువాడ నియోజకవర్గంలో మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నేత ఏనుగు రవీందర్‌రెడ్డి మధ్య ఈ తరహా పరిస్థితి నెలకొంది.ఏనుగు వర్గం నాయకులు ఏకంగా గాంధీభవన్‌కు వచ్చి నిరసన వ్యక్తం చేశారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో సింగాపురం ఇందిర ఎమ్మెల్యే కడియం శ్రీహరి రాకను వ్యతిరేకించారు.

వెనువెంటనే కడియం శ్రీహరి కూతరు కావ్యకు వరంగల్ ఎంపీ టికెట్ ఇవ్వడాన్ని స్థానిక కాంగ్రెస్ శ్రేణులు ఇంకా జీర్ణించుకోలేకపోతున్నాయి. పటాన్‌చెరు కాంగ్రెస్‌లో జరిగిన వర్గ విభేదాలపై వాస్తవాలు తెలుసుకునేందుకు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ విచారణ కమిటీ వేశారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, పీసీసీ ఉపాధ్యక్షుడు ఎంఆర్‌జీ వినోద్‌రెడ్డి కమిటీలో ఉన్నారు.

వీరు నియోజకవర్గంలో పర్యటించి.. అక్కడి నాయకుల మధ్య జరిగిన గొడవ, పార్టీ శ్రేణుల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకొని పీసీసీకి నివేదిక ఇవ్వనున్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో అంతర్గత పోరు నేపథ్యంలో గాంధీభవన్‌లో పోలీసుల పహారా పెంచారు. ఏ వర్గం ఎప్పుడొచ్చి ఆందోళన చేస్తారో తెలియని పరిస్థితి నెలకొనడంతో పోలీసు బందోబస్తు మరింత పెంచినట్లు తెలుస్తోంది. రెండు రోజుల క్రితం యూత్ కాంగ్రెస్ నాయకుల మధ్య జరిగిన ఘర్షణ, అంతకు ముందు బీజేపీ శ్రేణులు గాంధీభవన్ ముట్టడి యత్నంతో

# సమాజానికి వెలుగు ఆడబిడ్డ. ప్రిన్సిపాల్ భవాని...

## కేజీబీవీలో ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం...

## వినూత్న రీతిలో పూలతో అక్షరాలు వేసిన విద్యార్థినిలు..



దుంబ్రిగుడ. సమాజానికి వెలుగ ఆడబిడ్డఅని స్థానిక కస్తూరిబా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ కె. భవాని అన్నారు. మండల కేంద్రం కస్తూరిబా గాంధీ పాఠశాలలో ప్రిన్సిపాల్ భవాని ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినిలు వినూత్న రీతిలో పూలతో అక్షరాలు రాశారు. దీంతో చూపరులకు ఎంతగానో ఆకర్షించాయి. అనంతరం ఆమె మాట్లాడుతూ కంటికి రూపం ఇంటికి దీపం ఆడపిల్ల అని చెప్పారు. ఆడబిడ్డ భవిష్యత్తుకై , ఆడబిడ్డల కలలను ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బాలికలకు ఎటువంటి సమస్యలు వచ్చిన స్వతగా ధైర్యంగా ఎదుర్కొని ముందుకు ప్రయాణించాలన్నారు. ఎటువంటి సమస్యలు వచ్చినా ఎదుర్కొని విద్యను దిన దినాన మరింత అభివృద్ధి పరిచి సమాజానికి ప్రతి ఆడబిడ్డ ఆదర్శం కావాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల నేర నిరోధక సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కృష్ణకుమారి, పాఠశాల సిబ్బంది విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# నవజాత శిశువులో స్క్రీనింగ్ ఆవశ్యకత

## ఐఎంఏ సమావేశంలో వివరించిన వైద్యులు

పిడుగురాళ్ల, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిడుగురాళ్ళ బ్రాంచి ఆధ్వర్యంలో నిరంతర వైద్య విద్యా కార్యక్రమం ను స్థానిక పిల్లుట్ల రోడ్డులోని దాచినేని సత్యన్నారాయణ మెమోరియల్ హాల్ ( ఐ.ఎం.ఏ.హాల్)లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చందన పిల్లల హాస్పిటల్ (గుంటూరు)కు చెందిన డాక్టర్ గొట్టిముక్కల శశిభూషణ్ నవజాత శిశువులో స్క్రీనింగ్ ఆవశ్యకతను గురించి వివరించారు. ఈ కార్యక్రమం డాక్టర్ ధూళిపాళ్ళ భరత్ కుమార్ అధ్యక్షతన, కార్యదర్శి డాక్టర్ బొర్రా రాంప్రసాద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు కె.వి.సుబ్బారావు, ఆలా సాంబశివరావు, సి.సి.సుబ్బారావు, రావిపాటి వెంకటేశ్వర్లు, పెండ్యాల సునీల్ కుమార్, చింతలపూడి అశోక్ కుమార్, వరలక్ష్మి, శేషారావు, ఇతర స్త్రీల, పిల్లల వైద్యులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం ఎగ్జిక్యూటివ్ మెంబర్ల సమావేశం జరిగింది. అసోసియేషన్ విధి విధానాలు రూపకల్పన, భవిషత్ కార్యాచరణ గురించి నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.

# సినిమా





## సామ్ ఆసక్తికర పోస్ట్



హీరోయిన్ సమంత ఏడాది పాటు సినిమాలకు బ్రేక్ ఇచ్చి ఇప్పుడు తిరిగి సినిమాలతో బిజీగా మారనుంది. తక్కువ సమయంలో స్టార్ హీరోయిన్‌గా మారిపోయిన సమంత.. టాలీవుడ్ లో దాదాపు అందరు స్టార్ హీరోలతో నటించారు. సమంత అందానికి, నటనకు ఫిదా కానీ కుర్రాడు ఉండడు. సమంత తెలుగుతో పాటు తమిళ్, హిందీలోనూ నటిస్తూ మెప్పిస్తుంది. సౌత్ ఇండియా స్టార్ సమంత ఇప్పుడు వరుస సినిమాలతో బిజీ అవ్వాలని రెడీ అవుతుంది. పాన్ ఇండియన్ హీరోయిన్స్ గా దూసుకుపోతుంటే.. తాను కూడా రేస్ కు రెడీ అంటూ సిద్ధమవుతుంది సామ్. మాయోసైటిస్ కారణంగా ఏడాది పాటు సినిమాలకు దూరమైన ఈ చిన్నది ఇప్పుడు పూర్తిగా కోలుకుంది. సమంతకు తెలుగు, తమిళ్‌లో చాలా మంది అభిమానులు ఉన్నారు. ఈ ముద్దుగుమ్మ చివరిగా శివ నిర్వాణ దర్శకత్వంలో ఖుషి సినిమాలో నటించింది. ఈ చిత్రంలో నటుడు విజయ్ దేవరకొండకు జోడీగా నటించింది ఈ అమ్మడు.. ఈ చిత్రం తెలుగులోనే కాకుండా తమిళం, మలయాళం, కన్నడ వంటి భాషల్లో కూడా విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ సినిమా తర్వాత నటి సమంత అనారోగ్య సమస్యలతో సినిమాల్లో సినిమాలకు దూరం అయ్యింది. ఏడాది పాటు సినిమాలకు బ్రేక్ తీసుకుంది. ఇక బ్రేక్ తీసుకున్న తర్వాత సోషల్ మీడియాతోనే ఎక్కువ సమయం గడుపుతుంది ఈ చిన్నది. రకరకాల ఫోటోలు, వీడియోలతో పాటు మోటివేషనల్ కొటేషన్స్ కూడా షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది ఈ అమ్మడు. ఇక ఇప్పుడు సామ్ తిరిగి సినిమాలతో బిజీగా మారనుంది. ఇటీవలే రెండు మూడు సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.కాగా తాజాగా సమంత సోషల్ మీడియాలో మరో ఇంట్రెస్టింగ్ పోస్ట్ షేర్ చేసింది. వచ్చే ఆరునెలల పాటు నవ్వుతూనే ఉంటాను అని సోషల్ మీడియాలో రాసుకొచ్చింది సామ్. ఈ పోస్ట్ ఇప్పుడు వైరల్ గా మారింది. ఈ పోస్ట్ పై నెటిజన్స్, సామ్ అభిమానులు ఆసక్తికర కామెంట్స్ చేస్తున్నారు.

## విజయ్ 69కు ఆసక్తికర టైటిల్..



దళపతి విజయ్ అంటే దక్షిణాది ప్రేక్షకులకు ప్రత్యేక అభిమానం. తమిళ్ లోనే కాదు తెలుగులోనూ విజయ్‌కు విపరీతమైన క్రేజ్ ఉంది. విజయ్ చివరి చిత్రం దళపతి 69 కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. అందుకే ఈ సినిమాకు సంబంధించిన ప్రతి అప్‌డేట్‌ను అభిమానులు తెగ వైరల్ చేస్తున్నారు. ఇప్పుడు ఈ సినిమా టైటిల్ గురించి అభిమానులు చర్చించుకుంటున్నారు. ఇదిలా ఉంటే టైటిల్ కు సంబంధించిన కొన్ని రూమర్స్ ఫిలిం సర్కిల్స్ లో చక్కర్లు కొడుతున్నాయి. విజయ్ సినిమా పేరు 'నాలయ్య తీర్పు' అని కొన్ని వార్తలు వచ్చాయి.చైల్డ్ ఆర్టిస్ట్ గా ఎంట్రీ ఇచ్చిన విజయ్ పద్దెనిమిదేళ్లకే హీరోగా తెరంగేట్రం చేశాడు. విజయ్ నాన్నగారు తీసిన 'నాలయ్య తీర్ప్' సినిమా ద్వారా విజయ్ హీరోగా పరిచయం అయ్యాడు. ఇప్పుడు విజయ్ లాస్ట్ మూవీకి కూడా అదే పేరు పెట్టనున్నట్లు సమాచారం. 1992లో విడుదలైన ఈ సినిమా ఘోర పరాజయాన్ని చవిచూసింది. కాగా విజయ్ దళపతి 69 పేరు ఎప్పుడెప్పుడా అని అభిమానులు ఎదురుచూస్తున్నారు. కాగా, హెచ్ వినోద్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ ను జనవరి 26న విడుదల చేయనున్నట్లు సమాచారం. దళపతి 69 ఈ స్టార్ మోస్ట్ హిట్ సినిమాగా నిలిచి 1000 కోట్లు రాబట్టగలదని విజయ్ అభిమానులు ఆశిస్తున్నారు. అన్ని రకాల ఎమోషనల్ ఎలిమెంట్స్‌తో ఈ సినిమా రూపొందిందని సమాచారం. నటీనటుల ఎంపిక కూడా అలానే ఉందని సమాచారం. అయితే దళపతి 69 విజయ్ రాజకీయ నేపథ్యం ఉన్న చిత్రం అవుతుందా.? ఈ మూవీ చిత్రీకరణ ప్రారంభమై శరవేగంగా జరుగుతోంది. విజయ్ దళపతి 69 పెద్ద కాన్వాస్‌పై పాట సన్నివేశంతో ప్రారంభమైంది.

## స్వేచ్ఛగా జీవించలేకపోతున్నా



స్టార్ హీరోయిన్ అయి మంచి పారితోషికం తీసుకుంటున్నా కూడా కొందరు అందాల తారలకు జీవితం సంతృప్తికరంగా అనిపించదు. ఎందుకంటే బయట ప్రజల్లో వారు స్వేచ్ఛగా తిరగలేకపోతుంటారు. మలయాళ ముద్దుగుమ్మ నిత్యా మీనన్‌కు కూడా తన జీవితం హ్యాపీగా అనిపించడం లేదట. సినిమాల్లో వచ్చి స్టార్‌గా ఎదిగి.. మంచి నటిగా గుర్తింపు తెచ్చుకున్న నిత్యా మీనన్ ఛాన్స్ వస్తే సినిమాలు వదిలి ఏదైనా రంగంలోకి వెళ్తానని అంటోంది. నిత్యాకు పైలెట్ అవ్వాలని ఉండేదట కానీ నటిని అయ్యానని.. నటిగా మారిన తర్వాత స్వేచ్ఛగా జీవించడం కూడా మర్చిపోవాల్సి వచ్చిందని వాపోయింది. సెలబ్రిటీలా కాకుండా కామన్ మ్యాన్ జీవితాన్ని ఇష్టపడతానని అంటోంది నిత్యా మీనన్. పార్కుల్లో వాకింగ్ ఇష్టం కానీ అది అసలు సాధ్యం కాదని అంటోంది. ఇక నిత్యామీనన్ కోలీవుడ్‌లో వరుస ఆఫర్లతో దూసుకుపోతోంది. రవి మోహన్‌తో ఒక సినిమా చేస్తున్న ఈ భామ ధనుష్ డైరెక్ట్ చేస్తున్న ఇండ్లీ కడై సినిమాలో కూడా నటిస్తోంది.

## న్యూ ఏజ్ ఫిలిం 'లైలా'





మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ అప్ కమింగ్ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'లైలా'. రామ్ నారాయణ్ దర్శక త్వం వహించిన ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి నిర్మించారు. గురువారం మేకర్స్ సెకండ్ సింగిల్ ఇచ్చుకుందాం బేబీని లాంచ్ చేశారు. లియోన్ జేమ్స్ స్వరపరిచిన ఈ ట్రాక్ అప్ బీట్ మోడ్రన్ స్టయిల్ బ్లెండ్‌తో ఆకట్టుకుంది. సాంగ్ లాంచింగ్ ఈవెంట్‌లో మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ మాట్లాడుతూ "డైరెక్టర్ రామ్ నారాయణ్ కథ చెప్పగానే నేను చేస్తానని చెప్పాను. ఫిబ్రవరి 14న వస్తున్నాం. వాలెంటైన్స్ డే కి సింగిల్స్ తమకు ఎవరూ లేరని బాధపడుతుంటా రు. ఈ వాలెంటైన్స్ డే కి మీకు లైలా వుంది. అమ్మాయిలు సింగిల్ అని అనుకుంటే మీకు సోను మోడల్ వున్నాడు. నా కెరీర్‌లో యాక్షన్ టచ్‌తో అవుట్ అండ్ అవుట్ కామెడీ ఫిల్మ్ ఇదే. న్యూ ఏజ్ ఫిలిం. అందరూ ఎంజాయ్ చేస్తారు"అని అన్నారు. డైరెక్టర్ రామ్ నారాయణ్ మాట్లాడుతూ "ఇలాం టి సబ్జెక్ట్ చేయడం ఒక ఛాలెంజ్. ఇలాంటి సబ్జెక్ట్ ని ఒప్పుకున్నందుకు సాహుకి చాలా థాంక్స్. ఈ కథ ఇద్దరు, ముగ్గురు హీరోలకు చెప్పాను. లేడి గెటప్ వేయడం అంత ఈజీ కాదు. సినిమా అంటే పిచ్చి వున్నాడే చేయాలి. అలాంటి పిచ్చి వున్న విశ్వక్ నాకు దొరికారు. తనకు లైఫ్ లాంగ్ రుణపడి వుంటాను"అని తెలియజేశారు. నిర్మాత సాహు గారపాటి మాట్లాడుతూ "లేడి క్యారెక్టర్ ని చేయగలుగుతామా లేదా అనుకునే టైంలో విశ్వక్ ఇలాంటి క్యారెక్టర్ కోసం తాను ఎదురుచూస్తున్నాని చెప్పి సినిమా కోసం చాలా కష్టపడ్డారు. ఇది మంచి క్యారెక్టర్‌గా తన కెరీర్‌లో నిలిచిపోతుంది. తప్పకుం డా ఈ సినిమా అందరికీ నచ్చుతుంది"అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లిరిక్ రైటర్ పూర్ణచారి పాల్గొన్నారు.

## ఆస్కార్ బరిలో ప్రియాంక చోప్రా సినిమా..



సినిమా రంగంలో ఆస్కార్ పురస్కారాలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా పరిగణిస్తారు. వీటిని అందుకోవాలని నటీనటులందరూ కలలు కంటారు. అలా 2025 ఆస్కార్ అవార్డుల కోసం పోటీ పడుతున్న చిత్రాల జాబితాను అకాడమీ ప్రకటించింది. ఇందులో ఓ భారతీయ సినిమా కూడా ఉండడం విశేషం. కొద్ది రోజుల క్రితం లాస్ ఏంజిల్స్‌లో అగ్నిప్రమాదాల కారణంగా ఆస్కార్ నామినేషన్లు వాయిదా పడ్డాయి. అయితే ఎట్టకేలకు గురువారం (జనవరి 23వ తేదీ) సాయంత్రం 7 గంటలకు నామినేటెడ్ చిత్రాల జాబితాను అకాడమీ ప్రకటించింది. ఇందులో ఓ భారతీయ చిత్రం ఆస్కార్‌కు నామినేట్ అయింది. ఈ చిత్రం పేరు అనూజ. గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా, గునీత్ మోంగాతో కలిసి ఈ చిత్రాన్ని నిర్మించడం విశేషం. ఈ చిత్రం లైవ్ యాక్షన్ షార్ట్ ఫిల్మ్ కేటగిరీలో ఆస్కార్ పోటీలో నిలిచింది. 'అనుజ' సినిమాలో 9 ఏళ్ల బాలిక కథను చూపించారు. ఈ చిత్రానికి ఆడమ్ జె. గ్రేవ్స్ వహించారు. ఇది ఇండియన్-అమెరికన్ సినిమా. న్యూఢిల్లీలోని బట్టల మిల్లుల్లో తన సోదరితో కలిసి పని చేసే తొమ్మిదేళ్ల అమ్మాయి అనూజ స్టోరీతో రూపొందించారు. బోర్డింగ్ స్కూల్లో చేరి, బాగా చదువుకోవాలని తపించే అనూజ చిన్న వయసులోనే కుటుంబ భారాన్ని మోయాల్సి వస్తుంది. రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితిలో ఉన్న అనూజ బోర్డింగ్ స్కూల్లో చేరిందా? తన కలను నెరవేర్చుకోవడానికి ఆమె ఏం చేసింది? ఈ క్రమంలో ఆమెకు ఎదురైన సమస్యలేంటి? అనేది అనూజ మూవీలో చూపించారు. కాగా అనూజ చిత్రంలో 9 ఏళ్ల సజ్దా పఠాన్ 'అనుజ' పాత్రను పోషించింది. సజ్దా గతంలో 2023లో వచ్చిన 'ది బ్రెడ్' చిత్రంలో కూడా నటించింది. అలా అనన్య షాన్‌భాగ్ 'అనుజ' సినిమాలో సజ్దా పఠాన్‌కి అక్కగా నటించింది. ఇది కాకుండా, ఈ షార్ట్ ఫిల్మ్‌లో నగేష్ భోంస్లే, గుల్షన్ వాలియా కూడా నటించారు. 'అనూజ' ఇప్పటి వరకు న్యూయార్క్ షార్ట్స్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ 2024, హాలీవుడ్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో బెస్ట్ లైవ్ ఇన్ యాక్షన్ ఫిల్మ్, మోంట్ క్లైర్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో అవార్డులను గెలుచుకుంది. ఇప్పుడు ఏకంగా ప్రతిష్ఠాత్మక ఆస్కార్ అవార్డులకు నామినేట్ అయ్యింది. దీంతో చిత్ర బృందం సంతోషంలో మునిగి తేలుతోంది.

## గాంధీ తాత చెట్టు సినిమా చూసిన మహేష్ బాబు



సుకుమార్ కూతురు సుకృతి వేణి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం గాంధీ తాత చెట్టు. ఇది ఆమె మొదటి సినిమా. రిలీజ్ కు ముందే ఎన్నో పురస్కారాలు, ప్రశంసలు అందుకున్న గాంధీ తాత చెట్టు సినిమా శుక్రవారం (జనవరి 24) న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే సినీ, మీడియా ప్రముఖుల కోసం గురువారం (జనవరి 23) ఈ సినిమా స్పెషల్ ప్రీమియర్స్ వేశారు. దీంతో పలువురు ప్రముఖులు ఈ సినిమాను చూసి తమ అభిప్రాయాలను సోషల్ మీడియా వేదికగా పంచుకుంటున్నారు. ఈ క్రమంలోనే సూపర్ స్టార్ మహేశ్ బాబు గాంధీ తాత చెట్టు సినిమాను వీక్షించాడు. అనంతరం ట్విట్టర్ వేదికగా సినిమాపై తన అభిప్రాయాన్ని వెల్లడించాడు. ' గాంధీ తాత చెట్టు సినిమా ఎప్పటికీ మనతో ఉండిపోతుంది. అహింస గురించి అద్భుతమైన కథను అందంగా చూపించారు. సుకృతి వేణి యాక్టింగ్ చూస్తే గర్వంగా అనిపించింది. అందరూ ఈ చిత్రాన్ని తప్పకుండా వీక్షించండి' అని కోరాడు మహేశ్ బాబు. గాంధీ తాత చెట్టు సినిమాకు పద్మావతి మల్లాది దర్శకత్వం వహించారు. సుకుమార్ భార్య తబితా, నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్, శేష సింధురావు సంయుక్తంగా ఈ సినిమాను నిర్మించారు. భాను ప్రకాష్, ఆనంద చక్రపాణి, రాగ్ మయూర్, రఘురామ్ తదితరులు ఈ సినిమాలో ప్రధాన పాత్రలు పోషించారు. కాగా విడుదలైన ప్రతి చోటా గాంధీ తాత చెట్టు సినిమాకు మంచి స్పందన వస్తోంది. అలాగే సుకుమార్ కూతురి నటనపై కూడా ప్రశంసలు వస్తున్నాయి. ముఖ్యంగా పిల్లలు, వారి తల్లిదండ్రులందరూ గాంధీ తాత చెట్టు సినిమా చూడాలని రివ్యూయర్లు అభిప్రాయపడుతున్నారు.



# క్రీడలు



## ఆఖర్లో తప్పిదం!



పాపం..స్వియటెక్..23 ఏళ్ల ఈ పోలెండ్ భామ ఈసారి ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో అద్భుత ప్రదర్శనతో అదరగొట్టింది. సెమీఫైనల్ చేరే క్రమంలో ఒక్కటంటే ఒక్క సెట్టు కూడా చేజార్చుకోకుండా ఆడింది. అన్ని మ్యాచ్‌లనూ వరుస సెట్ల విజయాలతో ముగించింది. దాంతో..ఈ రెండో సీడ్ క్రీడాకారిణి తొలిసారి ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్ గెలుచుకోవడం ఖాయమే అనిపించింది. కానీ 19వ సీడ్ అమెరికన్ మాడిసన్ కీస్..స్వియటెక్ కలలను కల్లలు చేసింది. మూడు సెట్ల హోరాహోరీ సెమీఫైనల్లో ఐదు గ్రాండ్‌స్లామ్‌ల చాంపియన్ స్వియటెక్‌కు షాకిచ్చింది. అయితే మూడో సెట్‌లో..మ్యాచ్ పాయింట్‌పై నిలిచిన స్వియటెక్ బ్యాక్‌హ్యాండ్ షాట్‌ను సరిగా కొట్టలేకపోవడంతో మూల్యం చెల్లించుకుంది. ఇక..డిఫెండింగ్ చాంపియన్ అర్యానా సబలెంక వరుసగా మూడోసారి మెల్‌బోర్న్ పార్క్ విజేతగా నిలిచేందుకు కేవలం ఒక్క మ్యాచ్ దూరంలో నిలిచింది. గురువారం జరిగిన మహిళల సింగిల్స్ సెమీఫైనల్లో కీస్ 5-7, 6-1, 7-6 (8) స్వియటెక్ కు షాకిచ్చింది.. మరో సెమీసలో టాప్ సీడ్ సబలెంక (బెలారస్) 6-4, 6-2తో 11వ సీడ్ పౌలా బడోసా (స్పెయిన్)పై సునాయాసంగా గెలిచింది. శనివారం జరిగే ఫైనల్లో కీస్‌తో సబలెంక తలపడనుంది. స్వియటెక్-కీస్ నడుమ సెమీఫైనల్ రెండున్నర గంటలపాటు అభిమానులకు మజా పంచింది. హోరాహోరీగా సాగిన తొలి సెట్‌లో 6-5 వద్ద ఉత్కంఠ తీవ్ర స్థాయికి చేరిన వేళ..కీస్ సర్వీసను నాలుగోసారి బ్రేక్ చేసిన ఇగా సెట్‌ను సొంతం చేసుకుంది. అయితే రెండో సెట్‌లో జూలు విదిలిచ్చిన కీస్ ప్రత్యర్థి సర్వీసను నాలుగు సార్లు బ్రేక్ చేసి..అలవోకగా సెట్ నెగ్గింది. ఇక నిర్ణాయక మూడో సెట్‌లో స్వియటెక్, కీస్ నువ్వా..నేనా..అనే రీతిలో పోరాడారు. 6-5తో స్వియటెక్ తన సర్వీసతో మ్యాచ్ పాయింట్‌పై నిలిచింది. కానీ వరుస తప్పిదాలతో గేమ్‌ను చేజార్చుకుంది. ఫలితంగా టై బ్రేకర్ అనివార్యమైంది. టైబ్రేకర్‌లో స్కోరు 8-8తో సమమైన వేళ ఒత్తిడిని అదిమిపట్టిన కీస్‌ను విజయం వరించింది. ఇక..బడోసాతో మరో సెమీసలో వరల్డ్ నెం.1 సబలెంకకు ఎదురే లేకపోయింది. కేవలం గంటన్నరలోపే ముగిసిన మ్యాచ్‌లో బడోసా మొదటి సెట్‌లో ఒకింత సబలెంకను ప్రతిఘటించింది. కానీ రెండోసెట్‌లో బడోసా పూర్తిగా తేలిపోయింది.

## పిచ్ మాత్రమే మారింది..



ఛాంపియన్స్ ట్రోఫీ రోజురోజుకు దగ్గరవుతోంది. ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభమయ్యే టోర్నీలో 130 కోట్ల మంది భారతీయులు తమ స్టార్ ప్లేయర్‌లపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. టీ20 ప్రపంచకప్ మాదిరిగానే భారత్‌కు ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్ కూడా వస్తుందని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కానీ వరుసగా ఆటగాళ్ల ఫామ్, భారత బ్యాట్స్‌మెన్ పేలవ ప్రదర్శన అనేక ప్రశ్నలను లేవనెత్తింది. అంతర్జాతీయ క్రికెట్‌లో భారత బ్యాట్స్‌మెన్‌ల ఫ్లాప్ షో కొనసాగుతోంది. ప్రస్తుతం దేశవాళీ క్రికెట్‌లో కూడా టీమిండియా స్టార్లు పరుగుల కోసం పాకులాడుతున్నారు. ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపికైన భారత జట్టులోని టాప్-5 బ్యాట్స్‌మెన్ గురువారం (జనవరి 23) రంజీ పోరులో అడుగుపెట్టారు. ఈ ఐదుగురు బ్యాట్స్‌మెన్‌లో ఒక్క బ్యాట్స్‌మెన్ మాత్రమే రెండంకెల స్కోరును దాటగలిగాడు. ఐదుగురు బ్యాట్స్‌మెన్‌లు కలిసి మొత్తం 23 పరుగులు చేశారు. జనవరి 23 నుంచి ప్రారంభమైన రంజీ ట్రోఫీ రెండో రౌండ్‌లో ముంబయి వర్సెస్ జమ్మూకశ్మీర్ మ్యాచ్‌పైనే అందరి చూపు పడింది. చాలా కాలం తర్వాత భారత జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ దేశవాళీ క్రికెట్‌లోకి పునరాగమనం చేయడమే ఇందుకు కారణం. రోహిత్‌పై చాలా అంచనాలు ఉన్నాయి. కానీ రోహిత్ పరుగులు చేయడంలో విఫలమయ్యాడు. 19 బంతులు ఆడిన రోహిత్ 3 పరుగులు మాత్రమే చేసి నిష్క్రమించాడు. కంగారూ గడ్డపై ఫామ్‌లో కనిపించిన యశస్వి జైస్వాల్ కూడా నిరాశపరిచి కేవలం 4 పరుగులు చేసి పెవిలియన్ బాట పట్టాడు. పంజాబ్‌కు ఆడుతున్న శుభమాన్ గిల్ ఫామ్ కూడా ఇలాగే ఉంది. గిల్ కేవలం 4 పరుగులకే పెవిలియన్ బాట పట్టాడు. ఇదే సమయంలో ఢిల్లీకి ఆడేందుకు వచ్చిన రిషబ్ పంత్ అతికష్టమ్మీద ఖాతా తెరిచి ఒక్క పరుగు మాత్రమే చేసి వెనుదిరిగాడు. దేశవాళీ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసి ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో చోటు దక్కించుకున్న శ్రేయాస్ అయ్యర్ కూడా 11 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్‌ను టీమ్ ఇండియా గెలవడానికి సహాయపడే బాధ్యత ఈ ఐదుగురు బ్యాట్స్‌మెన్‌పై ఉంది. మరీ ఇలాంటి ఫామ్‌తో ఛాంపియన్స్ ట్రోఫీలో ఈ ఆటగాళ్లు ఎలా రాణిస్తారో చూడాలి.

## మనోజ్ తివారీ సంచలన వ్యాఖ్యలు



మనోజ్ తివారీ.. టీమిండియా కోచ్ గౌతమ్ గంభీర్ మధ్య గొడవలు జరుగుతున్నాయనే వార్తలు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నాయి. మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ తన అనేక ఇంటర్వ్యూలలో గౌతమ్ గంభీర్‌పై విమర్శలు చేశాడు. ఈ ఎపిసోడ్‌లో ఇద్దరు ఆటగాళ్ల మధ్య ఈ వివాదం ఎప్పుడు మొదలైందనే ప్రశ్న అందరి మదిలో మెదులుతోంది. ఇప్పుడు ఈ సమాధానానికి స్వయంగా మనోజ్ తివారీ సమాధానం ఇచ్చాడు. తనకు, గౌతమ్ గంభీర్‌కు మధ్య ఎందుకు గొడవ జరిగిందో చెప్పాడు. భారత మాజీ బ్యాట్స్‌మెన్ మనోజ్ తివారీ తన ప్రకటనలతో తరచుగా వార్తల్లో నిలుస్తుంటాడు. మనోజ్.. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ గురించి పెద్ద వార్త వెల్లడించాడు. మనోజ్ తివారీ భారత్ తరఫున 12 వన్డేలు, 3 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. గౌతమ్ గంభీర్ ఓ సందర్భంగా తన తల్లి, సోదరిని తిట్టాడని మనోజ్ ఒక ఇంటర్వ్యూలో చెప్పాడు. ఇదే విషయమై ఒకరోజు గౌతమ్‌కి తనకి మధ్య గొడవ కూడా జరిగిందని పేర్కొన్నాడు. 2015 రంజీ ట్రోఫీ సమయంలో తనకు, గంభీర్ మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నట్లు మనోజ్ తివారీ తెలిపాడు. మనోజ్ తివారీ వన్డేల్లో 287 పరుగులు చేశాడు. టీ20లో 15 పరుగులు మాత్రమే చేయగలిగాడు. కానీ ఐపీఎల్‌లో మనోజ్ కెరీర్ బాగానే సాగింది. అతను 98 మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో మనోజ్ 1695 పరుగులు చేశాడు. ఇందులో 7 అర్ధ సెంచరీలు కూడా ఉన్నాయి. టీమిండియా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌పై మనోజ్ తివారీ ఇలాంటి విమర్శలు చేయటం ఇదే మొదటిసారి కాదు. ఇటీవల ఆసీస్ పర్యటన తర్వాత కూడా గంభీర్‌పై తివారీ సంచలన వ్యాఖ్యలు చేశాడు. గంభీర్‌కు కోచ్ పదవి అనుభవం లేదని అన్నాడు. అంతేకాకుండా గంభీర్ పైకి ఒకటి మాట్లాడతాడని అన్నాడు. ఇకపోతే గంభీర్ కోచ్ అయిన తర్వాత టీమిండియా స్వదేశంలో న్యూజిలాండ్‌తో 3-0తో సిరీస్‌ను కోల్పోయిన విషయం తెలిసిందే. అలాగే ఆసీస్ పర్యటనలో భారత్ జట్టు 3-1తో ఓడిన విషయం తెలిసిందే. దీంతో గంభీర్ కోచ్ పదవిపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి.

## రంజీ ట్రోఫీలో రెచ్చిపోయిన రవీంద్ర జడేజా..



రంజీ ట్రోఫీ 2024-25 రెండో దశలో రవీంద్ర జడేజా స్పిన్ మాయాజాలం కనిపించింది. ఢిల్లీపై జడేజా 5 వికెట్లు తీశాడు. ఈ మ్యాచ్‌లో రిషబ్ పంత్‌ను కూడా జడేజా అవుట్ చేశాడు. రంజీ ట్రోఫీ 2024-25లో ఈరోజు ఢిల్లీ-సౌరాష్ట్ర మధ్య మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌లో రిషబ్ పంత్, రవీంద్ర జడేజా కూడా ఆడుతున్నారు. ఢిల్లీ వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్ తొలి ఇన్నింగ్స్‌లో నిరాశపర్చగా.. సౌరాష్ట్ర ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా అద్భుతంగా రాణించాడు. జడేజా తొలి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు తీసి ఢిల్లీ బ్యాట్స్‌మెన్‌ను ఇబ్బందుల్లోకి నెట్టాడు. సౌరాష్ట్ర అద్భుత బౌలింగ్ ముందు ఢిల్లీ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 188 పరుగులకే కుప్పకూలింది. ఢిల్లీ తరఫున బ్యాటింగ్ చేసిన కెప్టెన్ ఆయుష్ బదోనీ అత్యధిక ఇన్నింగ్స్‌లో 60 పరుగులు చేశాడు. ఇది కాకుండా యష్ ధుల్ 44 పరుగులు, మయాంక్ 38 అజేయంగా రాణించారు. సౌరాష్ట్ర బౌలింగ్‌లో రవీంద్ర జడేజా అద్భుత ప్రదర్శన చేశాడు. బౌలింగ్‌లో జడేజా 17.4 ఓవర్లలో 66 పరుగులిచ్చి 5 ముఖ్యమైన వికెట్లు పడగొట్టాడు. దీంతో ఢిల్లీ జట్టు 200 స్కోరును కూడా అందుకోలేకపోయింది. రవీంద్ర జడేజాతో పాటు ధర్మేంద్ర జడేజా కూడా అద్భుతంగా బౌలింగ్ చేసి 19 ఓవర్లలో 63 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. గతంలో రవీంద్ర జడేజా ఆస్ట్రేలియా పర్యటనలో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో నిరాశపర్చాడు. ఈ సిరీస్‌లో జడేజా బ్యాట్‌తో కచ్చితంగా రాణించినప్పటికీ.. బౌలింగ్‌లో జడేజా ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోయాడు. ఇప్పుడు జడేజా కూడా 2025 ఛాంపియన్స్ ట్రోఫీకి టీమ్ ఇండియాలో ఎంపికయ్యాడు. ఇలాంటి పరిస్థితుల్లో జడేజా మళ్లీ ఫామ్‌లోకి రావడం టీమ్‌ఇండియాకు మంచి సంకేతాలు ఇస్తోంది.

## ఇంగ్లాండ్‌తో రెండో టీ20.. మహ్మద్ షమీ దూరం?



కోల్‌కతా వేదికగా భారత్-ఇంగ్లండ్ మధ్య తొలి మ్యాచ్ జరిగింది. ఈ పోరులో టీం ఇండియా 7 వికెట్ల తేడాతో గెలిచింది. అయితే ఈ మ్యాచ్‌లో టీమ్ ఇండియా ప్లేయింగ్ ఎలెవన్‌ని చూసి అభిమానులు ఒకింత ఆశ్చర్యానికి గురయ్యారు. ఎందుకంటే ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీకి ప్లేయింగ్ ఎలెవన్‌లో అవకాశం రాలేదు. ఇప్పుడు రెండో టీ20 మ్యాచ్ చెన్నైలో జరగనుంది. ఈ మ్యాచ్‌లో కూడా మహ్మద్ షమీ ఆడటం కష్టమని తెలుస్తోంది. దీనికి ప్రధాన కారణం కూడా వెలుగులోకి వస్తోంది. మహ్మద్ షమీ చాలా కాలం తర్వాత టీమ్ ఇండియాకు తిరిగి వచ్చాడు. కానీ ఈ బౌలర్ మొదటి మ్యాచ్ ఆడలేకపోయాడు. ఆ తర్వాత షమీ రెండో టీ20 మ్యాచ్‌లో ఆడగలడని అభిమానులు ఆశిస్తున్నారు. అయితే షమీ ఆడటంపై జట్టు ఇంకా నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది. అయితే చెన్నై ప్లేయింగ్ ఎలెవన్‌కి కూడా షమీ దూరంగా ఉండే అవకాశం ఉంది. మొదటి టీ20 మ్యాచ్‌లో ఫాస్ట్ బౌలర్‌ను జట్టుకు దూరంగా ఉంచారు. దీనికి అతని ఫిట్‌నెస్ కారణమని ఊహాగానాలు వచ్చాయి. అయితే, జట్టు కాంబినేషన్ కారణంగా షమీ తప్పుకోవాల్సి వచ్చిందని కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ చెప్పాడు. అయితే చెపాక్‌లో ఫాస్ట్ బౌలర్లకు పెద్దగా సహాయం లభించనందున షమీ చెన్నై మ్యాచ్‌కు కూడా దూరంగా ఉండవచ్చు. ఇలాంటి పరిస్థితిలో మరోసారి అర్ష్‌దీప్ సింగ్, హార్దిక్ పాండ్యా.. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌కు ప్రధాన ఫాస్ట్ బౌలర్లుగా మారవచ్చు. రెండో టీ20 జనవరి 25న జరగనుంది. ఈ మ్యాచ్‌లో స్పిన్ బౌలర్ వాషింగ్టన్ సుందర్‌కు ప్లేయింగ్ ఎలెవన్‌లో అవకాశం దక్కవచ్చు. చెపాక్ పిచ్ స్పిన్‌కు అనుకూలమైనది కాబట్టి ఈ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఒకవేళ సుందర్‌కు ప్లేయింగ్ ఎలెవన్‌లో అవకాశం వస్తే.. ఏ ఆటగాడు తప్పుకుంటాడనేది ఆసక్తికరంగా మారింది.

# మణికొండలో ప్రజానిధుల దుర్వినియోగ ప్రయత్నం



**రాజేంద్ర నగర్ శాసనసభ పరిధి ప్రజా బలం ప్రతినిధి 24** జనవరి 2025మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని సెక్రటేరియట్ కాలనీ రోడ్డు లోని డివైడర్ (మీడియన్) లో ఆనందా హోమ్స్ వారి యొక్క అడ్వర్టైజ్ మెంట్ బోర్డులతో పాటు మొక్కల నిర్వహణ కాంట్రాక్టు కూడా పొంది ఉన్నారని మునిసిపల్ అధికారులు తెలిపిన దరిమిలా అట్టి నిర్వహణ కూడా సరిగా చేయడం లేదని గతంలో మునిసిపల్ అధికారుల దృష్టికి తేవడం జరిగినది, ఈ విషయమై మొక్కల నిర్వహణ నేడు మునిసిపల్ సిబ్బంది చేయడం వలన మణికొండలో ప్రజానిధుల దుర్వినియోగ ప్రయత్నంలో భాగంగా ఏ లెక్కన ఇట్టి పనులు చేస్తున్నారో వివరముగా ప్రజలకు స్పష్టంగా తెలియ పరచాలసిన బాధ్యత మునిసిపల్ అధికారులు పైన ఉన్నదని, ఇట్టి పని చేయడానికి కాంట్రాక్టు ఉన్ననూ మళ్ళీ తిరిగి బిల్లులు వసులు చేయడానికి ఏమైనా ప్రయత్నాలు జరుగుతున్నవా అని సందేహం వక్త పరస్తున్న భారత రాష్ట్ర సమితి మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ప్రజల తరపున డిమాండ్ చేయడం, ఈ విషయంలో స వివరముగా ప్రజలకు తెలియ చేయమని పత్రికా ముఖంగా అధికారులను అడుగడం జరిగినది.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయి

## తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి




**ప్రజాబల ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జనవరి 24:**అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తున్నాం అలాగే ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తో పాటు రైతు భరోసా ప్రతి రైతుకు సాగు చేస్తున్న ప్రతి ఎకరాకు అందిస్తామని, రాజకీయాలకు అతీతంగా అర్హులైన వారికి ప్రతి ఇల్లు లేని స్థలమున్న, స్థలం లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు అందించేందుకు ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని శామీర్ పేట మండల కేంద్రంలో ప్రజా పాలన గ్రామసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు.

శుక్రవారం శామీర్ పేట లోని గ్రామసభలో తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ఈనెల 26 నుండి ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు, భూమిలేని రైతులకు నెలకు ?1000 ఆర్థిక సాయం లాంటి ఆరు గ్యారంటీల్లో మిగిలిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలుపరుస్తుందన్నారు. మేడ్చల్ జిల్లాలో 4,104 మంది రైతులకు 28 కోట్ల రుణమాఫీ జరిగింది. ఘట్కేసర్, పూడూరు, దుండిగల్ సహకార సంఘాల ఆడిట్ నేపథ్యంలోని ఇబ్బందులతో త్వరలో మరో 2 వేల మంది రైతులకు రుణమాఫీ అవుతుందని, శామీర్ పేట మండలంలో 550 మంది రైతులకు 4 కోట్ల రుణమాఫీ జరిగిందని, శామీర్ పేట గ్రామంలో 117 మంది రైతులకు 78 లక్షల రుణమాఫీ జరిగిందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తున్నాం అలాగే ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తో పాటు రైతు భరోసా ప్రతి రైతుకు సాగు చేస్తున్న ప్రతి ఎకరాకు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, ఎంపిడిఒ మమతా బాయి తదితరులు పాల్గొన్నారు.

# కిక్ బాక్సింగ్ క్రీడాకారులకు అత్యుత్తమ పురస్కారం



**సంగారెడ్డి జనవరి 24 ప్రజ బలం ప్రతినిధి:** జిల్లా కేంద్రంలోని పట్టణానికి చెందిన పలువురు విద్యార్థులకు మార్షల్ ఆర్ట్స్ లో అత్యుత్తమ పురస్కారాలు దక్కాయి. ఈరోజు హైదరాబాద్ పట్టణంలో గల బిర్లా మందిర్ సైన్స్ మ్యూజియం లో కేశవ్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ రైసింగ్ స్టార్ మార్షల్ ఆర్ట్స్ పురస్కారాలు ఎం. రిత్విక్, ఎం.విశ్వేశ్వర్ లు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో దేశ నలుమూలల నుంచి, 14 ఇతర దేశాల నుంచి మార్షల్ ఆర్ట్స్ కు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఇంతటి ఉత్తమ పురస్కారాలు తమ విద్యార్థులకు దక్కినందుకుగాను శిక్షకుడు పోచయ్య, తల్లిదండ్రులు క్రీడాకారులను అభినందించారు.

## సులబ్ కాంప్లెక్స్ ల కూల్చివేతను సింగరేణి యాజమాన్యం అడ్డుకోవాలి

## సింగరేణి సులబ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డి. బ్రహ్మానందం




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జనవరి 24:**సింగరేణి యాజమాన్యం గత 30 సంవత్సరాలు కింద రామన్ కాలనీ, అంగడి బజార్ ఏరియాలో నిర్మించిన సులబ్ కాంప్లెక్స్ ల ను రైల్వే అధికారులు కూల్చివేస్తామని అక్కడ పనిచేసే సులబ్ వర్కర్స్ ను బెదిరిస్తున్నారని సింగరేణి సులభ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డి బ్రహ్మానందం ఉన్నారు. శుక్రవారం సింగరేణి ఎస్సీ.ఈ కి సులం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి భూమిలో నిర్మించిన సులబ్ కాంప్లెక్స్ లను రైల్వే అధికారులు ఈ భూమి మాది అని అంటున్నారని ఆయన తెలిపారు. సింగరేణి అక్రమంగా రైల్వే భూమిలో సులబ్ కాంప్లెక్స్ లను నిర్మించిందని, సులబ్ కాంప్లెక్స్ లను కూల్చివేత ద్వారా రెండు కుటుంబాలు నిరుద్యోగులుగా మారుతున్నారన్నారు. పొట్టకూటి కోసం కటిక దరిద్రంలో మగ్గుతు, సమాజంలో ఎవరు చేయలేని పని చేస్తూ జీవిస్తున్న రెండు కుటుంబాలు ఉపాధి కోల్పోయి రోడ్డు మీద పడే అవకాశాలు ఉన్నాయన్నారు. సింగరేణిలో కొత్తగా ఉపాధి అవకాశాలు వచ్చే అవకాశాలు కూడా లేవు రైల్వే అధికారులు సులబ్ కాంప్లెక్స్ లను కూల్చి వేస్తే ప్రశాంతంగా జీవిస్తున్న సులబ్ వర్కర్స్ కుటుంబాలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు. కనుక సింగరేణి యాజమాన్యం రైల్వే అధికారులతో చర్చించి సులబ్ కాంప్లెక్స్ లను కూల్చివేయకుండా అడ్డుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సులబ్ వర్కర్స్ యూనియన్( ఐ.ఎఫ్. టి. యూ) రీజియన్ అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్, రీజియన్ ఉపాధ్యక్షులు గజ్జి మల్లేష్, నాయకులు ముత్యాల వెంకటేష్, మేకల,

# నారాయణఖేడ్ ఏరియా ఆసుపత్రిలో గాయపడిన అంగన్వాడి చిన్నారులను పరామర్శించిన కలెక్టర్

## బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాము.

## .... జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.







**సంగారెడ్డి జనవరి 24 ప్రజ బలం ప్రతినిధి:** నారాయణఖేడ్ మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన అంగన్వాడి కేంద్రం నిర్వహించే భవనం పైకప్పు పెచ్చులూడి పడడంతో అంగన్వాడీ కేంద్రంలో చదువుతున్న ఐదుగురు చిన్నారులు గాయల పాలయ్యారు. వీరిని వెంటనే అధికారులు నారాయణఖేడ్ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించారు. విషయం తెలిసిన కలెక్టర్ క్రాంతి వల్లూరు నారాయణఖేడ్ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులను పరామర్శించారు.

చిన్నారులకు చిన్న గాయాలయ్యాయని వారికి మెరుగైన చికిత్స అందించడం జరిగిందని తెలిపారు. ముగ్గురిని డిశ్చార్జ్ చేయడం జరుగుతుందని, మిగతా ఇద్దరినీ అబ్జర్వేషన్ లో పెట్టి డిశ్చార్జ్ చేయడం జరుగుతుందని తెలిపారు.

చిన్నారుల తల్లిదండ్రులతో కలెక్టర్ మాట్లాడారు. చిన్నారుల ఆరోగ్య పరిస్థితి బాగుందని ధైర్యం చెప్పారు.

ఈ ఘటనపై విచారణకు ఆదేశించడం జరిగింది. బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఆమె వెంట అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, బి డబ్ల్యు ఓ వసంతకుమారి, ఆర్డీవో అశోక్ చక్రవర్తి , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మందమర్రి మున్సిపల్ ఎన్నికలు జరిపించేలా చర్యలు తీసుకోవాలి

## కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి కి ఎన్నికల సాధన కమిటీ వినతి





ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జనవరి 24: మందమర్రి మున్సిపల్ ఎన్నికల సాధన కమిటీ ఆధ్వర్యంలో మందమరి మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డిని అదేవిధంగా అదిలాబాద్ ఎంపీ నగేష్ ని కలిసి వినతి పత్రాలు అందజేశారు. మందమర్రి మునిసిపల్ ఎన్నికలు జరిగే విధంగా పాలకవర్గం ఏర్పడే విధంగా చూడాలని చెప్పగా వాళ్లు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్నికల సాధన కమిటీ కన్వీనర్ అందుగుల శ్రీనివాస్, కో - కన్వీనర్స్ మేడిపల్లి సంపత్, దీవి దీక్షితులు, బండారి సూరిబాబు, మాయా రమేష్, కొంగల తిరుపతి రెడ్డి, ఓ రాజశేఖర్, మద్ది శంకర్, సంజీవరావు, ఆర్ వెంకన్న,ఈశ్వర్, ఓ రాయమల్లు, అఖిలేష్ పాండే, మాయ చంద్రశేఖర్ లు పాల్గొన్నారు.

# మైనారిటీ రెసిడెన్షియల్ లో ప్రవేశాలకు దరఖాస్తులు




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జనవరి 24 :**బెల్లంపల్లి పట్టణంలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల మరియు కళాశాలలో 2025 - 26 విద్యా సంవత్సరంలో ప్రవేశానికి గాను మైనారిటీ మరియు మైనారిటీ యేతర విద్యార్థుల నుండి దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఎండి నీలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుల నమోదు కొరకు అధికారిక వెబ్సైట్ %tgmreistelangana.cgg.gov.in% నీ లేదా కళాశాల పని దినాలలో సంప్రదించవచ్చని ఆమె తెలిపారు ఈనెల 18 నుండి ఫిబ్రవరి 28 వరకు ఆన్లైన్లో నమోదు చేసుకోవచ్చని ఆమె తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం



ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జనవరి 24:మందమర్రి పట్టణంలోని జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం చెందింది. పట్టణ ఎస్సై ఎస్. రాజశేఖర్ సంఘటన వివరాలను తెలియజేశారు. బస్టాండ్ ప్రాంతానికి చెందినపిల్లలమర్రి లలిత, భర్త శంకర్,( 58) సంవత్సరాలు,వృత్తి: కూలి, మృతురాలు మందమర్రి ఓల్డ్ బస్టాండ్ దగ్గర కూరగాయలు తీసుకొని ఇల్లందు క్లబ్ ముందర రోడ్డు దాటుతూ ఉండగా మంచిర్యాల వైపు నుండి బెల్లంపల్లి వైపుకు వెళుతున్న లారీ %టూ 29ుదీ% 9963 యొక్క డ్రైవర్ అతివేగంగా జాగ్రత్తగా మరియు నిర్లక్ష్యంగా నడిపి మహిళలు ఢీకొట్టడంతో ఆమె తీవ్రగాయాలతో అక్కడికక్కడే మరణించిందని ఆయన తెలిపారు. మృతురాలి పెద్దకొడుకు పిల్లలమర్రి నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మట్టి లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

మృతరాలకి ఇద్దరు కొడుకులు ఒక కూతురు సంతారంగా ఉన్నారు. 28 సంవత్సరాలకు భర్త కూడా చనిపోయాడు.

# తూప్రాన్ జాతీయ జెండా వద్ద మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన తుముకుంట నర్సారెడ్డి.

## గాంధీజీ ఆశయాలు కొనసాగిద్దాం - తుముకుంట నర్సారెడ్డి.

## హాజరైన మున్సిపల్ చైర్మన్ జ్యోతి కృష్ణ.

**తూప్రాన్, జనవరి,24. ప్రాజబలం ప్రతినిధి :-** భారత దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహాత్మా గాంధీ గారి ఆశయాలను కొనసాగిస్తామని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తుముకుంట నర్సారెడ్డి తెలిపారు.

తూప్రాన్ పట్టణం, గాంధీనగర్ లోని జాతీయ జెండా వద్ద శుక్రవారం ఉదయం మహాత్మా గాంధీ విగ్రహాన్ని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుముకుంట నర్సారెడ్డి, తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ జ్యోతి కృష్ణ తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ ఆంగ్లేయుల పాలననుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు మోహన్ దాస్ కరంచంద్ గాంధీ అని అన్నారు. దేశ ప్రజలు అతన్ని మహాత్ముడని, జాతిపిత అని గౌరవిస్తారన్నారు. సత్యము, అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలు అని తెలిపారు. సహాయ నిరాకరణ, సత్యాగ్రహము అతని ఆయుధాలు కాబట్టి నేటికీ అందరం గాంధేయ మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. చేత కర్రబట్టి, నూలు వడకి, మురికివాడలు శుభ్రం చేసి అన్ని మతాలూ, కులాలూ ఒకటే అని చాటిన గొప్ప వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుముకుంట నర్సారెడ్డి తోపాటు తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కౌన్సిలర్ లు కోడిప్యాక నారాయణ గుప్త, పల్లెర్ల రవీందర్ గుప్త, జిన్నా భగవాన్ రెడ్డి, రామునిగారి శ్రీశైలం గౌడ్, రవీందర్ రెడ్డి, మత్స్య శాఖ డైరెక్టర్ గడప దేవేందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ కౌన్సిలర్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త, సీనియర్ నాయకులు నేత మహేందర్ రెడ్డి, నాగులపల్లి వేమారెడ్డి, ర్యాకల కృష్ణ గౌడ్, ఆకుల శ్రీరాములు, బజారు విశ్వారాజు, రామునిగారి చిన్న నాగరాజుగౌడ్, దుర్గం నాగేష్, ధనరాజ్, ఉమర్, అశ్ను, షరీఫ్, ఆబోతుపల్లి కే.నర్సింలు, టి.ఎన్.శ్రీనివాస్, తిరుపతి రెడ్డి , వంశిధర్ రెడ్డి, మామిండ్ల లింగం, రాం రాజు వెంకట గోపాల కృష్ణ, కోడీప్యాక టక్కయ్య గుప్త, బొంది సిద్దిరాములు గౌడ్, కృష్ణారెడ్డి, సర్గల నర్సింలు, సాధ వెంకటరాములు, బోల్లు నాగులు, దామోదర్ రెడ్డి, కోవురి శ్రీనివాస్ గుప్త, చందా నారాయణగుప్త, ఉప్పల నర్సింలుగుప్త, కోడిప్యాక లక్ష్మణ్ రావుగుప్త, దుర్గం నగేష్, బాబు, స్వామి, అజయ్, జింక మల్లేష్, మామిండ్ల శ్రీనివాస్, నందాల శ్రీధర్, దివాన్ రోషన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన గ్రామసభ 15వ వార్డులో అనూహ్య స్పందన.

## కౌన్సిలర్ రామునిగారి శ్రీశైలంగౌడ్ ఆధ్వర్యంలో భారీగా హాజరైన ప్రజలు.




**తూప్రాన్, జనవరి, 24. ప్రాజబలం ప్రతినిధి.** ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గ్రామ సభకు తూప్రాన్ మున్సిపల్ 15వ వార్డ్ లో ప్రజలనుంచి అనూహ్య స్పందన లభించిందని కౌన్సిలర్ రామునిగారి శ్రీశైలంగౌడ్ అన్నారు. శుక్రవారం ఉదయం చాకలి వాడ హనుమాన్ దేవాలయం వద్ద 15వ వార్డు లో గ్రామ సభ నిర్వహించి ప్రజలనుంచి ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, పెన్షన్, నల్లా కనెక్షన్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకం లకు సంభందించి ప్రజలు స్వచ్ఛందంగా క్యూ కట్టి దరఖాస్తులు సమర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జ్యోతి కృష్ణ, కౌన్సిలర్ రామునిగారి శ్రీశైలం గౌడ్, అలాం ఖాన్, బజారు రవీంద్ర, లక్ష్మణ్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్.సి ఎంప్లాయిస్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన జి.యం



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జనవరి 24:** మందమర్రి ఏరియా సింగరేణి ఎస్సీ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్ ను మందమర్రి ఏరియా జిఎం జి దేవేందర్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ డివిజన్లో కార్మికులంతా కృషిచేసి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తిని సాధించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం వెంకటేశ్వర్లు, ఐ ఈ డి రాజన్న, శ్యాంసుందర్ పీఎం, ముల్కల రాజలింగు, ఎస్సీ అసోసియేషన్ మందమర్రి ఏరియా ఉపాధ్యక్షులు దాసరి సుదర్శన్, కేంద్ర కమిటీ ప్రచార కార్యదర్శి వాసాల శంకర్, భూపెల్లి కనకయ్య, ఏరియా కార్యదర్శి వై శ్రీనివాస్, పోషన్న, శనిగారపు రాజేష్, దాసరి ఎల్లారం, నాయిని శంకర్, రాజేందర్, పులిపాక సంపత్ లు పాల్గొన్నారు.

## పారదర్శకంగా సర్వే నిర్వహించి న్యాయం చేయండి

## -ప్రభుత్వానికి నేతాజీ ప్లాట్స్ ఓనర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి



న్యాయస్థానం ఆదేశాల మేరకు పారదర్శకంగా రీ సర్వే నిర్వహించి బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి అమీన్పూర్ నేతాజీ ప్లాట్స్ ఓనర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాగేశ్వరరావు, ఉపేంద్ర లు మాట్లాడారు. 1980 వ దశకంలో చిరు ఉద్యోగాలు చేసుకునే తామంతా బ్యాంకుల నుంచి రుణాలు పొంది సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ గ్రామం సర్వే నెంబర్ 130 నుంచి 135 లలోని స్థలాలను కొనుగోలు చేశామని తెలిపారు. తమ స్థలాలకు సమీపంలో ఉన్న భూములను కొనుగోలు చేసిన కృష్ణంరాజు అక్రమంగా తమ స్థలాలను ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఈ విషయమై తాము 2006 లో న్యాయస్థానాన్ని ఆశ్రయించినట్లు తెలిపారు. విచారణ జరిపిన న్యాయస్థానం సమగ్ర సర్వే నిర్వహించి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. కాగా నల్గొండ జిల్లాకు చెందిన ఓ ప్రజా ప్రతినిధి ఒత్తిళ్లతో అధికారులు కబ్జా కు యత్నిస్తున్న వ్యక్తికి అనుకూలంగా సర్వే నిర్వహించారని ఆరోపించారు. శాశ్వత ల్యాండ్ మార్కింగ్ నుంచి నిర్వహించాల్సిన సర్వేను అందుకు విరుద్ధంగా నిర్వహించడంతో తాము అడ్డుకునేందుకు ప్రయత్నించామని తెలిపారు. కాగా స్థానిక పోలీసులు బాధితులైన తమనే అడ్డుకున్నారని వాపోయారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని ఎలాంటి ఒత్తిళ్లకు లొంగని అధికారిచే రి సర్వే నిర్వహించి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. ప్రభుత్వం స్పందించకుంటే కుటుంబాలతో సహా ఆత్మహత్యలకు పాల్పడాల్సిన దుస్థితి ఏర్పడుతుందని కన్నీరు మున్నీరు అయ్యారు.

# జాతీయ బాలిక దినోత్సవం



**రాజన్న సిరిసిల్ల జిల్లా, జనవరి -24 (ప్రజాబలం)** జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకుని ఈరోజు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల-కళాశాల నర్మాలలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి పి లక్ష్మీరాజం ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో బాలికల కోసం కాస్మోటిక్ చార్జీలు మెస్ ఛార్జీలు పెంచడం జరిగిందని వివరించారు. అలాగే ప్రతి హాస్టల్ కు స్పెషల్ ఆఫీసర్ను కేటాయించి ఆహారం మంచి నాణ్యమైన ఆహారం అందించేలాగా ఏర్పాట్లు కావించారు. అలాగే అన్ని రకాల పాఠశాలలో ఒకే రకమైనటు వంటి నూతన భోజన పట్టిక- డైట్ మెనూ ప్రకటించడం జరిగింది. పోషకాహారం యొక్క ప్రాముఖ్యతను గుర్తించి విద్యార్థులకు నెయ్యి, చికెన్, మటన్ అలాగే వెజిటేబుల్ సంబంధించినటువంటి అంశాలలో వినూత్నమైన విప్లవాత్మకమైన మార్పులను ప్రవేశపెట్టడం జరిగింది. దానికి అనుగుణంగా డైట్ చార్జీలను కూడా పెంచడం జరిగింది. అలాగే మహిళల భద్రత కోసం బాలికల భద్రత కోసం నిరంతరం షీ టీంలు, ఫాస్ట్ ట్రాక్ కోర్టు లు పనిచేస్తున్నాయి. అలాగే చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు సహా బాలికలు మహిళల సంరక్షణ కోసం అనేక పథకాలు ప్రకటించడం జరిగింది. వాటిలో గృహజ్యోతి, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇల్లు ఇలా ప్రతి పథకంలో మహిళా భాగస్వామ్యానికి పెద్దపీట వేయడం జరుగుతుందని వివరించారు. అలాగే ప్రతి నియోజకవర్గంలో ప్రతి మండలంలో కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తూ వాటన్నింటిలో ఉపాధ్యాయుల నియామకం చేపట్టడం జరిగింది. అలాగే ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ లను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇలా మహిళలకు పిల్లలకు అభ్యున్నతి కోసం అనేక పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగింది అని వివరించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం తరఫున బాలికల కోసం బేటి బచావో బేటి పడావో, సుకన్య సమృద్ధి యోజన లాంటి పథకాలు లింగ వివక్షతను అరికట్టడానికి మహిళల సాధికారికత పెంపొందించడానికి కృషి చేయడం జరుగుతున్నది.. అలాగే రాజ్యాంగం ద్వారా మహిళలకు ఇచ్చిన ప్రత్యేక హక్కులు వివిధ చట్టాల ద్వారా మహిళల కోసం తీసుకున్న ప్రత్యేక చట్టాలు మహిళల కోసం ఉన్న ప్రత్యేక పథకాలను విద్యార్థులకు వివరించడం జరిగింది. బాలికలు మహిళలకి ఆపద సమాయాల్లో 24 గంటలు ఉచితంగా మహిళా శిశు సంక్షేమ శాఖ టోల్ ఫ్రీ నెంబర్స్ అయినా చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, మహిళా హెల్ప్ లైన్ నెంబర్ 181 తక్షణమే సహాయాన్ని అందిస్తాయని తెలిపారు. తదనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న విద్యార్థినిలకు బహుమతులు అందించడం జరిగింది. అలాగే ఎందరో మహిళలు ఆదర్శవంతంగా అనేకమైనటువంటి రంగాలలో కృషిచేసి సమాజం యొక్క అభ్యున్నతికి తోడ్పడుతున్నారని మహిళల సేవలను కొనియాడారు. కాబట్టి ప్రతి ఒక్కరూ బాలికలను చదివించాలి బాలికలను రక్షించాలి అనే నినాదంతో ప్రతి ఇంటి నుండి మార్పు మొదలుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఉమారాణి, ప్రిన్సిపల్ సృజన, డిహబ్ కోఆర్డినేటర్ రోజా, సిబ్బంది దేవిక, రమ్య, సఖి సిబ్బంది, ఐసిడిఎస్ సూపర్వైజర్ రేణుక, వైస్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు

## వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రి నీ సందర్శించిన కేంద్ర బృందం.




**రాజన్న సిరిసిల్ల జిల్లా ,జనవరి -23 (ప్రజాబలం)** వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రి నీ సందర్శించిన కేంద్ర బృందం. ఈరోజు పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ కి చెందిన కేంద్ర వైద్య బృందం వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రి నీ సందర్శించి ఇక్కడ అందుతున్న వివిధ రకాల సేవలను పలు రికార్డులను పరిశీలించారు. అందుతున్న సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఇందులో కేంద్ర బృందం నుండి డా. ఫ్రాన్సిస్ జేవియర మరియు డా. డాంగ్, ఆసుపత్రి సూపరంటెండెంట్ డా. పెంచలయ్య, డా. సుభాషిణి, నర్సింగ్ సూపెరిండెంట్లు అంజమ్మ, సుందరి, సంజీత, నాగరాజు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బస్తి దవాఖాన సేవలపై సమీక్ష

### మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి

### డా. టి. రఘునాథ్ స్వామి



ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనవరి 23 మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా , మల్కాజ్గిరి డివిజన్ పరిధిలోని అన్ని బస్తీ దవాఖానలోని వైద్య అధికారులతో, అంతాయిపల్లిలోని ఇంటిగ్రేటెడ్ జిల్లా కార్యాలయాల సముదాయంలోని జిల్లా వైద్య అధికారికార్యక్రంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్షలో బస్తీ దవాఖానాల రోజువారీ ఔట్ పేషెంట్ లెక్క, ప్రస్తుతం ఉన్న హైపర్‌టెన్షన్ మరియు డయాబెటిస్ మెల్లిటస్ కేసుల సంఖ్య. ఫాలో-అప్ కేసుల సంఖ్య.

బస్తీ దవాఖాన లో పరీక్షించిన నమూనాల సేకరణల సంఖ్య. టీ హబ్‌కు పంపిన నమూనాల సంఖ్య, మందుల నిలువలు వివరాలు. ఇ సి జి యంత్రాలు, వైద్యాధికారుల పనితీరు, సమస్య పాలన ప్రజలకు అన్ని సేవలు అందాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ శోభా రాణి, మల్కాజిగిరి డివిజన్‌ల ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారులు, జిల్లా కార్యక్రమ అధికారులు, డాక్టర్ శ్రీదేవి, జాతీయ క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమం , డాక్టర్ గీతా ప్రసాద్, ఏఏఎం డాక్టర్ పద్మావతి, తెలంగాణ డయాగ్నోస్టిక్స్ మినీ హబ్స్ డా. కౌశిక్ - ఏపిఓ, ఎన్సీడీ పాల్గొన్నారు.

## మహారాష్ట్ర జవహర్ నగర్ లో ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు

ముంబయి జనవరి 24 మహారాష్ట్రలోని భండారా జిల్లాలో శుక్రవారం ఉదయం ఘోర ప్రమాదం సంభవించింది. జవహర్ నగర్ లో ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు జరగడంతో పలువురు మృతి చెందారు. పేలుడు తీవ్రతకు ఫ్యాక్టరీ పైకప్పు కూలిపోయింది. పేలుడు శబ్దం ఐదు కిలో మీటర్ల వరకు వినిపించిందని స్థానికులు పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన సమయంలో కంపెనీలో 14 మంది సిబ్బంది పని చేస్తున్నారని కంపెనీ యాజమాన్యం వెల్లడించింది. పోలీసులు, ఎన్‌డిఆర్ఎఫ్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలుచేపట్టారు. ఇప్పటివరకు ఒకరు మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. ఇద్దరిని కాపాడినట్టు సమాచారం ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

## రాజ్యాంగంలో కళాత్మకత, కాలిగ్రఫీపై ప్రత్యేక ప్రదర్శనను ప్రారంభించిన తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ



**ముషీరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** 24%th January, 2025:%భారత రాజ్యాంగం ఆమోదం పొంది 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా 'రాజ్యాంగంలో కళాత్మకత, కాలిగ్రఫీ'పై హైదరాబాద్ లోని విదేశీ వ్యవహారాల శాఖ (ఎంఈఏ) ప్రాంతీయ కార్యాలయాలు, ప్రాంతీయ పాస్ పోర్ట్ కార్యాలయం, ఎంఈఏ శాఖా సచివాలయం ఓ ప్రదర్శనను నిర్వహించాయి.

గౌరవ తెలంగాణ గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ శుక్రవారం ఈ ప్రదర్శనను ప్రారంభించారు. జనవరి 24వ తేదీకి గల చారిత్రక ప్రాధాన్యం ఇక్కడ గమనార్హం. 1950లో ఇదే రోజున భారత రాజ్యాంగ నిర్మాణ సభలోని 284 మంది సభ్యులు చేతితో రాసిన మౌలిక భారత రాజ్యాంగంపై సంతకాలు చేశారు.

భారత రాజ్యాంగం ప్రాథమికమైన చట్టబద్ధమైన పత్రం మాత్రమే కాదు, కాల పరీక్షకు నిలిచిన కళాఖండం కూడా. సుసంపన్నమైన, బహువిధమైన భారతీయ చరిత్రను రాజ్యాంగంలోని సంక్లిష్టమైన కళ ప్రతిబింబిస్తుంది. దేశ సామాజిక-సాంస్కృతిక, పౌరాణిక, ఆధ్యాత్మిక, ప్రాంతీయ, భౌతిక వైవిధ్యాన్ని అది చాటుతుంది. భవిష్యత్ దార్శనికతను రూపొందిస్తూనే ప్రాచీన వారసత్వానికీ ప్రాధాన్యమిస్తూ భారత విశిష్టత అయిన భిన్నత్వంలో ఏకత్వానికి ఇది నిదర్శనంగా నిలుస్తుంది.

భారత రాజ్యాంగ వారసత్వం, రూపకల్పన స్ఫూర్తితో హైదరాబాద్ లోని ప్రాంతీయ పాస్ పోర్ట్ కార్యాలయం గతంలోనే ప్రత్యేక ఎన్వలప్ ను ప్రారంభించిన విషయం గమనార్హం. రాజ్యాంగ ప్రాధాన్యాన్ని శాశ్వతంగా చాటేలా, పాస్ పోర్టులను పంపిణీ చేయడం కోసం ఈ ప్రత్యేక ఎన్వలప్ లను ఉపయోగిస్తున్నారు. గవర్నర్ సందర్శన సమయంలో.. హైదరాబాద్ ఎంఈఏ శాఖ, ప్రాంతీయ పాస్ పోర్ట్ కార్యాలయ కార్యదర్శి, ఐఎఫ్ఎస్ అధికారి శ్రీమతి జె. స్నేహజ ఆయన వెంట ఉన్నారు. భారత మాజీ దౌత్యాధికారులు (విశ్రాంత), పీఐబీ - సీబీసీ అదనపు డైరెక్టర్ శ్రీమతి శ్రుతి పాటిల్ కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఏడాది పొడవునా నిర్వహించే వేడుకల్లో భాగంగా హైదరాబాద్‌లోని ప్రాంతీయ పాస్ పోర్ట్ కార్యాలయంలో ఈ ప్రదర్శన సంవత్సరం మొత్తం జరుగుతుంది.

## ఘనంగా జమ్మికుంట మున్సిపల్ పాలకవర్గ ఆత్మీయ వీడ్కోలు అభినందన సభ




**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జనవరి 24**జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికైన మున్సిపల్ పాలకవర్గ పదవీకాలం ముగుస్తున్నందున వారికి మున్సిపల్ ఛైర్మెన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, కమిషనర్ మొహమ్మద్ అయాజ్ ల అధ్యక్షతన పాలకవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. శుక్రవారం జమ్మికుంట మున్సిపాలిటీ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా పాలకవర్గ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఇందులో ప్రవేశపెట్టిన డంపింగ్ యార్డ్ ప్రహరీ గోడ నిర్మాణానికి 5లక్షలు, పోస్ట్ ఆఫీస్ పక్కనగల వాటర్ ట్యాంక్ ప్రహరీ గోడ, గేట్ కు 2లక్షలు, 2025-26 వార్షిక సంవత్సర ఉద్యోగుల జీతభత్యాలను రెన్వియల్ వంటి 12 అంశాలను పాలకవర్గ సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తక్లపల్లి రాజేశ్వర్ రావు, కమిషనర్ మహమ్మద్ అయాజ్ లు మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి ఎంతగానో పాలకవర్గ సభ్యులు కృషి చేశారని, పది సంవత్సరాల్లో అభివృద్ధి కానీ మున్సిపాలిటైని ఈ పాలకవర్గ హయంలో అభివృద్ధి జరిగిందని వారు తెలిపారు. ఈ పాలకవర్గ అభివృద్ధిలో ఇప్పటికీ ఎప్పటికీ తోడు ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం మున్సిపల్ ఛైర్మెన్. రాజేశ్వర్ రావు, వైస్ చైర్మన్ దేశిని స్వప్న, పాలకవర్గ సభ్యులను శాలువాలతో, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ట్రాన్స్ పోర్ట్ అత్తారింటి నెంబర్ అంకతి శ్రీనివాస్ కి సన్మానం కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ జనవరి 24 :** మంచిర్యాల జిల్లాలోని లక్షెటీపేట మున్సిపాలిటీ మండల కాంగ్రెస్ నాయకులు గన సన్మనం చేసిన రోడ్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ మెంబర్ అంకతి శ్రీనివాసు ను సన్మానించినా నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్ కుమార్ మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న ప్రతీ కార్యకర్తకు కచ్చితంగా న్యాయం జరుగుతుందని దీనికి ఉదాహరణ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంకతి శ్రీనివాస్ ఇటీవల రోడ్డు అథారిటీ మెంబర్ గా పదవి చేపట్టటం జరిగింది.నమ్మిన ప్రతి కార్యకర్త కు మన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు డీసీసీ అధ్యక్షురాలు సురేఖ చూసుకుంటారు అని,ముందు ముందు రోజుల్లో కార్యకర్తలకు స్థానిక సంస్థ ఎన్నికల్లో గాని వారికి తగిన పదవులు కలిపిస్తు వారికీ కచ్చితమైన బావిషతు కలిపిస్తారు మన ఎమ్మెల్యే అని దీనికి ప్రతి కార్యకర్త పార్టీ కోసం పని చేయాల్సిన అవసరం ఉంది గ్రమ స్థాయి నాయకులు కార్యకర్తలు ఇంకా ప్రజల ప్రభుత్వం కార్యకర్త లను కాపాడుకునే పార్టీ కాంగ్రెసు పార్టీ అని కొనియాడారు ఈ కార్యక్రమం లో మున్సిపాలిటీ అధ్యక్షుడు ఎండి ఆరిఫ్ మండల అధ్యక్షులు పింగిలి రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నలిమేల రాజు, అమీర్ మాజీ ఎంపీపీ అన్నం చిన్నాన్న,అమీర్,హాజీ,కిషన్ ఉపాధ్యక్షులు దేవాందర్ రెడ్డి మాజీ ఎంపీటీసీలు సర్పంచులు కార్యాకర్తలు పాల్గొన్నారు.

## రేపటి భవిష్యత్తు కోసం బాలికలను కాపాడుకుందాం జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి అర్పిత మారంరెడ్డి




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 24 :** రేపటి భవిష్యత్తు కోసం బాలికలను కాపాడుకుందామని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి అర్పిత మారంరెడ్డి అన్నారు.జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా మహిళ,శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భేటి బచావో-భేటి పడావో దశాబ్ది ఉత్సవాలలో జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్, జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి నీరటి రాజేశ్వరి,జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్ లతో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ బాలిక రక్షణ కొరకు కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన భేటీ బచావో - భేటీ పడావో కార్యక్రమం 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆడపిల్లలను బతికించుకుందామని,వారిని చదివించుకుని వారి హక్కులను కాపాడుకుందాం అని,బాలికలను స్వేచ్ఛగా ఎదగనిద్దామని అన్నారు. విద్యార్థినులు చదువుపై దృష్టి సారించాలని,ఎన్ని ఆటంకాలు వచ్చిన ఎంచుకున్న లక్ష్యం వైపుగా నడవాలని తెలిపారు. బాలికల రక్షణ కోసం ఏర్పాటు చేసిన చట్టాలు తెలుసుకోవాలని తెలిపారు. అనంతరం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించి, భేటి బచావో- భేటి పడావో సంబంధిత గోడప్రతులు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు చేసిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.భేటి బచావో - భేటి పడావో కార్యక్రమంపై అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. జిల్లాలో భేటీ బచావో-భేటీ పడావో కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని,పాఠశాలలు, కళాశాలలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జి.సి.డి.ఓ.,బాలల పరిరక్షణ సమితి అధికారి ఆనంద్, సి.డి.పి.ఓ.లు,సూపర్ వైజాగ్ అంగన్వాడీ టీచర్లు, విద్యార్థినులు,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫూట్ అండ్ అంకల్ కేంద్రం ప్రారంభం

హైదరాబాద్ అపోలో హాస్పిటల్స్ ఆధ్వర్యంలో హైదరాబాద్ జూబ్లీ హిల్స్లో 'ఫుట్ ఒ అంకిల్ కేర్ కేంద్రం' ప్రారంభమైంది. ఈ కేంద్రం ప్రారంభించడంతో అపోలో ఆరోగ్య రంగంలో మరో ముందడుగు వేసింది. ఈ ఆధునిక కేంద్రం ఫుట్ ఒ ఆంకిల్ సంబంధిత సమస్యలకు ఉన్నత సేవలు, ప్రత్యేక చికిత్సలు అందిస్తూ.. ప్రపంచ స్థాయి ఆర్థోపెడిక్ సంరక్షణను అందించనుంది. ఈ కేంద్రం సమగ్ర ఆర్థోపెడిక్ సంరక్షణ, డయాబెటిక్ రోగుల ప్రత్యేక చికిత్సకు వీలు కల్పించనుంది. ఈ ప్రారంభాన్ని పురస్కరించుకొని జూబ్లీ హిల్స్లోని అపోలో హాస్పిటల్స్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్స్ పీడియాట్రిక్ సర్జన్ డాక్టర్ శ్రీనివాస్ శేషభట్టారు మాట్లాడుతూ రోగులు తరచూ మా వద్దకు చివరి ఆశగా వస్తున్నారన్నారు. మా చికిత్స కేవలం అవయవాలను సంరక్షించడమే కాకుండా, వాటి పని తీరు, కదలికను మెరుగుపరచడం కూడా అన్నారు. ముఖ్యంగా తీవ్రమైన పాదాల వైకల్యాలు, మధుమేహ నాడీ వ్యవస్థ సమస్యల వల్ల అవయవాల కోల్పోయే ప్రమాదంలో ఉన్న రోగులకు, వారి కదలికను పునరుద్ధరించి, జీవన నాణ్యతను మెరుగుపరచడమే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు.




Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com